https://prajapratibha.com
RNI : APTEL 2013/54721

# ప్రజా ప్రతిభ

ప్రతి అక్షరం ప్రజా పక్షం
తెలుగు దినపత్రిక

సంపుటి 13 | సంచిక 211 | prajapratibha.2013@gmail.com | ఎడిటర్ : దానూరి శ్రీనివాస్ | 9441500341 | వెల రూ. 5.00 | పేజీలు 20

తెలంగాణ | Published from Telangana & Andhra Pradesh | బుధవారం, ఏప్రిల్ 08, 2026

## బెంగాల్‌పై కన్నేస్తే..పాక్ ముక్కలే

పాక్ రక్షణ మంత్రి ఖవాజా వ్యాఖ్యలకు కౌంటర్

రెచ్చగొట్టే ప్రకటనలపై మండిపడ్డ రాజ్‌నాథ్ సింగ్



02

## విజయన్, మోడీ
# మంచి మిత్రులు

రాష్ట్ర యువతను మోసం చేస్తున్న పినరయ్

కేరళంలో ఇక ఎల్‌డిఎఫ్‌కు కాలం చెల్లింది

ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు





**తిరువనంతపురం, ఏప్రిల్7(ప్రజా ప్రతిభ):** కేరళ ప్రజలను పినరయి విజయన్ మోసం చేస్తున్నారని కేరళ ఎన్నికల ప్రచారంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోమారు విమర్శలు గుప్పించారు. ఈ విషయంలో తాను చర్చకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. పినరయి విజయన్.. మోదీ నుంచి సూచనలు తీసుకుంటున్నారు. వారి మధ్య ఒప్పందం ఉంది. కేసుల నుంచి మోదీ ఆయనను రక్షిస్తున్నారు. రాష్ట్రంలో యువతను విజయన్ మోసం చేస్తున్నారు. కేరళ ప్రజల నుంచి నాకు ఫీడ్‌బ్యాక్ వచ్చింది. విజయన్‌కు కేసీఆర్ మంచి మిత్రుడు. కేసీఆర్ పాలన గురించి విజయన్ ప్రస్తావించారని రేవంత్ అన్నారు. కేరళం యువత హార్డ్ వర్కింగ్ పీపుల్ అని సీఎం రేవంత్‌రెడ్డి కొనియాడారు. తాజాగా కేరళం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సీఎం రేవంత్ అక్కడి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. గల్ఫ్ దేశాల అభివృద్ధిలో కేరళం యువత పాత్ర కీలకమన్నారు. కేరళంలోనే విషాద స్టోరీలకు యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ ప్రభుత్వం చరమాంకం పలుకుందన్నారు. యూడీఎఫ్ గవర్నమెంట్ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పినరయి విజయన్ అంటే తనకు గౌరవమని.. కానీ ఆయన మిగతా 2లో..

## రైతుల భూములు లాక్కునే
# యత్నం దుర్మార్గం

ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో భూ దందా

బీఆర్ఎస్ నేతలను నిర్బంధించడం దుర్మార్గం

హరీష్ రావు తదితరుల అరెస్ట్‌పై కేటీఆర్ ఆగ్రహం



**హైదరాబాద్, ఏప్రిల్7(ప్రజా ప్రతిభ):** ప్రశ్నించే గొంతులను పోలీసుల బలంతో నొక్కాలని చూడటం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. పరిగి నియోజకవర్గంలోని కాల్లాపూర్, రాపోలు గ్రామాల్లో ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో రైతుల నుంచి 1200 ఎకరాల భూమిని బలవంతంగా లాక్కోవడాన్ని కేటీఆర్ తీవ్రంగా తప్పుపట్టారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను గాలికొదిలేసి పేదల భూములపై పడిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్స్ హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి, మాజీ మిగతా 2లో..

## కోమాలో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ

కోడై కూస్తున్న అంతర్జాతీయ మీడియా



**టెహ్రాన్, ఏప్రిల్7(ప్రజా ప్రతిభ):** ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ చాలా రోజుల నుంచి కోమాలో ఉన్నారన్న వార్త ఇప్పుడు ప్రపంచమంతా దావానలంలా వ్యాపిస్తోంది. ప్రస్తుతం ఖోమ్ నగరంలో మిగతా 2లో..




## ఐదు రాష్ట్రాల్లో ఎగ్జిట్ పోల్స్ నిషేధం

9వ తేదీ నుంచి 29 వరకు అమలు

కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటన విడుదల


**న్యూఢిల్లీ, ఏప్రిల్7(ప్రజా ప్రతిభ):** ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఎగ్జిట్ పోల్స్‌పై ఎన్నికల కమిషన్ నిషేధం విధించింది. ఏప్రిల్ 9వ తేదీ ఉదయం 7.00 గంటల నుండి ఏప్రిల్ 29వ తేదీ సాయంత్రం 6.30గంటల వరకు ఎగ్జిట్ పోల్స్ సర్వే నిర్వహించడం, వాటి మిగతా 2లో..

## ఇరాన్ నాగరికత అంతమై పోవడం ఖాయం

ఇష్టం లేకపోయినా చర్యలు తప్పడం లేదు

హర్మూజ్‌ను తెరవకపోతే విధ్వంసం తప్పదు

మరోమారు ఘాటుగా హెచ్చరించిన ట్రంప్



**వాషింగ్టన్, ఏప్రిల్7(ప్రజా ప్రతిభ):** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి ఇరాన్‌కు తీవ్ర హెచ్చరికలు చేశారు. ఇరాన్ నాగరికత మొత్తం నేటి రాత్రితో అంతమైపోతుందని అన్నారు. దానిని మళ్లీ ఎప్పటికీ పునరుద్ధరించ లేరని 'ట్రూత్ సోషల్' వేదికగా పోస్టు పెట్టారు. ఇరాన్‌లో 47 ఏళ్లుగా ఉన్న అవినీతి, అరాచక పాలన అంతం కానుందని.. ప్రపంచ చరిత్రలో ఈ రాత్రి ఓ మైలురాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఆ దేశాన్ని మిగతా 2లో..

## కాంగ్రెస్ కోసం సైనికుల్లా పనిచేయాలి

బీఆర్ఎస్, బీజేపీలకు అధికారం కల్ల

నాగర్ కర్నూలు కాంగ్రెస్ కార్యక్రంలో పీసీసీ చీఫ్



**నాగర్ కర్నూల్, ఏప్రిల్7(ప్రజా ప్రతిభ):** తెలంగాణలో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావాలంటే సైనికుల్లా పని చేయాలని పార్టీ కార్యకర్తలకు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. తెలంగాణలో బీఆర్ఎస్, బీజేపీలు అధికారంలోకి రావని ఆయన జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కావాలని బావా బామ్మర్దులు హరీశ్ రావు, కేటీఆర్ మిగతా 2లో..

## ఐపీఎల్ పేరుతో ఆన్‌లైన్ బెట్టింగ్ మోసాలు

బెట్టింగ్ యాప్ ఉచ్చులో పడకండి

నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్ హెచ్చరిక



**హైదరాబాద్, ఏప్రిల్7(ప్రజా ప్రతిభ):** ఐపీఎల్ మ్యాచ్‌ల పేరుతో ఆన్‌లైన్ బెట్టింగ్ మోసాలు పెరిగి పోతున్నాయని... ఈ ఉచ్చులో పడవద్దని హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సజ్జనార్ హెచ్చరిక జారీ చేశారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌పై సామాజిక మాధ్యమం ఎక్స్‌లో సీపీ స్పందించారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో ఫేక్ క్రికెట్ ప్రిడిక్షన్ ఛానెల్స్ దందా చేస్తున్నాయని.. టాస్, మ్యాచ్ ఫలితాలు ముందే చెబుతామని అమాయకులను బెట్టింగ్ ఉచ్చులోకి లాగుతూ మోసం మిగతా 2లో..

## తెలంగాణలో మావోయిస్టుల శకం ముగిసింది

కర్రెగుట్టల్లో స్వేచ్ఛగా తిరిగే వెసులుబాటు

మావోయిస్టు అడ్డాలో అభివృద్ధి పరుగులు

రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి వెల్లడి



**ములుగు, ఏప్రిల్7(ప్రజా ప్రతిభ):** తెలంగాణలో మావోయిస్టుల శకం ముగిసిందని డిజిపి శివధర్ రెడ్డి అన్నారు. ఒకప్పుడు తుపాకుల మోతతో, అశాంతితో నిండిన తెలంగాణ అటవీ ప్రాంతాల్లో ఇప్పుడు శాంతి గీతం వినిపిస్తోంది. దశాబ్దాల కాలంగా మావోయిస్టులకు అడ్డాగా ఉన్న ప్రాంతాల్లో ఇప్పుడు అభివృద్ధి మిగతా 2లో..

## యూరియా యాప్‌పై హర్షం వ్యక్తం చేసిన రైతులు



యూరియాను శాస్త్రీయంగా వాడాలి

అధిక వాడకం వల్ల భూసారం తగ్గిపోతుంది

మంత్రి తుమ్మల

**హైదరాబాద్, ఏప్రిల్7(ప్రజా ప్రతిభ):** దేశంలోనే అధికంగా యూరియా వాడుతున్న రాష్ట్రాలలో తెలంగాణ కూడా ఉందని, ఇది ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతులు యూరియాను అధికంగా వినియోగించవద్దని కోరారు. యూరియాను అధికంగా వాడటం వల్ల, నేల ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు, రానురాను దిగుబడులు కూడా మిగతా 2లో..



02

## శబరిమలలో మహిళల ప్రవేశంపై నిషేధం

9మంది జడ్జిల సుప్రీం విస్తృత ధర్మాసనం విచారణ

ప్రాచీన ఆచారాలు కేవలం మత విశ్వాసాలకు సంబంధించినవే

ఇందులో మహిళల పట్ల వివక్ష లేదని కేంద్రం వాదన

## ఆరు గ్యారెంటీలు 900 రోజులైనా ఏవీ?

పరిగిలో భూములు లాక్కునే యత్నం

సీఎం రేవంత్‌పై విరుచుకుపడ్డ హరీష్ రావు

పరిగి వెళుతున్న హరీష్ రావు తదితరుల అరెస్ట్

శంషాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలింపు



**హైదరాబాద్, ఏప్రిల్7(ప్రజా ప్రతిభ):** పరిగిలో భూముల లాక్కొని తన సోదరుడికి కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు నిప్పులు చెరిగారు. 6 గ్యారెంటీలు 100 రోజుల్లో పూర్తి చేస్తామన్నారు.. 900 రోజులైనా ఎందుకు పూర్తి చేయలేదంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మళ్లీ నిప్పులు చెరిగారు. మంగళవారం శంషాబాద్ పోలీస్ స్టేషన్ వద్ద హరీశ్ రావు మిగతా 2లో..

# అక్రమంగా రేషన్ బియ్యం తరలింపు

## 26 క్వింటాళ్లు స్వాధీనం, నిందితుడి అరెస్ట్,

నాగోల్, మార్చి7(ప్రజా ప్రతిభ )

పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగులోకి వచ్చింది. అప్రమత్తంగా వ్యవహరించిన నాగోల్ పోలీసులు వాహన తనిఖీల్లో భాగంగా 26 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని నిందితుడిని అరెస్ట్ చేశారు. నాగోల్ పోలీస్ స్టేషన్ సీఐ మహమ్మద్ మక్బూల్ జానీ తెలిపిన వివరాల ప్రకారం... ఉమ్మడి నల్లగొండ జిల్లా తుర్కపల్లి మండలం పెన్ పహాడ్ గ్రామానికి చెందిన రవి నాయక్ అనే వ్యక్తి టీఎస్ 30 టీఏ 4286 నంబర్ గల టాటా ఏస్ వాహనంలో భారీగా రేషన్ బియ్యాన్ని అక్రమంగా శంషాబాద్ ప్రాంతానికి తరలిస్తున్నాడు. ఈ నేపథ్యంలో మంగళవారం నాగోల్ చౌరస్తా వద్ద ఎస్ఐ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాధారణ వాహనాల తనిఖీలలో భాగంగా సంబంధిత వాహనంపై అనుమానం కలగడంతో పోలీసులు దానిని ఆపి తనిఖీ చేశారు. తనిఖీలలో వాహనంలో పెద్ద మొత్తంలో రేషన్ బియ్యం నిల్వ ఉంచి తరలిస్తున్నట్లు గుర్తించారు. పరిశీలనలో భాగంగా వాహనంలో సుమారు 26 క్వింటాళ్ల రేషన్ బియ్యం ఉన్నట్లు శంషాబాద్ ప్రాంతంలోని ఇటుక బట్టీల లో పనిచేసే కూలీలకు విక్రయించేందుకు వెళుతున్నట్లు నిర్ధారించినట్లు సిఐ పేర్కొన్నారు. ప్రభుత్వం పేదలకు సరఫరా చేసే ఈ బియ్యాన్ని అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలించి లాభాపేక్షతో విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నట్లు పోలీసులు భావిస్తున్నారు. ఈ ఘటనపై నిందితుడిపై 7




ఈసీ పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేసిన పోలీసులు, స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని పౌరసరఫరాల శాఖ అధికారులకు అప్పగించారు. అనంతరం నిందితుడిని అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించారు. ఇలాంటి అక్రమ రవాణాలపై ప్రత్యేక నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ప్రజలు కూడా అనుమానాస్పదంగా రేషన్ సరుకుల తరలింపు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు.

# జిహెచ్ఎంసీ రాజేంద్రనగర్ సర్కిల్‌లో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్

## బీఆర్ఎస్ పార్టీలో చేరిన నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లక్ష్మీబాయి

రాజేంద్రనగర్ ప్రతినిధి: ఏప్రిల్ 07,(ప్రజా ప్రతిభ)

జిహెచ్ఎంసీ రాజేంద్రనగర్ సర్కిల్ లో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లక్ష్మీబాయి తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో తీర్థం పుచ్చుకున్నారు. దీంతోరాజేంద్రనగర్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీకి మరో పెద్ద ఎదురు దెబ్బ తగిలింది, ప్రజాసేవలో విశేష గుర్తింపు పొందిన నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లక్ష్మీబాయి తమ అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. దాదాపు 100 మందికి పైగా నాయకులు కార్యకర్తలు ఒకేసారి బిఆర్ఎస్ పార్టీలో చేరడం బిఆర్ఎస్ పార్టీ నాయకులకు ఉత్సాహాన్ని ఇచ్చింది. రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి లక్ష్మీబాయి మరియు వారి అనుచరులు బిఆర్ఎస్ కండువా వేసి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ...ప్రజల గుండెల్లో ఉన్న ఆవేదన, అసంతృప్తి, ఈ చేరికల రూపంలో బయటపడుతుందనీ కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చి ఇప్పుడు పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కెసిఆర్ నాయకత్వంలో జరిగిన అభివృద్ధి ఒక్కటే తెలంగాణకు నిజమైన దిశను చూపింది కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర సంవత్సరాలలో ప్రజలకు కేవలం నిరాశ మాత్రమే మిగిల్చిందని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. హైడ్రా పేరుతో బుల్డోజర్లు నడిపి సామాన్య ప్రజల జీవితాలను నాశనం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసి అభివృద్ధి పేరుతో ప్రజలను భయపెట్టి వాళ్ళ ఇళ్లను కూల్చే పరిస్థితి తీసుకొచ్చారని మండిపడ్డారు, లక్ష్మీబాయి వారి అనుచరులతో కలిసి పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉందని వారికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని వారి సేవలు బిఆర్ఎస్ పార్టీ ఉపయోగించుకుంటుందని కార్తీక్ రెడ్డి అన్నారు. పార్టీ నాయకులు అందరూ కలిసికట్టుగా పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని కార్తీక్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా లక్ష్మీబాయి మాట్లాడుతూ... ప్రజల నమ్మకాన్ని ద్రోహం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇక ప్రజలే తగిన సమాధానం ఇవ్వబోతున్నారని అన్నారు. మా ఇల్లు కూల్చొద్దని మా బతుకులను నాశనం చెయ్యొద్దని ఎంత మొరపెట్టుకున్నా ప్రభుత్వానికి వినిపించని పరిస్థితి ఏర్పడిందని మండిపడ్డారు. మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఆందోళనతో ఉన్నారని బాగోద్వేగంతో అన్నారు, ప్రజల కోసం నిజంగా పోరాడేది ఎవరో చూసి నేను బిఆర్ఎస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నానని బాధిత ప్రజల పక్షాన నిలబడటమే నా లక్ష్యమని, రాబోయే ప్రతి ఎన్నికలలో బిఆర్ఎస్ గెలిపే లక్ష్యంగా పనిచేస్తానని ఆమె స్పష్టం



చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని అభివృద్ధి జరుగుతుందేమోనని ఆశ ఆవిరైపోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు తిరగబడే పరిస్థితి కనిపిస్తుందన్నారు. మూసీ నది పేరుతో ఎస్ టి పి ప్లాంట్ పేరుతో హైడ్రా,బుల్డోజర్లతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ సామాన్య మధ్యతరగతి ప్రజలను రోడ్డుపాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మా ఇండ్లను కూల్చవద్దని మా ప్లాట్లను లాక్కోవద్దని ఎంతో కష్టపడి పైసా పైసా కూడా పెట్టుకుని బ్యాంకులతో రుణాలు తీసుకొని ఇండ్లు కట్టుకున్నామని మా బతుకులు ఆగం చేయొద్దని ప్రభుత్వానికి స్థానిక ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్న కనికరం చూపెట్టలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సామాన్య ప్రజలు ధర్నాలు రాస్తారోకోలు ఆందోళనలు చేసిన స్థానిక ప్రజాప్రతినిధులకు నోరు మూగబోయిందని ప్రజల అక్రందనలు స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోలేదని వారి తరపున స్థానిక ఎమ్మెల్యే ఏ రోజున బహిరంగంగా మద్దతు ప్రకటించలేదని లక్ష్మీబాయి ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే బాధితుల పక్షాన నిలబడాలని నిర్ణయించుకొని ప్రజల పక్షాన పోరాడుతున్న బిఆర్ఎస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ సర్కిల్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రావుల కోళ్ల నాగరాజ్, ప్రధాన కార్యదర్శి రాముడు యాదవ్,మాజీ కార్పొరేటర్ రవీందర్ రెడ్డి, పాండు, ఆర్గనైజింగ్ సెక్రటరీ గంగాని రవికుమార్ నాయకులు శ్యాముల్, చంద్రశేఖర్, శాంతి కుమార్, కీర్తి కాంత్, రాజ్ కుమార్, మహేష్,రాజేష్,కార్తీక్, నవీన్, డింపు, సన్నీ, యాదగిరి, నాగరాజు,పక్రుదిన్, మురళి,చంద్రశేఖర్, సంతోష్, అప్రోచ్, ఇస్మాయిల్, మాలిక్ హబీబ్, హయత్, జస్సీమ్, జిలాని,ఇబ్రహీం, మహమ్మద్, హమీద్, మహమ్మద్ గులాం రసూల్, తదితరులు వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావును కలిసిన తోకల శ్రీనివాస్ రెడ్డి

రాజేంద్రనగర్ ప్రతినిధి: ఏప్రిల్ 07,(ప్రజా ప్రతిభ)

బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావును రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులుగా తోకల శ్రీనివాస్ రెడ్డికి బాధ్యతలు ఇచ్చి నియమించిన సందర్భంగా ఆయన రాంచందర్ రావును కలిశారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...బీజేపీ పార్టీ తమ నమ్మకం ఉంచి ఇంత పెద్ద బాధ్యతను నాకు అప్పగించినందుకు రామచందర్ రావుకి ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ పార్టీని బూత్ స్థాయి నుంచి సంస్థగతంగా పార్టీని అన్ని విధాలుగా బలోపేతం చేయడానికి అహర్నిశలు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. 2028 సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారమే లక్ష్యంగా సమష్టిగా అందరూ కలిసి కట్టుగా అహర్నిశలు కృషి చేయాలని తెలిపారు. దేశ ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ పేద ప్రజల కోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన పేద ప్రజలకు వివరించి పేద కుటుంబాలకు లబ్ధి చేకూరే విధంగా కృషి చేయాలన్నారు.



# ఈ.వి.యం. గోదాం నెలవారి తనిఖీ నిర్వహించిన

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు జిల్లా బ్యూరో, ఏప్రిల్ 7, (ప్రజా ప్రతిభ )

ఈ.వి.యం. గోదాం ను జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్. నెలవారి తనిఖీ నిర్వహించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., కలెక్టరేట్ ఆవరణలోని ఈవీఎం గోదాము వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నెలవారి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోదాం సీల్ ను తనిఖీ చేశారు. గోదాంలో అమర్చిన సీసీ కెమెరాల పనితీరును, అగ్నిప్రమాదాలు జరగకుండా ముందస్తుగా ఏర్పాటు చేసిన ఫైర్ ఫైర్ ఎక్స్‌టింగిషర్ ను ఇతర అగ్నిమాపక పరికరాలను తనిఖీ చేశారు. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి తగిన సూచనలు జారీ చేశారు. గోదాం వద్ద ఉన్న పోలీస్ బందోబస్తును మరియు రిజిస్టర్లను కలెక్టర తనిఖీ చేశారు. భద్రత విషయంలో ఎటువంటి అలసత్వం వహించకూడదని సెక్యూరిటీ సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలకమైన ఈవీఎంల భద్రత విషయంలో అత్యంత పారదర్శకతను పాటిస్తున్నామని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలోనే గోదాం తనిఖీ చేయడం జరిగిందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ సెల్ సూపరిండెంట్ ఎండి సలీం, డిప్యూటీ తాహసిల్దార్ నితీష్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ మనోహర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల ఆరోగ్యమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## నార్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్ష్మిశ్రీ



రాజేంద్రనగర్ ప్రతినిధి: ఏప్రిల్ 07,(ప్రజా ప్రతిభ)

ప్రజల ఆరోగ్యం మా లక్ష్యం సేవే మా ధర్మం నార్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్ష్మిశ్రీ అన్నారు. మణికొండ అంజలి గార్డెన్స్ కమ్యూనిటీ హాల్‌లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పేద ప్రజలకు ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లక్ష్మి శ్రీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందని ఆరు గ్యారంటీలు అమలు పరుస్తూ ముందుకెళ్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం పేదలందరికీ మెరుగైన వైద్య సేవలు అందిస్తుందన్నారు. అందులో భాగంగానే హెల్త్ క్యాంపులను నిర్వహిస్తూ రోగులకు అవసరమైన మందులను పంపిణీ చేస్తుందన్నారు. ప్రజల ఆరోగ్యంపై నిర్లక్ష్యం వహించకుండా ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఏ(ఎఫ్) యాదమ్మ, రేణుక, జయ, నిర్మల, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# చలోవరంగల్ తరలి వెళ్లిన విద్యుత్ కార్మికులు





మేడ్చల్ ప్రతినిధి, ఎర్ర శ్రీహరి, ఏప్రిల్ 07 (ప్రజా ప్రతిభ)

శామీర్ పేట : వరంగల్లో జరిగే ధర్నాకు విద్యుత్ కార్మికులు తరలి వెళ్లారు. విద్యుత్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వరంగల్లో తలపెట్టిన ధర్నాకు శామీర్ పేట సబ్ డివిజన్ పరిధిలోని అలియాబాద్, శామీర్ పేట సెక్షన్ల పరిధిలోని విద్యుత్ కార్మికులు మంగళవారం పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. సమస్యల సాధన కోసం ఎన్పీడీఎస్ఎల్ వద్ద చేపట్టిన రాష్ట్రవ్యాప్త ధర్నాకు కార్మికులు వెళ్లారు. నేటి నుంచి (బుధవారం) సమస్యల పరిష్కారం కోసం జేఏసీ పిలుపుమేరకు సమ్మెలోకి వెళ్తున్నట్లు కార్మికులు పేర్కొన్నారు. సమస్యలు సాధించేవరకు ఈ పోరాటమాపేది లేదని కార్మికులు తెలిపారు. ఈ కార్యక్రమం లో శామీర్ పేట సబ్ డివిజన్ పరిధిలోని కార్మికులు పాల్గొన్నారు.

# ఈరగళ్ళ మహేందర్‌కు 'దళిత రత్న' అవార్డు ప్రదానం

మేడ్చల్ ప్రతినిధి, ఎర్ర శ్రీహరి, ఏప్రిల్0 7 (ప్రజా ప్రతిభ):



భారత మాజీ ఉప ప్రధాన మంత్రి బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజాప్రతినిధులు, సామాజిక వేత్తలు, కళాకారులు ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా దేవరయాంజాల్‌కు చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త ఈరగళ్ళ మహేందర్ సమాజానికి చేసిన సేవలను గుర్తిస్తూ ప్రభుత్వం ఆయనను దళిత రత్న అవార్డు తో గౌరవించింది. జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ సుదర్శన్ బాబు, జాతీయ కళా మండలి అధ్యక్షులు ఎన్.వై. అశోక్ చేతుల మీదుగా మహేందర్ ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందుకున్నారు. ముఖ్యంగా దళితుల అభ్యున్నతి, విద్యాభివృద్ధి, సామాజిక చైతన్యం మరియు నిరంతర సేవా కార్యక్రమాల్లో మహేందర్ చూపిస్తున్న చొరవను కమిటీ సభ్యులు ఈ సందర్భంగా కొనియాడారు. దళిత రత్న అవార్డును అందుకున్న ఈరగళ్ళ మహేందర్ ను జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, ప్రత్యేకంగా అభినందించారు. ఆయన సామాజిక సేవలు భవిష్యత్తులో మరింత విస్తరించాలని, సమాజంలో అణగారిన వర్గాల కోసం ఆయన చేస్తున్న కృషి ఇలాగే కొనసాగాలని పలువురు ఆకాంక్షించారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద అన్న ప్రసాద వితరణ

మేడ్చల్ ప్రతినిధి, ఎర్ర శ్రీహరి, ఏప్రిల్ 07 (ప్రజా ప్రతిభ)



శామీర్ పేట : శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్న ప్రసాద వితరణ చేపట్టారు. మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద గౌడ్ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టగా శామీర్ పేట కు చెందిన కీ శే ఈశ్వర్ గౌడ్ కుటుంబ సభ్యులు, దేశం శ్రీనివాస్ గౌడ్ - రమ్య దంపతులు, దూడల రామచందర్ గౌడ్ - సుజాత దంపతులు, డీజే వెంకటేష్ గౌడ్ - దర్గా దంపతులు,ముత్యాల నరసింహా చారి - ఉమా దంపతులు, బండ్లగూడకు చెందిన బుర్ర శ్రీకాంత్ గౌడ్- అపూర్వ దంపతులు, పరుశురాం లు అన్నదానానికి సహకరించారు. ఎల్లమ్మ తల్లి ఆలయానికి విచ్చేసే భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.

# చందిప్ప మరకత లింగేశ్వరుడి సేవలో సీఎం రేవంత్ రెడ్డి వదిన మంజుల..

**ప్రత్యేక పూజలు, అభిషేకంతో ఆలయంలో భక్తి సందడి**

**.11వ శతాబ్దపు బ్రహ్మసూత్ర మరకత శివాలయాన్ని దర్శించిన మంజుల.. స్వామి శేష వస్త్రంతో ఘన సత్కారం, కోరిక రాయి వద్ద ప్రార్థనలు**

శంకర్‌పల్లి, ఏప్రిల్ 07 ప్రజా ప్రతిభ/సురేష్

శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామంలో వెలిసిన 11వ శతాబ్దపు మహిమాన్విత శ్రీ బ్రహ్మసూత్ర మరకత లింగేశ్వర స్వామి ఆలయానికి మంగళవారం విశేష ప్రాధాన్యం ఏర్పడింది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి సతీమణి మంజుల ఆలయాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేక కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. చరిత్రాత్మక విశిష్టత కలిగిన మరకత శివలింగాన్ని దర్శించుకోవడానికి ఆమె ఉదయం నుంచే ఆలయానికి చేరుకున్నారు. అర్చకుల మంత్రోచ్చారణల నడుమ ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది. భక్తుల సమక్షంలో స్వామివారికి పంచామృత అభిషేకం, ప్రత్యేక అలంకరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో దీపారాధన, మహా మంగళహారతి కార్యక్రమాల్లో మంజుల పాల్గొని శివుని కృప కోసం ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తి పరిమళంతో నిండిపోయాయి. అభిషేకం అనంతరం ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మంజులకు ఘన స్వాగతం పలికారు. స్వామివారి శేష వస్త్రాన్ని ఆమెకు అందించి సంప్రదాయబద్ధంగా సత్కరించారు. స్వామివారి చిత్రపటాన్ని బహుకరించి ఆలయ విశిష్టతను వివరించారు. ఈ ఆలయం 11వ శతాబ్దం నాటి అరుదైన నిర్మాణ శైలితో పాటు మరకత శివలింగం మహిమతో ప్రసిద్ధి చెందినదని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఇక్కడి శివలింగం పచ్చటి మరకత రాతితో నిర్మితమై ఉండడం వల్ల దేశవ్యాప్తంగా భక్తులు ఆకర్షితులవుతున్నారని పేర్కొన్నారు. సీఎం కుటుంబ సభ్యులు స్వయంగా దర్శించుకోవడం వల్ల ఆలయానికి రాష్ట్రస్థాయి గుర్తింపు మరింత పెరుగుతుందని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు పెద్ద సంఖ్యలో చేరి స్వామివారి దర్శనంతో పులకించిపోయారు. ఈ సందర్భంగా మంజుల మాట్లాడుతూ చందిప్ప గ్రామంలోని మరకత లింగేశ్వర స్వామి ఆలయం ఎంతో పవిత్రమైనదని తెలిపారు. ప్రకృతి అందాలతో నిండిన ప్రశాంత వాతావరణంలో ఇంత మహిమాన్విత శివాలయం ఉండటం నిజంగా గొప్ప విషయం అని అన్నారు. స్వామివారి సన్నిధిలో అడుగుపెట్టగానే మనసుకు అపారమైన ప్రశాంతత కలిగిందని ఆమె పేర్కొన్నారు. మరకత శివలింగాన్ని దర్శించుకోవడం తన జీవితంలో ఒక గొప్ప అనుభూతిగా మారిందని చెప్పారు. ఇక్కడ పూజలు చేయడం తనకు దైవ ఆశీస్సులుగా భావిస్తున్నానని వెల్లడించారు. ఆలయ చరిత్ర, శక్తి, సంప్రదాయాలు తెలుసుకోవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని తెలిపారు.





ఈ ఆలయం భక్తులకు శుభఫలితాలు ఇస్తుందని, కోరిన కోరికలు నెరవేరుతాయని తన విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ఆమె ఆలయంలోని కాలభైరవ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాలభైరవుడి దర్శనం భక్తులకు ధైర్యం, రక్షణ, శుభఫలితాలను అందిస్తుందని ఆలయ అర్చకులు వివరించారు. కాలభైరవ స్వామికి నైవేద్యాలు సమర్పించి మంజుల ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అలాగే ఆలయంలో భక్తులు ఎంతో నమ్మకంతో దర్శించే “కోరిక రాయి” వద్దకు వెళ్లారు. భక్తులు తమ కోరికలు నెరవేరాలని రాయిని తిప్పి స్వామివారిని వేడుకోవడం ఈ ఆలయ ప్రత్యేకతగా చెబుతారు. మంజుల కూడా ఆ కోరిక రాయి వద్ద రాయిని తిప్పి స్వామివారిని మనస్ఫూర్తిగా ప్రార్థించారు. ఈ కార్యక్రమాన్ని చూసిన భక్తులు ఆమెకు స్వామివారి ఆశీస్సులు మరింత కలగాలని ఆకాంక్షించారు. ఆలయంలోని పవిత్ర వాతావరణం అందరినీ ఆధ్యాత్మికంగా ముంచెత్తింది.

ఈ ప్రత్యేక దర్శన కార్యక్రమంలో ఆలయ వైస్ చైర్మన్ శేఖర్, కార్యదర్శి జనార్ధన్, అన్నదాన చైర్మన్ దర్శన్ గౌడ్, అర్చకుడు ప్రమోద్‌తో పాటు పలువురు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు, అన్నదాన కార్యక్రమాల నిర్వహణపై మంజులకు వివరించారు. ఇటీవల ఆలయంలో భక్తుల రద్దీ పెరిగిందని, సౌకర్యాలు మరింత విస్తరించేందుకు కమిటీ కృషి చేస్తోందని తెలిపారు. సీఎం కుటుంబ సభ్యుల సందర్శనతో ఆలయానికి మరింత గుర్తింపు రావడంతో పాటు భక్తుల సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నాయని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. చందిప్ప గ్రామం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ప్రాచీన మరకత శివాలయం కారణంగా ప్రఖ్యాతి పొందుతోందని స్థానికులు పేర్కొన్నారు. స్వామివారి కృపతో గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమం మరింత పెరగాలని భక్తులు ప్రార్థించారు. మొత్తంగా ఈ కార్యక్రమం ఆలయంలో భక్తి వైభవాన్ని మరింత పెంచింది.

## ఇంచర్ల గ్రామంలో ఉచిత మొబైల్ చెస్ట్ ఎక్స్-రే స్క్రీనింగ్ క్యాంప్



ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 07( ప్రజా ప్రతిభ )

ములుగు మండలం ఇంచర్ల గ్రామంలో రాయనిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జిల్లా క్షయ నివారణ కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత మొబైల్ చెస్ట్ ఎక్స్-రే స్క్రీనింగ్ క్యాంప్ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ఎం ఎల్ హెచ్ పి, సుజాత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, క్షయ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ చైతన్యంతో ముందుకు రావాలని సూచించారు. ముఖ్యంగా డయాబెటిస్, హైపర్ టెన్షన్, జ్వరం, దగ్గు వంటి సమస్యలతో బాధపడుతున్న వారు తప్పనిసరిగా చెస్ట్ ఎక్స్-రే స్క్రీనింగ్ చేయించుకోవాలని తెలిపారు. ‘టీబీ ముక్త భారత్ అభియాన్’ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల ఆదేశాల మేరకు జిల్లాలోని హై రిస్క్ గ్రామాలలో ఈ ప్రత్యేక స్క్రీనింగ్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ సర్పంచ్ ముషినిపెల్లి కుమార్ గౌడ్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలు ఈ ఉచిత ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్య పరిరక్షణపై శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ టి ఈ పి, టీబీ ల్యాబ్ సూపర్వైజర్ చంద్రమౌళి, టీబీ అలర్ట్ ఇండియా ప్రతినిధులు, జిల్లా కోఆర్డినేటర్ టీ. రాజు, ఎక్స్-రే టెక్నీషియన్ సంతోష్, ఏఎన్ఎం, బి. కౌసల్య, ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశ వర్కర్లు సరిత, లక్ష్మి, రమాదేవి, స్వప్న తదితరులు పాల్గొన్నారు

## మానవతా దృక్పథంతో జంపన్న వలస మహిళలకు అండగా నిలిచారు

**బిఆర్ఎస్ జిల్లానాయకులు భూక్య జంపన్న**



ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 07( ప్రజా ప్రతిభ )

ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలో అనారోగ్యంతో బాధపడుతున్న వలస మహిళకు బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న మానవతా దృక్పథంతో అండగా నిలిచి చికిత్స అందించారు. ఛత్తీస్‌గఢ్ ప్రాంతానికి చెందిన చొక్కా మాధవి అనే మహిళ తన కుటుంబంతో కలిసి జీవనోపాధి కోసం ఏటూరునాగారం మండలం ఐలాపూర్ గ్రామం సమీపంలోని గుత్తేగూడెంలో నివసిస్తోంది. ఇటీవల ఆమె తీవ్ర అనారోగ్యానికి గురై, శరీరంలో పొటాషియం మరియు క్యాల్షియం స్థాయులు తగ్గిపోవడంతో పరిస్థితి విషమించింది. దీంతో ఆమెను కుటుంబ సభ్యులు ఏటూరునాగారం ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ ద్వారా తీసుకువచ్చారు. ఆసుపత్రి వైద్యులు ఆమె పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా ఉందని గుర్తించి, మెరుగైన చికిత్స కోసం ములుగు ఏరియా ఆసుపత్రికి తరలించాలని సూచించారు. అయితే అప్పటికే రాత్రి సమయం కావడం, కుటుంబానికి స్థానిక పరిజ్ఞానం లేకపోవడం, భాషా సమస్యల కారణంగా వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ పరిస్థితిని గమనించిన భూక్య జంపన్న అనుచరుడు వెంటనే జంపన్న కి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే జంపన్న స్పందించి, ఏటూరునాగారం నుండి ములుగు వరకు అంబులెన్స్ సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. అంతేకాకుండా, తన అనుచరులను ములుగు ఏరియా ఆసుపత్రిలో ముందుగానే సిద్ధంగా ఉంచి, అంబులెన్స్ చేరుకునే వరకు సమన్వయం చేశారు. ములుగు ఏరియా ఆసుపత్రిలో చొక్కా మాధవికి తక్షణ వైద్య చికిత్స అందేలా చూసి, ఆమె ప్రాణాపాయం నుంచి బయటపడేలా సహాయ సహకారాలు అందించారు. ఈ ఘటనలో భూక్య జంపన్న సమయోచిత స్పందన, మానవతా దృక్పథం పట్ల స్థానిక ప్రజలు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు.

## మియాఖాన్ గడ్డ గ్రామ యువకుడు తూర్పు కార్తీక్ స్వేరోకు ప్రతిష్టాత్మక ‘దళిత రత్న’ అవార్డు..

**రవీంద్రభారతిలో ఘన సన్మానం**

**.బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకల్లో కార్తీక్ స్వేరోకు రాష్ట్రస్థాయి గుర్తింపు.. సేవా కార్యక్రమాలకు మరింత ఊపునిచ్చిన పురస్కారం**

శంకర్‌పల్లి, ఏప్రిల్ 07 ప్రజా ప్రతిభ/సురేష్

రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో సోమవారం నిర్వహించిన బాబు జగజీవన్ రామ్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో రంగారెడ్డి జిల్లా, శంకర్‌పల్లి మండలం మియాఖాన్ గడ్డ గ్రామానికి చెందిన తూర్పు కార్తీక్ స్వేరోకు ప్రతిష్టాత్మక ‘దళిత రత్న’ అవార్డు లభించడం విశేషంగా నిలిచింది. రాష్ట్రస్థాయి కార్యక్రమంలో ఆయనకు అవార్డు అందజేయడం ద్వారా గ్రామానికి ప్రత్యేక గుర్తింపు వచ్చింది. ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. బాబు జగజీవన్ రామ్ సేవలను గుర్తు చేసుకుంటూ ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేలా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కార్తీక్ స్వేరోకు లభించిన పురస్కారం స్థానికంగా ఆనందోత్సాహాలను నింపింది. సామాజిక సేవలో చురుకుగా పాల్గొంటున్న వ్యక్తికి రాష్ట్రస్థాయిలో గౌరవం దక్కడం గ్రామస్తులకు గర్వకారణమైంది. ఈ కార్యక్రమంలో జయంతి ఉత్సవాల కో-చైర్మన్ డి. సుదర్శన్ బాబు తో పాటు ఇతర ప్రముఖులు కార్తీక్ స్వేరోకు ‘దళిత రత్న’ అవార్డును అందజేసి ఘనంగా సత్కరించారు. వేదికపై ప్రత్యేకంగా శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల సమస్యలకు అండగా నిలుస్తున్న కార్తీక్ స్వేరోను గుర్తించి ఈ అవార్డు ఇవ్వడం విశేషమని వక్తలు పేర్కొన్నారు. స్వేరో సంస్థ ద్వారా చేపడుతున్న సామాజిక సేవలు ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. యువత సమాజ మార్పు కోసం ముందుకు రావాలని, కార్తీక్ లాంటి వారు మరింత మందికి ప్రేరణగా నిలవాలని వారు అన్నారు. రవీంద్రభారతి వేదికపై ఆయనకు లభించిన సన్మానం కార్యక్రమానికి మరింత ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు కార్తీక్ స్వేరోతో కలిసి ఫొటోలు దిగుతూ అభినందనలు తెలిపారు. అవార్డు అందుకున్న అనంతరం కార్తీక్ స్వేరో మాట్లాడుతూ బాబు జగజీవన్ రామ్ వంటి మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా ఈ పురస్కారం అందుకోవడం తన బాధ్యతను మరింత పెంచిందని అన్నారు. ‘పే బ్యాక్ టూ సొసైటీ’ అనే నినాదంతో స్వేరో సంస్థ ద్వారా సమాజ సేవలో భాగస్వామ్యం కావడం తన అదృష్టమని తెలిపారు. ఈ అవార్డును తన గ్రామ ప్రజలకు, అలాగే తనతో పాటు సామాజిక మార్పు కోసం శ్రమిస్తున్న ప్రతి కార్యకర్తకు అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలను విస్తృత స్థాయిలో చేపట్టి అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్య, ఉపాధి, హక్కుల పరిరక్షణ వంటి అంశాలపై మరింత దృష్టి పెట్టి ముందుకు సాగుతానని పేర్కొన్నారు. తనకు లభించిన ఈ గౌరవం తనలో కొత్త ఉత్సాహాన్ని నింపిందని, సేవా మార్గాన్ని మరింత బలంగా కొనసాగిస్తానని ఆయన తెలిపారు. అలాగే తన సేవా గుణాన్ని గుర్తించి ఈ గౌరవాన్ని కల్పించిన జయంతి ఉత్సవ కమిటీకి కార్తీక్ స్వేరో ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం (ఎస్సీఆర్పీఎస్) నాయకులకు, స్వేరో సంస్థ సభ్యులకు, తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. సమాజంలో అసమానతలను తొలగించేందుకు అందరూ ఐక్యంగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ప్రముఖులు కార్తీక్ స్వేరోను అభినందిస్తూ ఆయన సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. అవార్డు అందుకోవడంతో మియాఖాన్ గడ్డ గ్రామానికి ప్రత్యేక గుర్తింపు రావడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. యువత సామాజిక సేవ వైపు అడుగులు వేయడానికి ఈ సంఘటన ఒక మంచి ఉదాహరణగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు. మొత్తంగా ఈ కార్యక్రమం బాబు జగజీవన్ రామ్ ఆశయాలను మరింత బలంగా ముందుకు తీసుకెళ్లేలా నిర్వహించబడింది.



## రామంతపురం 7వ వార్డులో అభివృద్ధి పనులు..

**పాత డ్రైనేజీ క్లీనింగ్, రోడ్ల శుభ్రత కార్యక్రమాలు నిర్వహించిన కౌన్సిలర్ బండ్లగూడ ప్రశాంత్**

**.వర్షాకాల సమస్యలకు ముందస్తు చర్యలు.. కరెంటు వైర్లకు టచ్ అవుతున్న చెట్ల తొలగింపుతో ప్రమాదాలకు చెక్**

శంకర్‌పల్లి, ఏప్రిల్ 07 ప్రజా ప్రతిభ/సురేష్

శంకర్‌పల్లి మున్సిపాలిటీ రామంతపురం పరిధిలోని 7వ వార్డులో మంగళవారం అభివృద్ధి, పరిశుభ్రత కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించారు. 7వ వార్డు కౌన్సిలర్ బండ్లగూడ ప్రశాంత్ ఆధ్వర్యంలో పాత డ్రైనేజీ వ్యవస్థను పూర్తిస్థాయిలో క్లీనింగ్ చేసి మురుగు నీరు సజావుగా ప్రవహించేలా చర్యలు చేపట్టారు. గత కొంతకాలంగా డ్రైనేజీల్లో మట్టి, చెత్త పేరుకుపోయి నీరు నిల్వ ఉండడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ పనులు చేపట్టారు. డ్రైనేజీ శుభ్రతతో పాటు కాలువలలోని చెత్తను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా మార్చారు. వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా ముందస్తు చర్యలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం స్థానికంగా ప్రశంసలు అందుకుంది. అలాగే వార్డులోని ప్రధాన రహదారులు, అంతర్గత వీధుల్లో పేరుకుపోయిన మట్టి, చెత్తను తొలగించి రోడ్లన్నీ పూర్తిగా క్లీనింగ్ చేశారు. వర్షాలు పడితే రోడ్లపై నీరు నిలిచి ప్రమాదాలు జరగకుండా రోడ్ల పక్కన ఉన్న మట్టిని తొలగించి శుభ్రం చేశారు. పారిశుధ్య సిబ్బంది సహకారంతో రోడ్లను శుభ్రపరచడంతో ప్రజలకు నడిచేందుకు, వాహనాల రాకపోకలకు మరింత సౌకర్యం కలిగింది. కాలనీల్లో దుర్వాసన, దోమల సమస్యలు తలెత్తకుండా పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఈ కార్యక్రమాలను కౌన్సిలర్ స్వయంగా పర్యవేక్షిస్తూ పనులు వేగంగా పూర్తి చేయించారు. ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని సహకారం అందించారు. ఇక వర్షాకాలంలో తరచూ కరెంటు సమస్యలు, ప్రమాదాలు జరగకుండా విద్యుత్ తీగలకు టచ్ అవుతున్న చెట్ల కొమ్మలను తొలగించే కార్యక్రమాన్ని కూడా చేపట్టారు. విద్యుత్ వైర్లకు దగ్గరగా పెరిగిన చెట్లు గాలివాన సమయంలో వైర్లపై పడే ప్రమాదం ఉండడంతో ముందుగానే చెట్ల క్లీనింగ్ చేశారు. దీంతో షార్ట్ సర్క్యూట్, తీగలు తెగిపోవడం, కరెంటు అంతరాయం వంటి సమస్యలు తగ్గే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకుని చేపట్టిన ఈ చర్యను స్థానికులు హర్షంగా స్వీకరించారు. విద్యుత్ ప్రమాదాలను నివారించడంలో ఇది కీలక చర్యగా మారిందని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ బండ్లగూడ ప్రశాంత్ మాట్లాడుతూ.. 7వ వార్డులో ప్రజలకు మౌలిక వసతులు మెరుగ్గా అందించడమే తన లక్ష్యమని తెలిపారు. వర్షాకాలంలో డ్రైనేజీ సమస్యలు, రోడ్లపై నీటి నిల్వ, విద్యుత్ ప్రమాదాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. వార్డును పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి వారం ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు. ప్రజలు కూడా చెత్తను రోడ్లపై వేయకుండా సహకరించాలని కోరారు. అభివృద్ధి పనుల్లో భాగంగా మరిన్ని కార్యక్రమాలు త్వరలో చేపడతామని తెలిపారు. మొత్తంగా రామంతపురం 7వ వార్డులో నిర్వహించిన ఈ శుభ్రత కార్యక్రమాలు ప్రజలకు ఉపశమనం కలిగిస్తూ వార్డు అభివృద్ధికి కొత్త దిశ చూపిస్తున్నాయని స్థానికులు అభిప్రాయపడ్డారు



## చదువుతోపాటు క్రమశిక్షణ తప్పనిసరి

# శ్రీ చైతన్య టెక్నో స్కూల్ యాజమాన్యం

.తల్లిదండ్రుల ప్రాధాన్యతపై అవగాహన కార్యక్రమం..

విద్యార్థులకు స్ఫూర్తినిచ్చిన ఉపాధ్యాయ బృందం

".తల్లిదండ్రుల కష్టం గుర్తించి లక్ష్యాన్ని చేరాలి".. శంకర్‌పల్లిలో

ప్రత్యేక సమావేశం నిర్వహించిన శ్రీ చైతన్య టెక్నో స్కూల్



శంకర్‌పల్లి, ఏప్రిల్ 07 ప్రజా ప్రతిభ/సురేష్



విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే చదువుతో పాటు క్రమశిక్షణ అత్యంత అవసరమని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ యాజమాన్యం పేర్కొంది. శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో మంగళవారం విద్యార్థులకు తల్లిదండ్రుల ప్రాధాన్యతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు విద్య అనేది కేవలం మార్కుల కోసమే కాకుండా మంచి జీవితం కోసం అని వివరించారు. అలాగే ప్రతి విద్యార్థి మంచి అలవాట్లు అలవర్చుకుని సమయపాలన పాటిస్తూ చదువులో ముందుకు సాగాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లల కోసం ఎన్నో త్యాగాలు చేస్తారని, వారి ఆశలను నెరవేర్చే విధంగా విద్యార్థులు ప్రవర్తించాలని యాజమాన్యం సూచించింది. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో నైతిక విలువలు, బాధ్యత భావాన్ని పెంపొందించేలా సాగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు శ్రీధర్, శ్రీవిద్య ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులకు విలువైన సందేశాలు అందించారు. తల్లిదండ్రులు కష్టపడి సంపాదించి తమ పిల్లలకు మంచి భవిష్యత్తు అందించేందుకు రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారని వారు పేర్కొన్నారు. "మేము పడ్డ కష్టం మా పిల్లలు పడకూడదు" అనే భావనతో తల్లిదండ్రులు తమ అవసరాలను కూడా పక్కనపెట్టి పిల్లల చదువు కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. అలాంటి తల్లిదండ్రులను గౌరవించడం ప్రతి విద్యార్థి మొదటి బాధ్యత అని పేర్కొన్నారు. క్రమశిక్షణ లేకుండా చదువులో ముందుకు వెళ్లడం అసాధ్యమని, అందుకే విద్యార్థులు చదువులో దృష్టి పెట్టి భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చేలా విద్యార్థులు ప్రవర్తించాలని స్పష్టం చేశారు. అనంతరం ప్రిన్సిపాల్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సంస్కారం, మర్యాద, నడవడికలను కూడా పెంపొందించుకోవాలని సూచించారు. మంచి విద్యార్థిగా ఎదగాలంటే ఉపాధ్యాయుల మాట వినడం, తల్లిదండ్రుల గౌరవించడం, క్రమశిక్షణతో జీవించడం చాలా ముఖ్యమని అన్నారు. విద్యార్థులు రోజూ సమయానికి పాఠశాలకు రావడం, హోంవర్క్ పూర్తి చేయడం, లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదవడం అలవాటు చేసుకోవాలని చెప్పారు. డీన్ అజయ్ మాట్లాడుతూ చదువు అనేది మన జీవితాన్ని మార్చే శక్తి అని, చదువుతోనే సమాజంలో గౌరవం, గుర్తింపు లభిస్తాయని వివరించారు. విద్యార్థులు మొబైల్ ఫోన్లు, అనవసర అలవాట్లకు దూరంగా ఉండాలని, సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చదువులో కష్టపడితేనే విజయం వస్తుందని, విజయానికి క్రమశిక్షణే మూలమని వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఏజీఎం వెంకట్, జోనల్ కోఆర్డినేటర్లు స్వామి, వీరమని, పూజ, ఏవో చంద్రశేఖర్, ఇంచార్జులు రాధిక, స్వాతి, అనిస, రాజశేఖర్, మాలతి, ఆస్మా, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి విలువలు, కుటుంబ ప్రాధాన్యత, తల్లిదండ్రుల త్యాగం గురించి వివరించి స్ఫూర్తినిచ్చారు. విద్యార్థులు భవిష్యత్తులో మంచి స్థాయికి చేరుకోవాలంటే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చూపే మార్గాన్ని పాటించాలని సూచించారు. కార్యక్రమం ముగింపులో విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని మంచి పేరు తీసుకువస్తామని ప్రతిజ్ఞ చేశారు. మొత్తంగా శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో బాధ్యత, గౌరవం, క్రమశిక్షణను పెంపొందించేలా విజయవంతంగా కొనసాగింది.

## శంకర్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో

# రెండోసారి ఉచిత వైద్య శిబిరం

.99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వైద్య శిబిరం

.మంగళవారం నిర్వహించిన శిబిరంలో 126 మందికి వైద్య పరీక్షలు

.డాక్టర్ రేవతి రెడ్డి, డాక్టర్ ప్రశాంతి ఆధ్వర్యంలో చికిత్సలు

.కౌన్సిలర్లు కలిసి శిబిరాన్ని ప్రారంభించిన కార్యక్రమం

.వైద్య సిబ్బంది, ఆశా వర్కర్ల సహకారంతో విజయవంతం





శంకర్‌పల్లి, ఏప్రిల్ 07 ప్రజా ప్రతిభ/సురేష్

99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా శంకర్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం రెండవసారి ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయగా స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా వైద్య సేవలు అందడం వల్ల పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టి తరచూ పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు సూచించారు. ఆరోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స అందించడమే ఈ శిబిరం ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని 12వ వార్డు కౌన్సిలర్ దండు రాజేశ్వర్, 13వ వార్డు కౌన్సిలర్ చాకలి అశోక్, 11వ వార్డు కౌన్సిలర్ ఫై మీద బేగం, 8వ వార్డు కౌన్సిలర్ అఖిల, 6వ వార్డు కౌన్సిలర్ ఉషా కిరణ్ విజయ్ లు పాల్గొని ప్రారంభించారు. ప్రజల ఆరోగ్యం కాపాడటమే ప్రధాన లక్ష్యంగా ఇటువంటి శిబిరాలను నిర్వహించడం అభినందనీయమని వారు అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలు ఆరోగ్య పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. ప్రజలకు అవసరమైన సేవలు అందుబాటులో ఉండేలా కృషి చేస్తామని కౌన్సిలర్లు హామీ ఇచ్చారు. శిబిరంలో మొత్తం 126 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. డాక్టర్ రేవతి రెడ్డి, డాక్టర్ ప్రశాంతి ఆధ్వర్యంలో రోగులకు బీపీ, షుగర్, జ్వరాలు, దగ్గు, జలుబు, శరీర నొప్పులు వంటి సాధారణ వ్యాధులపై పరీక్షలు నిర్వహించారు. వ్యాధులు తీవ్రమయ్యేలోపు ముందుగానే గుర్తించి చికిత్స తీసుకోవాలని వైద్యులు ప్రజలకు సూచించారు. అలాగే ఆహార నియమాలు పాటించడం, శుభ్రత, వ్యాయామం, నిత్య ఆరోగ్య అలవాట్లపై అవగాహన కల్పించారు. అవసరమైన రోగులకు తదుపరి చికిత్స కోసం సూచనలు కూడా ఇచ్చారు. ఈ శిబిరం ద్వారా ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందడం ఎంతో ఉపయోగపడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది, నర్సులు, ఆశ వర్కర్లు చురుకుగా పాల్గొని శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. రోగుల నమోదు, పరీక్షల నిర్వహణ, మందుల పంపిణీ వంటి పనులను సమర్థవంతంగా చేపట్టారు. ప్రజలకు ఆరోగ్య సేవలు మరింత చేరువ కావాలంటే ఇటువంటి వైద్య శిబిరాలు తరచుగా నిర్వహించాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రెండవసారి నిర్వహించిన ఈ వైద్య శిబిరం ప్రజల్లో మంచి స్పందన పొందిందని నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు. మొత్తంగా ఈ కార్యక్రమం ప్రజారోగ్య పరిరక్షణకు ఒక మంచి అడుగుగా నిలిచింది.

## ఆన్- సైట్ ఎఫ్ ఐ ఆర్/ద్వారా

# ప్రజలకు మరింత చేరువగా పోలీస్ సేవలు...

### ములుగు జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, సుధీర్ రామనాథ్ కేకన్, ఐపీఎస్

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 07(ప్రజా ప్రతిభ )



ప్రజలకు మరింత చేరువగా, వేగవంతంగా మరియు పారదర్శకంగా పోలీస్ సేవలను అందించాలనే లక్ష్యంతో "(ఆన్ సైట్ ఎఫ్ ఐ ఆర్/ డోర్‌స్టెప్ ఫైర్, ఎఫ్ ఐ ఆర్ )" విధానాన్ని అమలు చేస్తున్నామని ములుగు జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ సుధీర్ రామనాథ్ కేకన్, ఐపీఎస్ గారు తెలిపారు. ములుగు పోలీస్ ప్రజలకు మరింత సౌకర్యవంతమైన సేవలను అందించేందుకు ఈ విధానాన్ని ప్రారంభించింది. ఈ విధానం ద్వారా హత్యాయత్నం, అత్యాచార యత్నం, దోపిడీ/చోరీ, మహిళలు మరియు చిన్నారులపై నేరాలు, రోడ్డు ప్రమాదాలు, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులు, బాల్యవివాహాలు, ర్యాగింగ్ వంటి ఘటనల్లో బాధితులు పోలీస్ స్టేషన్‌కు రావాల్సిన అవసరం లేకుండా, బాధితులు ఉన్న ప్రదేశానికే పోలీస్ అధికారులు వెళ్లి ఎఫ్ ఐ ఆర్ నమోదు చేస్తారు. బాధితుల నివాసం, హాస్పిటల్, రక్షణ కేంద్రం లేదా సంఘటన జరిగిన ప్రదేశంలోనే ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయడం వల్ల ఆధారాలు వేగంగా సేకరించవచ్చు. దీంతో నిందితులను త్వరగా గుర్తించి పట్టుకునే అవకాశం ఉంటుంది. ఈ సేవ గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలు, మహిళలు, వృద్ధులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. దీని ద్వారా సమయం ఆదా అవడంతో పాటు బాధితులకు తక్షణ సహాయం అందుతుంది. ప్రజలు ఎలాంటి సంఘటన జరిగినా భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని, "ఆన్‌సైట్ ఎఫ్ ఐ ఆర్" ద్వారా పోలీస్ మీ వద్దకే వచ్చి సేవలు అందిస్తారని, ఇది ప్రజలలో నమ్మకాన్ని పెంపొందించే కీలక నిర్ణయమని ఎస్పీ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఈ సేవను వినియోగించుకొని న్యాయం పొందాలని సూచించారు. మొదటి ఆన్‌సైట్ ఎఫ్ ఐ ఆర్ నమోదు ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలో మొదటి ఆన్‌సైట్ ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయబడింది. ములుగు మండలం దేవగిరిపట్నం గ్రామానికి చెందిన బోగం కోమల (50), భర్త కుమారస్వామి, వృత్తి టైలరింగ్, ఇచ్చిన ఫిర్యాదు మేరకు 03-04-2026 న మధ్యాహ్నం ఘటన జరిగింది. ఫిర్యాదు ప్రకారం, నిందితులు డొడ్డ గోపాల్ రెడ్డి మరియు డొడ్డ పద్మలు ఫిర్యాదుదారురాలి స్థలంలో కంపౌండ్ వాల్ నిర్మాణాన్ని అడ్డుకుని, కూలీల పరికరాలను లాక్కొని, పని కొనసాగిస్తే చంపేస్తామని బెదిరించారు. అదేవిధంగా కులపేరుతో దూషించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. గత ఐదేళ్లుగా కూడా ఫిర్యాదుదారురాలి ఇంటి పనుల్లో ఉద్దేశపూర్వకంగా అడ్డంకులు కలిగిస్తున్నారని తెలిపారు.

## బీఆర్ఎస్ నాయకుల

# అరెస్టులపై లక్ష్మణ్ బాబు ఆగ్రహం

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 7 ( ప్రజా ప్రతిభ )



ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు గారు మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు మరియు మాజీ ఎమ్మెల్యే ఆలం వెంకటేశ్వర్ రెడ్డి గార్లను అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. పరిగి నియోజకవర్గంలోని కళాపూర్, రాపోల్ ప్రాంతాల్లో ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో భూములు కోల్పోతున్న రైతులను పరామర్శించేందుకు వెళ్తున్న సమయంలో అప్ప జంక్షన్ వద్ద ఈ అరెస్టులు జరగడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన విమర్శించారు. ఇటీవల అక్రమ అరెస్టులు చేయమని చెప్పిన ప్రభుత్వం, నేడు విరుద్ధంగా వ్యవహరించడం పిరికిపాందా చర్య అని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతు భరోసా, రుణమాఫీ, ఎరువుల సరఫరా వంటి అంశాల్లో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ప్రజల తరఫున ప్రశ్నిస్తే కేసులు పెట్టడం, అరెస్టులు చేయడం అప్రజాస్వామిక చర్యలని, ఇటువంటి బెదిరింపులకు బీఆర్ఎస్ నాయకులు భయపడరని లక్ష్మణ్ బాబు స్పష్టం చేశారు. పోలీసులు ఆధారంగా ప్రతిపక్షాలను అణచివేయాలని ప్రయత్నించడం సరైంది కాదని, ఈ విషయాలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.

## ఫోక్సో కేసులు, చైల్డ్

# మ్యారేజ్‌లపై అవగాహన కార్యక్రమం

- ఉమెన్, చైల్డ్ రిలేటెడ్ అంశాలు

- ఎస్ఐ మధు ప్రసాద్




ములకలపల్లి , ఏప్రిల్ 7 (ప్రజా ప్రతిభ):

మండల కేంద్రంలోని మంగపేట ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో మండలంలోని ఏఎన్ఎం మరియు ఆశ వర్కర్లకు ఫోక్సో కేసులు, చైల్డ్ మ్యారేజ్ మరియు ఇతర ఉమెన్ రిలేటెడ్, చైల్డ్ రిలేటెడ్ అంశాలపై స్థానిక ఎస్ఐ మధు ప్రసాద్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి సాయి కళ్యాణ్, స్థానిక ఎస్పై మరియు జిల్లా భరోసా సిబ్బంది పాల్గొన్నారు.

## పంచముఖ ఆంజనేయ

# స్వామికీ అభిషేకం - పూజలు

- నూతన శివాలయంలో

- ఆలయ చైర్మన్ నరాటి ప్రసాద్

- ఆలయ అర్చకులు సురేష్ శర్మ



ములకలపల్లి , ఏప్రిల్ 7 (ప్రజా ప్రతిభ):

మండల కేంద్రంలోని శ్రీ ఉమా పృథ్వి లింగేశ్వర స్వామి శివాలయంలోని పంచముఖ ఆంజనేయ స్వామికి అభిషేకం చేయడం వల్ల శత్రు భయం, ఆరోగ్య సమస్యలు, గ్రహ దోషాలు తొలగిపోయి, ఐశ్వర్యం, జ్ఞానం లభిస్తాయని విశ్వాసం. ఐదు ముఖాలు (హనుమంతుడు, నరసింహుడు, గరుత్మంతుడు, వరాహుడు, హయగ్రీవుడు) కలిగిన స్వామిని అభిషేకించడం ద్వారా ఐదు దిక్కుల నుండి రక్షణ, సకల కార్యసిద్ధి కలుగుతుంది. పంచముఖ ఆంజనేయ స్వామి అభిషేక ప్రత్యేకతలు ఐదు దిక్కుల రక్షణ తూర్పున వానర ముఖం (శత్రు సంహారం), దక్షిణాన నారసింహ ముఖం (భూత ప్రేత నివారణ), పశ్చిమాన గరుడ ముఖం (విఘ్న నివారణ), ఉత్తరాన వరాహ ముఖం (సంపద ప్రసాదించడం), ఊర్ధ్వ ముఖంగా హయగ్రీవుడు (జ్ఞానాన్ని ప్రసాదించడం) ఉంటారు. శివాలయం లోని పంచముఖిని పూజించడం వల్ల రుద్రావతారమైన హనుమంతుని అనుగ్రహంతో పాటు, సకల దోష నివారణ కలుగుతుంది. ఈ అభిషేక పూజ వల్ల మనశ్శాంతి, శక్తి, సానుకూలత, మరియు దైవిక రక్షణ లభిస్తాయని నమ్మకం. పంచముఖాల్లో మొదటిదైన హనుమంతుని పూజించడం వల్ల ఆరోగ్యంతో పాటు కార్యసిద్ధి కలుగుతుంది. హనుమంతుని పంచముఖాల్లో రెండోదైన నరసింహస్వామిని పూజించడం, దీపారాధన చేయడం వల్ల ఆధ్యాత్మికతపై ఆసక్తి పెరుగుతుంది. శాకాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్య పరంగా అనేక ప్రయోజనకరంగా ఉంటుంది అని ఆలయ చైర్మన్ నరాటి ప్రసాద్ , ఆలయ అర్చకులు సురేష్ శర్మ తెలిపారు.

## హెచ్పివి వ్యాక్సిన్ ఆడబిడ్డలకు వరం ఎమ్మెల్యే కోరం కనకయ్య





**టేకులపల్లి , ఏప్రిల్ 07( ప్రజా ప్రతిభ ):**

గర్భాశయ క్యాన్సర్ నుంచి రక్షణ కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఆడబి డ్డలకు వరమని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మంగళవారం టేకులపల్లి మండలంలోని సులానగర్ పీహెచ్‌సీలో హెచ్ పీవీ వ్యాక్సిన్‌ను ప్రారంభించారు. 14 ఏళ్లు నిండి 15 ఏళ్లలోపు బాలికలు తప్పనిసరిగా ఈ టీకాను తీసుకోవాలన్నారు.ప్రపంచ ఆరోగ్య దినోత్సవం రోజున ఈ వ్యాక్సిన్ ని మన మండల లబ్ధిదారులైన బాలికలకు అందజేయడం ఆనందకరమన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మల్లీశ్వరి, వైద్యులు కందుల దినేష్, కంచర్ల వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు కోరం సురేందర్, సర్పంచి పూల్ బంతి, ఉప సర్పంచ్చేతుల నాగేశ్వరరావు, స్థానిక పంచాయతీ కార్యదర్శి శ్వేత, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జ పార్వతి, పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ, ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, సూపర్వైజర్లు గుజ్జ విజయ, కౌసల్య సింగ్, నాగుబండి వెంకటేశ్వర్లు, ఫార్మసీ ఆఫీసర్ కిరణ్ కుమారి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయానికి వచ్చే భక్తుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు





**తిరుమలాయపాలెం ఏప్రిల్ 7 ( ప్రజా ప్రతిభ )**

శ్రీ గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ భక్తుల ఆధ్వర్యంలో ఎండల తీవ్రత నుంచి బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు. తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు శివాలయం సమీపంలో గల లక్ష్మీ తిరుపతమ్మ దేవాలయం వద్ద అమ్మవారి భక్తులు మంగళవారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ దేవాలయం ఖమ్మం నుండి వరంగల్ వెళ్లే జాతీయ రహదారి వెంబడి ఉండటం వల్ల ప్రయాణికులకు కూడా మంచినీటి కష్టాలు ఉండకూడదని మంచి ఉద్దేశంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాల రవి, పరకపల్లి నరేష్, కవిటి మహేష్,పంజా సైదులు, చామకూరి రవి,పోస్ట్ పాషా, నాయిని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ ఉద్యోగుల నిర్లక్ష్యం షాక్ తో రెండు పాడి గేదెలు మృత్యువాత

**నల్గొండ ప్రతినిధి ఏప్రిల్ 7ప్రజా ప్రతిభ**





నల్గొండ మండలం జి చెన్నారం గ్రామంలో బుధవారం కరెంట్ షాక్ తో, రెండు పాడి పశువులు మృత్యు వాత పడ్డాయి. పశువుల యజమాని జిల్ల పల్లి అంజయ్య మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్యాలయం సమీపంలో ఉదయం మేతకు వెళ్లి, పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫరం కు, తగిలి తనకు ఉన్న రెండు పాడి గేదెలు చనిపోయాయని అన్నారు. విద్యుత్ ఉద్యోగుల నిర్లక్ష్యం వల్లే, ఈరోజు తాము అపురూపంగా సాదుకుంటున్న పశువులు దూరం అయ్యాయాన్ని వాపోయారు . గతంలో పలుమార్లు విద్యుత్ షాక్ తో మేకలు చాని పోయయని, అయినా, చర్యలు తీసుకోలేదని అన్నారు. రెండు బర్లు కనీసం 3 లక్షల రూపాయల ధర పలుకుతుందని తెలిపా రు.గేదెల మరణంతో కుటుంబ పోషణ లేకుండా అవుతుందని, ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని కోరారు.

# గోవిందరావుపేటలో సీనియర్ గ్రామీణ వైద్యుల సన్మాన కార్యక్రమం

### బొబ్బ మధుసూదన్ రెడ్డి, ఆదరణ గ్రామీణ వైద్యుల సంఘం, మండల అధ్యక్షుడు

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 07( ప్రజా ప్రతిభ )**









గోవిందరావుపేట మండల కేంద్రంలోని పిఎస్ఆర్ గార్డెన్‌లో (05-04-2026, ఆదివారం) ఆదరణ గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో సీనియర్ గ్రామీణ వైద్యుల సన్మాన కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. మండల సంఘం అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి బొబ్బ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంఘానికి ఎన్నో సంవత్సరాలుగా విశిష్ట సేవలందించిన సీనియర్ వైద్యులు డాక్టర్ వెంకటరెడ్డి, డాక్టర్ హేమాద్రి పదవి విరమణ పొందిన సందర్భంగా ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ కుమారస్వామి (జయ హాస్పిటల్ -- పస్రా) మాట్లాడుతూ, గ్రామీణ వైద్యులు సమాజానికి అత్యంత కీలకమైన సేవలు అందిస్తున్నారని తెలిపా రు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల కు తక్షణ వైద్యసేవలు అందించడంలో గ్రామీణ వైద్యుల పాత్ర అపూర్వమని కొనియాడారు. వైద్యులు సమన్వయంతో, సేవాభావ ంతో పనిచేస్తే ప్రజల ఆరోగ్య స్థితి మరింత మెరుగుపడుతుందని సూచించారు .సంఘం ఆధ్వర్యంలో సత్కరించబడిన డాక్టర్ వెంకటరెడ్డి, డాక్టర్ హేమాద్రి గార్ల సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అనేక సంవత్సరాల పాటు ప్రజలకు నిరంతర వైద్య సేవలు అందించి, అత్యవసర పరిస్థితుల్లో కూడా ముందుండి సేవలందించడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని పొందారని సంఘ నాయకులు ప్రశంసించారు. వారి సేవలు గ్రామీణ వైద్య రంగానికి ఆదర్శంగా నిలిచాయని అభిప్రాయపడ్డారు.సంఘం అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి బొబ్బ మాట్లాడుతూ, "సీనియర్ వైద్యులు సంఘానికి చేసిన సేవలు చిరస్మరణీయమైనవి. వారి అనుభవం, మార్గదర్శకత్వం యువ వైద్యులకు స్ఫూర్తిగా నిలుస్తుంది. భవిష్యత్తులో కూడా సంఘ అభివృద్ధికి వారి సలహాలు, సూచనలు అవసరం" అని పేర్కొన్నారు.సంఘం ప్రధాన కార్యదర్శి జన్నారపు రమేష్ మాట్లాడుతూ, సంఘ బలోపేతానికి ప్రతి సభ్యుడు కృషి చేయాలని, పరస్పర సహకారంతో గ్రామీణ వైద్య రంగాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సేవా దృక్పథంతో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం సంఘ ముఖ్య లక్ష్యమని స్పష్టం చేశారు.కార్యక్రమంలో భాగంగా సీనియర్ వైద్యులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి, స్మారక చిహ్నాలు అందజేశారు. కార్యక్రమం మొత్తం హర్షాతిరేక వాతావరణంలో కొనసాగింది.ఈ సన్మాన కార్యక్రమం గ్రామీణ వైద్యుల సంఘ ఐక్యతను మరింత బలోపేతం చేయడంతో పాటు, సీనియర్ వైద్యుల సేవలను గౌరవిస్తూ యువ వైద్యులకు స్ఫూర్తినిచ్చిన కార్యక్రమంగా నిలిచింది. భవిష్యత్తులో కూడా గ్రామీణ ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సంఘం కట్టుబడి పనిచేస్తుందని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బుర్రి శ్యాంబాబు, కోశాధికారి అనుప రాజేందర్‌తో పాటు సంఘ సభ్యులు డాక్టర్ మంజుల, కళ్యాణ వేణుగోపాలు, కందల తిరుపతి, వేముల కర్ణాకర్, నవ్వులురి శివ మోహన్ రావు, వెంకటేశ్వరరావు, ఎం. సాంబయ్య, గోపిశెట్టి ఐలయ్య, పి. వెంకన్న, ఫణింద్ర చారి, దీపాక నాగరాజు, అజారుద్దీన్, శివకుమార్, ఈ. రాజ్ కుమార్, వేముల మనోహర్, చామర్తి హరికృష్ణ, వెంకటేశ్వర్లు, సతీష్ కుమార్, రమేష్, నాలి విజయకుమార్, కాంతారావు, రాజు, శ్రవణ్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యమే ప్రథమ కర్తవ్యం

### శాస్త్ర విజ్ఞానంతో మెరుగైన వైద్య సేవలు అందించాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు జిల్లా బ్యూరో, ఏప్రిల్ 7, (ప్రజా ప్రతిభ )**







ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే ప్రథమ కర్తవ్యం అని శాస్త్ర విజ్ఞానంతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మంగళవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వద్ద ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆరోగ్య అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. జెండా ఊపి ప్రారంభించారు.ఈ ర్యాలీ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నుంచి డి ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్ వరకు ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన ప్లకార్డ్ నినాదాలతో కొనసాగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2026 ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా "ఆరోగ్యం కోసం కలిసి, శాస్త్రానికి మద్దతుగా నిలబడండి అనే థీమ్ తో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. విజ్ఞాన శాస్త్రంతో కలిసి ఆరోగ్యం కోసం ఐక్యంగా ఉందాం అనే ఈ సంవత్సరం థీమ్ తో ఐక్యంగా అందరూ కలిసికట్టుగా పనిచేసే అందరిని ఆరోగ్యవంతులుగా తయారు చేయాలని తప్పనతో పని చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఆరోగ్యకరమైన జీవనశైలి, వ్యాయామం పోషకాహారము మానసిక ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని, చేతులు శుభ్రంగా ఉంచుకోవడం దురవాలాట్లకు దూరంగా ఉండడం మొదలగు ఆరోగ్య సూత్రాలను పాటించాలని ప్రజలను కోరారు. అపోహాలు, మూఢ నమ్మకాలకు దూరంగా ఉంటూ, శాస్త్రపరమైన అవగాహనతో ముందుకు సాగితేనే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు. ఆరోగ్య సిబ్బందితోపాటు ప్రజాప్రతినిధులు యువజన సంఘం నాయకులు మహిళా సంఘ ప్రతినిధులు వారి వారి బాధ్యతగా ప్రజలకు అవగాహన కల్పించి ఆరోగ్యం పట్ల ప్రజలు శ్రద్ధ వహించేటట్లు చూడాలని విజ్ఞాన శాస్త్రం రోజురోజుకి పెరిగిపోతుందని దానికనుగుణంగా ములుగు జిల్లాలో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ మెడికల్ కాలేజ్ లాంటి సంస్థలలో ప్రావీణ్యులైన డాక్టర్లు పనిచేస్తున్నారని వారి సేవలను వారి సూచనలను ప్రజలు పాటించి ఆరోగ్యవంతులుగా తయారవుతారని విశ్వసించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు మాట్లాడుతూ ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు ప్రతి గ్రామంలో ఆరోగ్యం గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సిబ్బందిని కోరారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవ ర్యాలీలో పోషకాహార ప్రాముఖ్యతను దురవాలవాట్ల కలిగే అనారోగ్యాన్ని ఆరోగ్య సూత్రాలు పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను ఆరోగ్య సిబ్బంది మెడికల్ కాలేజ్ విద్యార్థులు నర్సింగ్ కాలేజ్ విద్యార్థినీలు ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు నినాదాలతో గవర్నమెంట్ జనరల్ హాస్పటల్ ములుగు నుండి డీ ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్ ములుగు వరకు ర్యాలీని నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు.అటు తరువాత ములుగు జిల్లా సాంస్కృతిక కళాజాత బృందం ఆరోగ్య సూత్రాల మీద పాటలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డి సి హెచ్ ఎస్ డాక్టర్ జగదీశ్వర్ ములుగు మెడికల్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ అసోసియేటెడ్ ప్రొఫెసర్స్ జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ శ్రీకాంత్ డాక్టర్ నాగ అనేష్, మున్సిపాలిటీ కమిషనర్ రమేష్, మాస్ మీడియా అధికారి సంపత్ ప్రోగ్రాం మానిటరింగ్ సూపర్వైజర్స్ వెంకట్ రెడ్డి సురేష్ బాబు , ఫార్మసీ డిస్టిక్ స్టోర్ ఇన్చార్జ్ వినోదర్ హెచ్ ఇ తిరుపతయ్య , ప్రజా ప్రతినిధులు, మెడికల్ కాలేజ్ ట్యూటర్స్, టి. ఎస్.ఎస్. కళాకారుల బృందం, పోలీస్ అధికారులు ములుగు మెడికల్ కాలేజ్ విద్యార్థిని విద్యార్థులు నర్సింగ్ కాలేజ్ విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసిగూడెలలో వడ్డీ వ్యాపారుల ఆగడాలు

### కోట్ల రూపాయల అప్పు చూపిస్తూ ఆదివాసి రైతుల రక్తం తాగుతున్న వైనంపై

### శ్రమ దోపిడీపై తుడుం దెబ్బ క్షేత్ర పర్యటన వివరాలు సేకరణ

### 1960 వడ్డీ వ్యాపారం చట్టం ప్రకారం వడ్డీ వ్యాపారాలను వదిలిపెట్టేది లేదు

### తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మై పతి అరుణ్ కుమార్

### జాతీయ అధ్యక్షుడు సుధాకర్

**మంగపేట ఏప్రిల్ 7(ప్రజా ప్రతిభ):**

ఈరోజు ములుగు జిల్లా తాడ్వాయి మండలం కీ లింగాల గ్రామం మరియు మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం దుబ్బగూడం గ్రామంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ బృందం పర్యటించింది ఇక్కడ వడ్డీ వ్యాపారస్తులు గత 30 ఏళ్లుగా ఆదివాసి రైతులను పంట రుణాలు పేరిట లక్షల రూపాయల చక్రవడ్డీలు చేసి ఒక్కొక్క కుటుంబానికి 30 నుంచి 40 లక్షల రూపాయల అప్పు చూపిస్తూ భూములను ఆక్రమిస్తూ గోస పంచుకుంటున్నారని దానిని నిరసిస్తూ ఈరోజు 1960 వ్యాపారాల చట్టం ప్రకారం ఇది రాజ్యాంగం విరుద్ధని దీనికి బాధ్యులైన వడ్డీ వ్యాపారులు జనగాం రామారావు, సురేష్, రవీన్, పాపారావు సల్లూరి నర్సయ్య చెన్నూరు నర్సయ్య ముదురు కోళ్ల తిరుపతి వారిపై క్రిమినల్ చర్యలు తీసుకొని 1/70 కీ వ్యతిరేకంగా అక్రమంగా నిర్మించుకున్న ఇళ్లను తొలగిస్తూ వారి యొక్క అనుమతులు లేని వ్యాపారాలను కూడ నిలిపివేయాలని రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుంది. తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ బృందం రైతులతో రెండు గంటలపాటు చర్చించినా అంశాలలో అనేక దారుణమైన విషయాలు బయటకు వచ్చాయి ఇక్కడున్న వడ్డీ వ్యాపారులు 366 రూపాయలు ఉన్న యురియా కట్టాను బారువడ్డీ చక్ర వడ్డి పేరీట 2500 లు 1000 ఉన్న కలుపు మందు డబ్బ 2500, 1400 ఉన్న పొటాషియం 2100 ఇలా బారు చక్ర వడ్డీలు కడు పుతున్నారు ఈ రకంగా 10 ఎకరాలు ఉన్న రైతులు ఒక ఎకరానికి 6 నుండి ఏడు లక్షలు పెట్టు బడి అవగా అవి అమ్మగా వచ్చిన పైసలు పోను ఇంకా 5 లక్షలు అప్పు గానే చూపిస్తు ఇలా 15 ఏళ్లుగా ఒక్కోక్కరి చక్రవడ్డి నేడు 30 నుండి 40 లక్షలు గా చేశారు అన్నారు ఇక్కడ 90 శాతం కుటుంబాలు వడి వ్యాపారాల తో లక్షల అప్పుల్లో కురుకున్నారని అన్నారు ఒక తల్లి నాకు ముగ్గురు బిడ్డలు అప్పు ఉండగా తండ్రి చనిపోయాడు నా పిల్లల భవిష్యత్ ఎలా నాకు 40 లక్షల అప్పు మిగిలింది అని ఆవేదన వ్యక్తం చేసింది ఇలా ఒక్కొక్కరిది ఒక్కొక కథ పైసలు కట్టలేని వారి భూములను కుడా అక్రమణ చేసినరు అని తెలిపారు చట్ట వ్యతరేకంగా వడ్డీ వ్యాపరాలు చేస్తున్న వారి పై ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి జిల్లా కలెక్టర్ స్పందించి ఈ గ్రామాలలో విచారణ జరిపి ఆదివాసీ లను వడ్డీ వ్యాపారం పేరిట మోసం చేసిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి రైతులను కాపడాలని కోరారు ఆదివాసీ హక్కల పోరాట సమితి తుడుందెబ్బ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు





# మావోయిస్టు రహిత రాష్ట్రంగా తెలంగాణ

### డిజిపి శివధర్ రెడ్డి.

### కర్రెగుట్టలపై బేస్ క్యాంపు భవనాల నిర్మాణానికి శంకుస్థాపన.

వెంకటాపురం నూగూరు ఏప్రిల్ 7 ప్రజా ప్రతిభ...

మావోయిస్టు రహిత తెలంగాణ రాష్ట్రంగా తీర్చిదిద్దటమే పోలీస్ శాఖ ల లక్ష్యమని, మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన కర్రెగుట్టలకు కొండలపైన రోడ్డు వేసి, గిరిజనులకు సౌకర్యాలు కల్పించామని, కగార్ వన్, కగార్ టు సిఆర్పిఎఫ్ ఆపరేషన్లతో నక్సల్స్ ప్రభావిత ప్రాంతంలో మావోలకు ఉనికి లేకుండా చేశామని, రాష్ట్ర డిజిపి శి వధర్ రెడ్డీ అన్నారు. మంగళవారం డిజిపి ఐపీఎస్, సిఆర్పిఎఫ్, మరియు ఫారెస్ట్ శాఖ ఉన్నతాధికారులు, ఐపీఎస్ అధికారులు, ఐఎఫ్ఎస్ అధికారులు కర్రెగుట్టలపై ఏర్పాటు చేసిన సిఆర్పిఎఫ్ బేస్ క్యాంపును సందర్శించారు. ఈ సందర్భంగా కర్రెగుట్టలపై అవుట్ పోస్ట్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. మురుమూరునుండి 13 కిలోమీటర్లు పొడవున పామునూరు కొండలపైకి రోడ్డు వేశామని, అక్కడనుండి సతీష్ గడ్ బీజాపూర్ కు కూడా రోడ్డు నిర్మాణానికి తెలంగాణ, చతిస్గడ్ రాష్ట్రాల ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కొండలపై నివసిస్తున్న గిరిజనులకు సౌకర్యాలు కల్పించే లా, అందులో భాగంగా ఒక ఆటోను, ద్విచక్ర వాహనం కూడా వారికి అందజేశామని, అత్యవసర పరిస్థితుల్లో పామునూరు నుండి వైద్యశాల కానీ,ఇతర పనులకు ఈ వాహనాలను వాడుకోవచ్చునని తెలిపారు. మావోయిస్టు రహిత ప్రాంతంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు పరిచేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. తమ వద్ద సమాచారం ప్రకారం మావోయిస్టు ముఖ్య నేతలు అంతా లొంగిపోయారని, ఇంకా ఆరుగురు లొంగిపోవాల్సివుందని తెలిపారు. నక్సలీజాన్ని పారద్రోలి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేసెందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని తెలిపారు.. హెలికాప్టర్లో కర్రెగుటలను సందర్శించిన అనంతరం వెంకటాపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఏరైవ్ ఎల్ వ్ కార్యక్రమంలో డిజిపి పాల్గొని సుదీర్ఘంగా ప్రసంగించారు. సమావేశం ప్రాంగణంలోకి రాగానే డీజీపీకి ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలతో కొమ్ము డ్యాన్సులతోఘణ స్వాగతం పలికారు. రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు జాగ్రత్తలు పహించాలి. డిజిపి. శివధర్ రెడ్డి. అజాగ్రత్తగా వాహనాలు నడిపి ప్రాణాలు పోగొట్టుకోవటం లేక గాయ పడటం సంఘటనలు జరుగుతున్నాయని, రోడ్డు ప్రమాదాల వలన వారి కుటుంబాలు ఎలా ఓటు ఎలా ఉంటుందో తెలుసుకోవాలని, ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత నియమ నిబంధనలతో ముందుకు



సాగాలని, ఎరైవ్ ఎల్ వ్ కార్యక్రమంలో పాల్గొని డీజీపీ సుదీర్ఘంగా ప్రసంగించారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా ఎస్పీ ఇతర పోలీస్ అధికారులు, పాల్గొని ప్రసంగించారు.. ఈ సందర్భంగా ప్రముఖ ఎల్వీ ప్రసాద్ కంటి వైద్యశాల డాక్టర్ల చే ఉచిత కంటి పరీక్ష కేంద్రాన్ని నిర్వహించారు. వెంకటాపురం చుట్టుపక్కల గ్రామాల నుండి సబ్ డివిజన్ నుండి ఈ కార్యక్రమంలో పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వందలాదిమందికి భోజన సౌకర్యం కల్పించారు. డిజిపి పర్యటనను విజయవంతం చేసినందుకు స్థానిక పోలీసు అధికారులను అభినందించారు.

## మానసిక వికలాంగుల
# పాఠశాలలో అన్నదానం




నల్లగొండ ప్రతినిధి ఏప్రిల్ 7 ప్రజా ప్రతిభ

పట్టణంలోని ప్రముఖ డాక్టర్ మిట్టపల్లి జనార్ధన్ సువర్ణ దంపతుల 25వ వివాహ వార్షికోత్సవ సందర్భంగా మంగళవారం వాసవి క్లబ్ కెసిజిఎఫ్ నల్గొండ,వాసవి క్లబ్ స్ఫూర్తి ఆధ్వర్యంలో, స్థానిక సూర్యకిరణ్ మానసిక వికలాంగుల పాఠశాలలో విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. అనంతరం మానసిక వికలాంగులకు అన్నదానం పండ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ తన 25వ వివాహ వార్షికోత్సవాన్ని విద్యార్థుల నడుమ జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. సేవ చేయడంలోనే ఆనందం ఉంటుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నాగలక్ష్మి సిబ్బంది వరలక్ష్మి సల్మా రాజేంద్రప్రసాద్ వాసవి క్లబ్ సభ్యులు మిట్టపల్లి వాత్సవ్ సంతోషిని మురారిశెట్టి శంకర్ నందిని పాల్గొన్నారు.

# హోమియోపతి సేవలు మరింత సమర్థవంతంగా అందించాలి

### గిరిజనుల నమ్మకాన్ని నిలబెట్టేలా వైద్య సేవలు

### ఐటిడిఏ అదనపు వైద్యాధికారి డాక్టర్ సైదులు

భద్రాచలం, ఏప్రిల్ 07( ప్రజా ప్రతిభ):

ఆదివాసి గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు హోమియోపతి వైద్యంపై ఉన్న విశ్వాసాన్ని దృష్టిలో ఉంచుకుని, వారికి మరింత నాణ్యమైన వైద్య సేవలు అందించాల్సిన అవసరం ఉందని ఐటిడిఏ అదనపు వైద్యాధికారి డాక్టర్ సైదులు తెలిపారు.ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశాల మేరకు మంగళవారం భద్రాచలం ఏరియా ఆసుపత్రి ఆవరణలోని హోమియోపతి ఆయుష్ విభాగాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రోగులకు అందుతున్న వైద్య సేవలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సుదూర గిరిజన గ్రామాల నుంచి వచ్చే రోగులకు క్రమం తప్పకుండా హోమియోపతి వైద్యం అందిస్తూ, వారికి సరిపడా మందులు ఇవ్వడంతో పాటు వాటిని సరిగ్గా ఉపయోగించే విధానంపై స్పష్టమైన అవగాహన కల్పించాలని సూచించారు. రోగుల పట్ల సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వారి సమస్యలను ఓర్పుతో విని, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని అన్నారు.ఆయుష్ విభాగానికి వచ్చే ప్రతి రోగి అనారోగ్యానికి సంబంధించిన పూర్తి వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని, రికార్డులను సక్రమంగా



నిర్వహించాలని ఆదేశించారు. రోగులకు జబ్బుల గురించి భయపెట్టకుండా, వారికి ధైర్యం చెప్పి సరైన సూచనలు ఇవ్వడం ద్వారా మందులు క్రమం తప్పకుండా వాడేలా చేయాలని పేర్కొన్నారు.అలాగే, ఆయుష్ విభాగం ప్రతిరోజూ సమయానికి ప్రారంభమై, సిబ్బంది సమయపాలన పాటిస్తూ రోగులకు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు.తనిఖీ అనంతరం ఆయుష్ విభాగంలోని రికార్డులు, రిపోర్టులను పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు, సలహాలు అందించారు.ఈ కార్యక్రమంలో ఆయుష్ విభాగ సిబ్బంది పాల్గొన్నారు

## చౌటుప్పల్ చందన స్కూల్‌లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా

### నిర్వహించిన దంత పరీక్ష మరియు చికిత్స శిబిరం వివరాలు

### ముఖ్య అతిథిగా చైర్ పర్సన్ మోదుగాల పావని రమేష్ గౌడ్







చౌటుప్పల్,ఏప్రిల్ 7(ప్రజా ప్రతిభ)

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పురపాలక కేంద్రంలో ఈరోజున చందన స్కూల్ చౌటుప్పల్ లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా దంత పరీక్ష మరియు చికిత్స శిబిరం ఏర్పాటు చేశారు.ఈ శిబిరానికి చౌటుప్పల్ పురపాలక చైర్ పర్సన్ మోదుగాల పావని రమేష్ గౌడ్ వారు ప్రారంభించారు.స్కూల్ ప్రిన్సిపాల్ అవ్వారు రామేశ్వరి వారి అధ్యక్షతన నిర్వహించారు.దంత వైద్యుడు డాక్టర్ పాశం శివకుమార్ వారు దంత పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పూర్వపాలక సభ్యులు పాక చిరంజీవి వారు ప్రసంగించారు.పిల్లల ఆరోగ్యమే దేశ సౌభాగ్యం అని మోదుగాల రమేష్ వారు అన్నారు.తరువాత కార్యక్రమంలో పురపాలక చైర్ పర్సన్ మోదుగాల పావని వారు మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం కోసం ఇలాంటి శిబిరాలు ఏర్పాటు చేయాలని జ్ఞానేంద్రియాల ఆరోగ్యం కోసం కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు.మంచి ఆరోగ్యాలవాట్లు పిల్లలకు నేర్పించాలని తెలియజేశారు.తరువాత కార్యక్రమంలో విశ్రాంతఅధ్యాపకుడు నాగభూషణ్ వారు రిటైర్డ్ సామాజిక ఆరోగ్య అధికారి బడుగు శ్రీరాములు వారు పూర్వ మండల ప్రాదేశిక నియోజకవర్గం శంకర్ స్కూల్ డైరెక్టర్ అవ్వరు గోవర్ధన్ వారు వందన సమర్పణ చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం కే స్వప్న,పద్మ,అర్చన,గీత,జగదీశ్వ రి,స్వప్న,లావణ్య,దీప,తేజ, ఉష,సంధ్యారాణి,వాసులు తదితరులు పాల్గొన్నారు....

# గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవలకు రాష్ట్ర స్థాయి గుర్తింపు

- భద్రాద్రి కొత్తగూడెం టీవీవీపీ ఆసుపత్రులకు అవార్డుల వర్షం
- ఆరోగ్య వారోత్సవాల్లో ప్రతిభకు రాష్ట్ర స్థాయి పురస్కారాలు
- నాణ్యమైన సేవలందించిన వైద్య సిబ్బందికి గౌరవ వర్షం
- చర్ల గిరిజన ప్రాంతాల్లో “బెస్ట్ పెర్ఫార్మెన్స్” విభాగంలో 3 అవార్డులు

చర్ల, ఏప్రిల్ 7 (ప్రజా ప్రతిభ):

గిరిజన ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందింది. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన ఆరోగ్య వారోత్సవాల్లో జిల్లా టీవీవీపీ ఆసుపత్రులు అత్యధిక అవార్డులు సాధించడం విశేషం.డీసీహెచ్ఎస్ డా. జీ. రవి బాబు ఆధ్వర్యంలో పనిచేస్తున్న వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులు గిరిజన ప్రాంతాల్లో సమయోచిత, నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ విశేష ప్రతిభ కనబరిచాయి. ఈ కృషికి గుర్తింపుగా రాష్ట్ర స్థాయిలో అవార్డులు వరించాయి.హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా ఈ అవార్డులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.అవార్డులు అందుకున్నవారు:– సీహెచ్‌సీ పాల్వంచ: డా. శైలేష్ కుమార్ (ఆర్థో), డా. పి. రామ్ ప్రసాద్ (అనస్తీషియా)– ఏరియా హాస్పిటల్ భద్రాచలం: డా. కృపా విజయ్ (పెడియాట్రిక్స్), నర్సింగ్ ఆఫీసర్ కృష్ణవేణి– ఏబీఏఎస్ సేవలు: ఎ. వెంకటరావు (98శాతం పనితీరు)– ల్యాబ్ సేవలు: డా. రామకృష్ణ (మెడికల్ సూపరింటెండెంట్)– మణుగూరు: నర్సింగ్ ఆఫీసర్ మానస, ఫార్మాసిస్ట్




ఏ. శారధఅదనంగా భద్రాచలం, మణుగూరు, చర్ల గిరిజన ప్రాంతాల్లో ఉత్తమ సేవలు అందించినందుకు “బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఇన్ ట్రైబల్ ఏరియా” విభాగంలో మూడు అవార్డులు లభించాయి. ఈ అవార్డులను డా. జీ. రవి బాబు, డా. రామకృష్ణ, గౌరీప్రసాద్, సాయి వర్ధన్ అందుకున్నారు.ఇప్పటికే పలు సందర్భాల్లో రాష్ట్ర స్థాయిలో ప్రశంసలు అందుకున్న జిల్లా టీవీవీపీ ఆసుపత్రులు, తాజా అవార్డులతో గిరిజన ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలకు మరో గొప్ప గుర్తింపుగా నిలిచాయి.

## విద్యుత్ తీగలు తగిలి గడ్డి కట్టలు దగ్ధం
# కన్నీరుమున్నీరవుతున్న కొత్తలూరు రైతు

గుర్రంపోడు ఏప్రిల్ 7 ( ప్రజా ప్రతిభ)





గుర్రంపోడు మండల పరిధిలోని కొప్పోలు గ్రామ సమీపంలో విద్యుత్ షాక్ కారణంగా గడ్డి కట్టలు దగ్ధమైన ఘటన చోటు చేసుకుంది. బాధితుడు మరియు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం. పెద్దవూర మండలం కొత్తలూరు గ్రామానికి చెందిన రైతు షేక్ అబ్బాస్, కోయంబావి గ్రామంలో పశువుల కోసం గడ్డి కట్టలను కొనుగోలు చేశారు. వాటిని ట్రాక్టర్‌పై లోడ్ చేసుకుని వెళ్తుండగా, కొప్పోలు గ్రామ పరిధిలోకి రాగానే మార్గమధ్యలో తక్కువ ఎత్తులో వేలాడుతున్న విద్యుత్ తీగలు ప్రమాదవశాత్తు గడ్డికి తగిలాయి.దీంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి ట్రాక్టర్‌లో ఉన్న గడ్డి కట్టలు అంటుకున్నాయి. గమనించిన స్థానికులు వెంటనే స్పందించి మంటలను ఆర్పేందుకు ప్రయత్నించడంతో పాటు నల్గొండ అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అయితే అగ్నిమాపక యంత్రం వచ్చేలోపే సుమారు 100కు పైగా గడ్డి కట్టలు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. ఈ ప్రమాదంలో తనకు సుమారు 15,000 రూపాయల వరకు ఆర్థిక నష్టం వాటిల్లిందని బాధితుడు షేక్ అబ్బాస్ ఆవేదన వ్యక్తం చేశారు.విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే తీగలు కిందికి వేలాడుతున్నాయని, దీని వల్లే ప్రమాదం జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం మరియు విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి, నష్టపోయిన తనను ఆర్థికంగా ఆదుకోవాలని రైతు వేడుకుంటున్నారు.

# కరెంటు కష్టాలు ఇంకెన్నాళ్లు..?

- “కన్నులుండీ చూడలేని గుడ్డిబతుకులు మావి” అంటూ గిరిజనుల ఆవేదన
- దశాబ్దాలుగా చీకట్లోనే జీవనం... మౌలిక వసతుల కోసం ఎదురుచూపులు
- కరెంటు సరఫరా కల్పించాలంటూ ఏఈకి సర్పంచ్ వినతిపత్రం
- అధికారుల నిర్లక్ష్యంపై గిరిజన గ్రామాల ఆగ్రహం

బూర్గంపహాడ్, ఏప్రిల్ 7 (ప్రజా ప్రతిభ):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలంలోని సారపాక మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీరాంపురం పాయం ఎస్టీ కాలనీ, చింతకుంట గ్రామాల గిరిజనులు దశాబ్దాలుగా కరెంటు లేక చీకట్లోనే జీవనం సాగిస్తున్నారు. కనీస మౌలిక వసతులు లేకపోయినా ఆ గ్రామాల్లోనే భవిష్యత్తు ఉందని నమ్ముకుని జీవిస్తున్న వారికి ఇప్పటికీ విద్యుత్ వెలుగు అందలేదు.“కన్నులుండీ చూడలేని గుడ్డిబతుకులు మావి” అంటూ గిరిజనులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అందజేసినా సమస్య పరిష్కారం కాలేదని వాపోతున్నారు.గ్రామాలకు కరెంటు లైన్ వేయడానికి ప్రయత్నించినప్పటికీ ఫారెస్ట్ అధికారులు అడ్డుకుంటున్నారని, ఈ సమస్యను పరిష్కరించాలని ఐటిడిఎ పీవోకు కూడా వినతి పత్రం అందజేసినా ఫలితం లేకపోయిందని గ్రామస్తులు



చెబుతున్నారు.ఈ నేపథ్యంలో సారపాక మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోత్ కిషోర్ శివరామ్ నాయక్ స్వయంగా ముందుకు వచ్చి గిరిజనుల తరపున జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. అలాగే బూర్గంపహాడ్ విద్యుత్ శాఖ ఏఈకి కూడా సమస్యను వివరించి కరెంటు సరఫరా కల్పించాలని కోరారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ గ్రామాలకు విద్యుత్ సరఫరా కల్పించాలని శ్రీరాంపురం పాయం, చింతకుంట గ్రామాల గిరిజనులు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు.

# అశ్వారావుపేటలో జిల్లా కలెక్టర్ అంకిత్ ఆకస్మికతనిఖీలు

### గురుకులం పాఠశాల మరియు ప్రభుత్వ హాస్పిటల్ లో తనిఖీలు

### పిల్లలకు సరైన భోజనం పెట్టాలి

### మెనూ తప్పనిసరిగా పాటించాలి

### హాస్పిటల్లో ఓపిల పరిశీలన

### రోగులకు పెడుతున్న భోజనాన్ని నాణ్యతగా అందించాలని ఆదేశించిన

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్



ఇంటిగ్రేటెడ్ స్కూల్ స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ అంకిత్



గురుకులం లో విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ అంకిత్



**అశ్వారావుపేట, ఏప్రిల్ 07 (ప్రజా ప్రతిభ) :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మున్సిపాలిటీ కేంద్రంలో జిల్లా కలెక్టర్ అంకిత్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ హాస్పిటల్లో జరుగుతున్న ట్రీట్మెంట్ వివరాలు తెలుసుకున్నారు. ఓపీలను పరిశీలించారు. హాస్పిటల్లో రోగులకు పెడుతున్న భోజనాన్ని పరిశీలించి నాణ్యమైన భోజనాన్ని అందించాలని తెలిపారు. అలాగే స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద గల ఎంపీపీ ఎస్ పాఠశాలలో ఆహార నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులను కొన్ని ప్రశ్నలు వేసి వివరణ తీసుకున్నారు. పక్కనే ఉన్న గెస్ట్ హౌస్ సెంటర్ అంగన్వాడి కేంద్రాన్ని కూడా పరిశీలించారు. పిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలని వివరించారు. ఆహార నాణ్యతను పిల్లలని అడిగి తెలుసుకున్నారు. స్థానిక రింగ్ రోడ్డు సెంటర్లో గల గురుకులంలో తనిఖీలు మున్సిపాలిటీ పరిధిలోని ముస్లిం మైనార్టీ గురుకుల పాఠశాలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలు భాగంగా ఆహారం నాణ్యత గురించి ముందుగా పాఠశాల భోజన శాల మరియు స్ట్రాంగ్ రూములను సందర్శించారు. పాఠశాల నందు మెనూ పరిశీలించి, మెనూ ప్రకారమే అన్ని ఆహార పదార్థాలు ఉన్నాయని సంతృప్తిని వ్యక్తం చేశారు. తదుపరి స్ట్రాంగ్ రూమ్ నో పరిశీలించి గడువు చెల్లింపు తేదీలను పరిశీలించారు, మరియు సరుకుల నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తరగతి గదులు అన్నింటిని సందర్శించి విద్యార్థులతో మమేకమై విద్యా విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. ఆహార పదార్థాల రుచి మరియు నాణ్యతను గురించి పాఠశాల యందు సదుపాయాలను గురించి విద్యార్థులను ఆరా తీశారు. విద్యార్థులు అన్ని బాగున్నాయని చెప్పడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. మైనారిటీ గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంగీత తో పాఠశాలలో ఉన్న చిన్న చిన్న సమస్యలను దానికి కావాల్సిన సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో భోజనం నాణ్యత విద్యార్థులకు మంచిగా ఉండటంతో ప్రధానోపాధ్యాయురాలు సంగీత నిర్వహణ పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ తనిఖీలు స్థానిక మున్సిపల్ కమిషనర్ బి నాగరాజు మరియు తాసిల్దార్ డి కిషోర్, మండల విద్యాధికారి మరియు ఇతర మండలాధికారులు పాల్గొన్నారు. కమ్యూనిటీ హెల్త్ కేర్ సెంటర్ ను తనిఖీ అశ్వారావుపేట లోని కమ్యూనిటీ హెల్త్ కేర్ సెంటర్ ను నేడు జిల్లా కలెక్టర్ అంకిత్ పరిశీలించారు. మందుల ఎక్స్పైరీ డేట్ లను ప్రతి ఒక్కరూ పరిశీలించి రోగులకు అందించాలని తెలిపారు. అందుబాటులో ఉన్న ప్రతి వైద్యం ప్రజలకు అందించాలని ఆదేశించారు. హాస్పటల్లో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని, రోగులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని తెలిపారు. బాధ్యతారహితంగా పనిచేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ స్థల పరిశీలన స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ త్వరలో పనులు ప్రారంభం కానున్నాయి. ఈ యొక్క ఇంటిగ్రేటెడ్ స్కూల్ స్థలాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ పరిశీలించారు. ప్రభుత్వం నిర్మించనున్న యంగ్ ఇండియా ఇండికేటర్ పాఠశాల ఎంతో ప్రతిష్టాత్మకమైనదని వివరించారు. స్థలం విస్తీర్ణం, భౌగోళిక పరిస్థితులు, చేరువ మార్గాలు, మౌలిక వస్తులా లభ్యత వంటి అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల నిర్మాణానికి అవసరమైన అన్ని సదుపాయాలను కల్పించి పనులను త్వరితగతిన ప్రారంభించారని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట తాసిల్దార్ డి కిషోర్, ఎంపీడీవో పి అప్పారావు తదితర మండల అధికారులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన జీవన విధానాలను పాటించాలి

### సహస్ర ఫౌండేషన్ అధ్యక్షుడు చినుకని యువరాజు



చౌటుప్పల్ ఏప్రిల్ 7(ప్రజా ప్రతిభ) చౌటుప్పల్ మండలంలోని పంతంగి గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకుసహస్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకొని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సహస్ర ఫౌండేషన్ అధ్యక్షులు చినుకని యువరాజు పాల్గొని విద్యార్థులకు సమతుల్య ఆహారము క్రమబద్ధమైన వ్యాయామం,పుష్కలంగా నీరు త్రాగడం,మంచి నిద్ర,మానసిక ఆరోగ్యం,పరిశుభ్రత ముఖ్యమైన ఆరోగ్యకరమైన అలవాట్లు గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులు సమతుల్యమైన ఆహారాన్ని తాజా పండ్లు కూరగాయలు తృణ ధాన్యాలు ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలని సూచించారు. వారానికి కనీసం 150 నిమిషాల మోస్తారు వ్యాయామం చేయాలని తెలిపారు. ప్రతిరోజు 8 నుండి 10 గ్లాసుల నీరు తాగడం వల్ల శరీరం డిహైడ్రేషన్,కాకుండా ఉంటుందని అన్నారు. నాణ్యమైన నిద్ర శరీరక మానసిక ఆరోగ్యానికి దోహదపడుతుందని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించవల్ల ఇన్ఫెక్షన్లు నివారించవచ్చని అన్నారు. శరీరం ఒక దేవాలయం దాన్ని శుభ్రంగా ఆరోగ్యంగా ఉంచుకోవడం వల్ల మనం కనీస బాధ్యతనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వల్ల బాలరాజ్,ఐ శ్రీనివాస్,డి మంజుశ్రీ,ఏ గీతారాణి,కే సరిత,ఎస్ స్వప్న,వి దీపిక,ఏ మహేశ్వరి పాల్గొన్నారు....

## పుల్లెంల గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



**చండూరు, ఏప్రిల్ 07( ప్రజా ప్రతిభ):**

మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో చండూర్ మండలం పుల్లెంల గ్రామానికి చెందిన బొడ్డు సత్తయ్య 24,000/- బొడ్డు వెంకన్న 15,000/- లోక జయశ్రీ 60,000/- నీలకంఠం మారయ్య 27,000/- ముక్కముల రాజు 24,000/- పాలకూరి సైదులు 15,000/- ఎర్ర యాదగిరి 60000/- రూపాయల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముక్కముల వెంకన్న,ఉప సర్పంచ్ చెడుబుద్ధి ఉషయ్య, మాజీ ఎంపీటీసీ వడ్డగోని రాఘవేందర్,కాంగ్రెస్ మండల నాయకులు మందడి శంకర్ రెడ్డి, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు వడ్డగోని చంద్రశేఖర్ గౌడ్,ముక్కముల శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## చండూర్‌కు డిప్యూటీ తహసీల్దార్‌ని నియమించాలి : కాసాల



**చండూరు, ఏప్రిల్07( ప్రజా ప్రతిభ):**

గత మూడు నెలల కాలంగా చండూర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ పోస్టు ఖాళీ ఏర్పడిందని దీంతో మండల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి కాళీ ఏర్పడిన చండూరు మండలానికి నూతనంగా డిప్యూటీ తహసిల్దారుని నియమించాలని సమాచార హక్కు చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు కాసాల వెంకట్ రెడ్డి ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ పోస్టు ఎంతో కీలకమని ఇలాంటి కీలక పోస్టుని నెలల కొద్ది ఖాళీగా పెట్టడం సబబు కాదన్నారు. ఈ విషయమే త్వరలో జిల్లా కలెక్టర్ ను కలవనున్నట్లు ఆయన తెలిపారు.

## యాక్సిస్ బ్యాంక్,మేనేజర్ చెక్కు అందజేత




**చౌటుప్పల్,ఏప్రిల్ 7(ప్రజా ప్రతిభ)**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన హోంగార్డు సుర్వి వెంకటేశం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబానికి యాక్సిస్,బ్యాంకు ద్వారా మంజూరైన 34 లక్షల చెక్కునే మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ ఆకాంక్ష యాదవ్ వారి చేతుల మీదగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాక్సిస్ బ్యాంకు చౌటుప్పల్ బ్రాంచ్ మేనేజర్ టి శ్రీనివాస్,ఖమ్మం క్లస్టర్ కొల్ల గోపికృష్ణ మరియు ఇతర బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.ం

# అందరికీ ఆరోగ్యం నినాదానికి కట్టుబడి ఉండాలి

### ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్

**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 07 (ప్రజా ప్రతిభ)**






తిరుమలాయపాలెం మండల పరిధిలోని సుబ్లేడు గ్రామాల్లో ప్రజలందరికీ "అందరికీ ఆరోగ్యం" అనే నినాదానికి కట్టుబడి ఉండాలని ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ పేర్కొన్నారు. మంగళవారం సుబ్లేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజల ఆరోగ్యాన్ని పెంపొందించే దిశగా వైద్య సిబ్బంది నిరంతరం కృషి చేయాలని సూచించారు. కరోనా మహమ్మారి వంటి వైరస్ వ్యాధులను అరికట్టడంలో, డెంగ్యూ నివారణలో వైద్యాధికారులు, సిబ్బంది ముందంజలో నిలిచారని కొనియాడారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి. వసుంధర మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7న నిర్వహించే ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సుబ్లేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించామని తెలిపారు. గ్రామస్థాయిలో వైద్య సేవలు అందించడం, ఆరోగ్యంపై అవగాహన కల్పించడంలో ఆశా కార్యకర్తలు ఎల్లప్పుడూ ముందుంటారని అన్నారు. ఈ సందర్భంగా ఎస్సై కూచిపూడి జగదీష్ మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా డెంగ్యూ, వైరల్ జ్వరాలు వంటి వ్యాధులను నివారించవచ్చని సూచించారు. ప్రతి ఒక్కరూ ఉదయం నడక, వ్యాయామం అలవాటు చేసుకుని ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని పాటించాలని కోరారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు వ్యాయామం చేయాలని, సమతుల్య ఆహారం తీసుకోవాలని, ఒత్తిడిని తగ్గించుకోవాలని సూచించారు. అలా చేస్తే బీపీ, మధుమేహం, ఊబకాయం, గుండె జబ్బులు వంటి సమస్యలు రాకుండా ఉంటాయని తెలిపారు. ఆరోగ్యంపై నిర్లక్ష్యం వహించడం వల్లే ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. గ్రామాల్లో సేవలందిస్తున్న ఆశా కార్యకర్తల సేవలు ప్రశంసనీయమని పేర్కొంటూ, ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంగబత్తుల స్వాతి, సుమన్ రెడ్డి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గర్భిణీలు, వృద్ధులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీసీల ఆత్మ గౌరవ సమరం ప్రారంభం

### ఆంధ్రప్రదేశ్ లో ఆమరణ దీక్షకు తెలంగాణ నుంచిగర్జనాత్మక మద్దతు.

**చౌటుప్పల్,ఏప్రిల్ 7(ప్రజా ప్రతిభ)**





శతాబ్దాలుగా అన్యాయం,అణచివేత,అవమానాలతో జీవనం సాగిస్తున్న బీసీ సమాజం ఇంకా మౌనం వీడింది. దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన బీసీలు జనాభాలో సగం ఉన్నప్పటికీ,రావలసిన హక్కులు,అవకాశాలు,గౌరవం మాత్రం దక్కకపోవడం అత్యంత బాధాకరం. ప్రభుత్వాలు వరుసగా నిర్లక్ష్యం చూపుతూ బీసీల సహనాన్ని పరీక్షించడం వల్ల,రోజు పరిస్థితి పోరాటానికి దారితీసింది. ఈ నేపథ్యంలో బీసీల సింహం బోడేరామచంద్రం యాదవ్ వారు తీసుకున్న నిర్ణయం చరిత్రత్మకం,ప్రభుత్వం ముందుకు ఉంచిన న్యాయమైన డిమాండ్లపై ఎలాంటి స్పందన లేకపోవడంతో ఆయన ఏప్రిల్ 11వ తేదీ నుండి "బీసీ ధర్మదీక్ష"పేరుతో ఆమరణ నిరాహార దీక్షకు దిగుతున్నారు. ఇది ఒక వ్యక్తి పోరాటం కాదు,కోట్లాది బీసీల గుండెల్లో మండిపోతున్న ఆవేదనకు రూపం. ఇది హక్కుల కోసం,గౌరవం కోసం,,జరుగుతున్న ధర్మ యుద్ధం...

**దీక్షా స్థలం:పూలే,మండల్ భవనం**

బీసీవై పార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరి,ఆంధ్ర ప్రదేశ్

కొన్ని వారాల క్రితమే బీసీ సింహ గర్జన వేదికగా ప్రభుత్వం ముందు ఉంచిన ఐదు కీలక డిమాండ్లపై మార్చి 31 వరకు గడువు ఇచ్చినప్పటికీ ప్రభుత్వ నుండి ఎలాంటి స్పందన రాకపోవడం అత్యంతదురదృష్టకరం. మాట ఇచ్చి వెనుకకు తగ్గే నాయకుడు కాదు,రామచంద్ర యాదవ్ అందుకే ఇప్పుడు ఆయన ప్రత్యేక పోరాటానికి సిద్ధమయ్యారు. బీసీల హక్కుల సాధన కోసమే ఉంచిన ఐదు ప్రధాన డిమాండ్లు బీసీ సమాజ భవిష్యత్తును నిర్ణయించే అంశాలు..బీసీలపై జరుగుతున్న సామాజిక అన్యాయాలను అరికట్టేందుకు బీసీ రక్షణ చట్టం వెంటనే అమలు చేయాలి. రాజధాని అమరావతిలో బీసీలకు గౌరవప్రదమైన స్థానం కల్పిస్తూ 1000 ఎకరాల భూమి కేటాయించాలి. రాష్ట్రంలో శాస్త్రీయ పద్ధతిలో సమగ్ర కులగన నిర్వహించి,బీసీల అసలు జనాభా లెక్కలను వెలికి తేవాలి,జనాభా ప్రాతిపతకన విద్య,రాజకీయరంగంలో 44 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి. అలాగే నిర్వీరమైన బీసీ కార్పొరేషన్కు తక్షణమే నిధులు విడుదల చేసి బిసి యువత హక్కు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలి. ఈ డిమాండ్ కేవలం అభ్యర్థనలు కావు....ఇవిబీసిన హక్కులు,వారి ఆత్మ గౌరవానికి పునాది. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఈ డిమాండ్ అంగీకరించాలి. లేకపోతే ఈ ఉద్యమం రాష్ట్ర సరిహద్దులు దాటి దేశవ్యాప్తంగా అగ్ని కీలల వ్యాపించడం ఖాయం. బీసీల సహనాన్ని పరీక్షించడం పాలకులకు ప్రమాదకరం. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మేము కూడా ఈ పోరాటాన్ని మా పోరాటంగా భావిస్తున్నాం. ఇది కేవలం ఆంధ్రప్రదేశ్ సమస్య కాదు....దేశవ్యాప్తంగా ఉన్న బీసీల ఆత్మగౌరవానికి సంబంధించిన ఉద్యమం. అందువల్ల తెలంగాణ రాష్ట్రంలోని బీసీ సోదరులు, యువత,మేధ వులు,ప్రజా సంఘాలు,ఈ ధర్మదీక్షకు సంఘీభావం తెలపాలని,పిలుపునిస్తున్నాం. ఇండ్లల్లో కూర్చుంటే హక్కుల రావుపోరాడితే గౌరవం దక్కుతుందిఈఈ సమయం చారిత్రాత్మకమైనది. ప్రతి బీసీ వ్యక్తి పోరాటంలో భాగస్వామ్యం కావాలి. నాయకులు,యువత,రైతులు,కార్మికులు అందరూ ఐక్యతంగా ముందుకు రావాలి. ఈ ఉద్యమానికి విజయం చేయడం మనందరి బాధ్యతబీసీల ఐక్యమైతే.....రాజ్యాధికారం మనది..ఇది పోరాటం కాదు....ఇది బీసీల భవిష్యత్తు కోసం సమరం. ఇది దీక్ష కాదు....ఇది చరిత్ర సృష్టించే ఉద్యమం....తెలంగాణ బీసీ నాయకులందరూ ఈ దీక్ష శిబిరాన్ని వచ్చి ఐక్యతతో బీసీ సాధించడం మన లక్ష్యంగా భావిస్తూ ..చిలకల శ్రీనివాస్ యాదవ్(బీసీవై పార్టీ పి ఏ సి మెంబర్) తెలంగాణ)పిలుపునివ్వడం జరిగింది....

# ములకలపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

## - విద్యుత్ స్తంభాలు పడి ఇద్దరు వ్యక్తుల మృతి




**గుర్రంపోడు ఏప్రిల్ 7 ( ప్రజా ప్రతినిధి )**

గుర్రంపోడు మండలం ములకలపల్లి గ్రామ శివారులో మంగళవారం మధ్యాహ్నం జరిగిన ఒక ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు కూలీలు మరణించారు. విద్యుత్ స్తంభాలను తరలిస్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడటంతో ఈ దారుణం చోటుచేసుకుంది.మండలంలోని పోచంపల్లి నుండి కరెంట్ స్తంభాలను లోడ్ చేసుకున్న ట్రాక్టర్, కాల్వపల్లి వైపు వెళ్తుండగా ములకలపల్లి గ్రామ సమీపంలోకి రాగానే ఒక్కసారిగా అదుపుతప్పి పల్టీ కొట్టింది. ఈ సమయంలో ట్రాక్టర్‌పై కూర్చున్న కూలీల మీద లోడ్ లో ఉన్న బరువైన సిమెంట్ స్తంభాలు ఒక్కసారిగా పడ్డాయి.ఈ ప్రమాదంలో పోచంపల్లి గ్రామానికి చెందిన సత్యనారాయణ, సైదులు తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందారు. స్తంభాల బరువు కారణంగా వారు తప్పించుకునే అవకాశం లేకపోవడంతో ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం.ప్రమాద సమాచారం అందిన వెంటనే గుర్రంపోడు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక సమాచారం ప్రకారం ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి ట్రాక్టర్ అదుపుతప్పినట్లు తెలుస్తోంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, ఇండ్లు తక్షణమే ఇవ్వాలి

## - మాదిగ జేపీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇరిగి గురునాథం డిమాండ్.



**చండూరు, ఏప్రిల్07( ప్రజా ప్రతిభ):**

మునుగోడు నియోజకవర్గం వ్యాప్తంగా, మరియు చండూరు మున్సిపాలిటీ, చండూరు మండల పరిధిలో పనిచేస్తున్నట వంటి వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు, ఇండ్లును తక్షణమే ప్రభుత్వం మంజూరు చేయాలి అనీ చండూరు లోని స్థానిక విలేకరుల సమావేశంలో మాదిగ జేపిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇరిగి గురునాథం డిమాండ్ చేశారు. జీతభత్యం లేని విధులు నిర్వహిస్తూ ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా అహర్నిశలు కృషీ చేస్తున్న విలేకరుల పాత్ర సమాజంలో ఎంతో ఈ సమాజంలో ఎంతో ఘననీయమైనదనీ కొనియాడారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా విలేకరులకు ఇళ్ల స్థలాలు, ఇల్లు ఇస్తాము అన్న మాట నీటి మీది మూట లాగా మారిందన్నారు. జర్నలిజంలోకి ఎంతో ప్రీతితో, ఫ్యాషన్ తో వచ్చిన వారు కొందరైతే, మరి సమాజంలో విలేకరిగా బాధ్యతగా పనిచేస్తున్న వారికి వారి వారి సంస్థల నుండి జీతభత్యాలు కూడా ఏమీ లేకపోగా కనీసం ప్రభుత్వం నుండి ఏదో ఒక రకమైన సహాయం అందుతుందన్న ఆశతో ఎంతోమంది విలేకరుల ఆశలు ఒంటె పెదవికి నక్క ఆశపెట్టుకున్న చందంగా మారిందన్నారు. ఎంతో మంది జర్నలిస్టులు కుటుంబాలను పనంగా పెట్టి జర్నలిస్టు వృత్తి లోపల కోన సాగుతున్నారని, అటువంటి జర్నలిస్టుల కు ప్రభుత్వం నుండి ఏ రకమైన చేయుత లేక వారి పరిస్థితి దయనీయంగా, దీనంగా మారిందనీ వారిని తక్షణమే ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని, కనీసం వారికి నిలువ నీడ కోసం జర్నలిస్టుల కుటుంబాలకు భరోసగా కనీస నివాసం కోసం ఇండ్ల స్థలాలు ఇండ్లును తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## రగ్బి క్రీడాకారుడికి కేఎంపి హెల్పింగ్

# హాండ్స్ ఆధ్వర్యంలో 20 వేల ఆర్థిక సహాయం

**కొండమల్లేపల్లి ఏప్రిల్ 07 (ప్రజా ప్రతిభ)**

క్రీడలకు పేదరికం అడ్డుకారాదుజాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఆడి మంచి పేరు తెచ్చుకోవాలి మా ప్రోత్సాహం ఎల్లవేళలా ఉంటుంది కే ఎం పీ హెల్పింగ్ హాండ్స్ వెల్ఫేర్ సొసైటీ కొండమల్లేపల్లి క్రీడలలో ఎదగడానికి పేదరికం అడ్డుకారాదని కేఎంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు అన్నారు చింతకుంట్ల గ్రామపంచాయతీ పరిధిలోని డిఎం కుంట గ్రామానికి చెందిన అందుగుల శివలింగ స్వామి క్రీడాకారుడికి కేఎంపి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో మంగళవారం 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు చింతకుంట్ల గ్రామపంచాయతీ పరిధిలోని డిఎంకుంట గ్రామానికి చెందిన అందుగుల పెద్ద ముత్యాలు పెద్ద రమణ దంపతుల కుమారుడు శివలింగ స్వామి దేవరకొండ లోని బీసీ గురుకుల పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు రగ్బీ ఆటపై మక్కువతో ఎనిమిదవ తరగతి నుండే శిక్షణ ప్రారంభించాడు కోచ్ ల సహకారంతో అంచలంచలుగా ఎదుగుతూ జాతీయస్థాయిలో ఆడే వరకు ఎదిగాడు పలుమార్లు రాష్ట్రస్థాయిలో ఆడి పథకాలను సాధించాడు ఈ నెల 20న బీహార్లో జరిగే జాతీయ పోటీలో పాల్గొనాల్సి ఉంది ఆర్థిక సహాయం కోసం కేఎంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులను కోరగా సభ్యుల సహకారంతో 20 వేల ఆర్థిక సహాయం చేశారు ఈ సందర్భంగా వారు క్రీడా విద్యార్థి శివకు పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఏరుకొండ రాము కూన భానుచందర్ విప్పలపల్లి జితేందర్ యాదవ్ దండు రవికుమార్ అలుగుబెల్లి నాగార్జున రెడ్డి పి సైదులు అందుగుల



వెంకటేష్ గ్యార యాదగిరి బొడ్డుపల్లి మల్లికార్జున్ అందుగుల పరమేష్ ఎండి లతీఫ్ పొగాకు మల్లేష్ యాదవ్ భోనగిరి వెంకటేష్ మలికంటి ఆంజనేయులు భూతరాజు అంజన్ కుమార్ మహేందర్ సత్యం రాజేందర్ విటల్ తదితరులు పాల్గొన్నారు

# ఫీజులు వసూళ్లు చేయాలని హైకోర్టు చెప్పడం బాధాకరం

## ఫీజులు వసూళ్లు చేయాలని హైకోర్టు చెప్పడం బాధాకరం

## బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్

**మిర్యాలగూడ ప్రతినిధి ఏప్రిల్ 07(ప్రజా ప్రతిభ)**

తెలంగాణ రాష్ట్రంలో పేద విద్యార్థులు అందరూ ప్రభుత్వం ఇచ్చే ఫీజు రియంబర్స్మెంట్ పై ఆధారపడి చదువుకుంటున్న సందర్భంలో హై కోర్టు పేద విద్యార్థుల ఫీజులు నేరుగా వారే చెల్లించుకోవాలని తీర్పు ఇవ్వడం బాధాకరం అని విద్యార్థులకు వివరిస్తున్న బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ప్రభుత్వ అందించే ఫీజు రియంబర్స్మెంట్ ,స్కాలర్షిప్ ల పై ఆధారపడి విద్యని అభ్యసిస్తున్న సందర్భంలో ప్రభుత్వం విద్యార్థులకు 6,500 కోట్ల రూపాయల బకాయిలు చెల్లించకుండా విద్యార్థులను మానసిక శోభకు గురి చేస్తున్నారు కళాశాల యాజమాన్యాలు ప్రభుత్వ నుంచి అందే ఫీజు రియంబర్స్మెంట్స్ ,స్కాలర్షిప్ అందకపోవడంతో విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు తెలంగాణ రాష్ట్రంలో పేద విద్యార్థులు చదువుకునే స్వేచ్ఛ పరిస్థితి లేకుండా పోయింది బడుగు బలహీన వర్గాలను అడుగడుగునా అణచివేస్తున్న సందర్భం ప్రజలందరూ గమనిస్తున్నారని ఆయన అన్నారు త్వరలోనే తిరుగుబాటు మొదలవుతుందని ఆయన హెచ్చరించారు .గతంలో బీసీలకు 42% రిజర్వేషన్లు కూడా దక్కకుండా కోర్టు అడ్డుపడింది ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ రాత్రికి రాత్రి తీసుకొచ్చారు కనీసం అగ్రవర్ణాలలో ఎంత మంది పేదలు ఉన్నారో లెక్కలు చేయకుండా రిజర్వేషన్ అమలు చేస్తున్నారు ఈ రిజర్వేషన్లని కోర్టు ఎందుకు అంటుకోవడం లేదు.నేడు మా విద్యార్థులు చదువుకునే చదువు కు ప్రభుత్వం నుంచి వచ్చే ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వకుండా విద్యార్థులు చెల్లించుకోవాలని కోర్టు తీర్పు ఇవ్వడం ఎంతవరకు న్యాయం అని ఆయన అన్నారు తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలుగా పుట్టడమే మేము చేసిన పాపమా ఇంత అన్యాయం జరుగుతున్న కూడా ప్రతిపక్షాలు కూడా ఎందుకు స్పందించడం లేదని హెచ్చరించారు కేవలం పార్టీలకు బీసీల ఓట్లే కావాలి తప్ప వారి భవిష్యత్తుకు బాటలు వేసే విషయంలో ఎందుకు ప్రతిపక్షాలు ముందుకు రావడంలేదని ఆయన హెచ్చరించారు. బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరిగేది ఎక్కడ అంటూ ప్రజలందరూ మరో తిరుగుబాటుకు సిద్ధమవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్క నాగేశ్వరరావు, బీసీ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి గంగాధర్, బీసీ, ఎస్సీ, ఎస్టి సంఘం నాయకులు పట్టేటి రమేష్, బీసీ యువజన సంఘం పట్టణ నాయకులు ఉదయ్, రాజు తదితరులు పాల్గొన్నారు



# కన్నెబోయిన విజయ మృతి బాధాకరం

## సీ పి ఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

## మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్




**నడిగూడెం,ఏప్రిల్ 07(ప్రజా ప్రతిభ):**

మండల పరిధిలోని రత్నవరం గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు సైదయ్య సతీమణి, ఐద్వా నాయకురాలు కన్నెబోయిన విజయ గుండెపోటుతోమృతిచెందడం బాధాకరమని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గొల్ల మల్లయ్య యాదవ్ అన్నారు. మంగళవారం రోజు వారి మృతదేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, బుర్రిశ్రీరాములు ,మేదరమెట్ల వెంకటేశ్వరరావు ముత్యాలు, భద్రయ్య,రైతు సంఘం సీనియర్ నాయకులు ఏనుగుల వీరాంజనేయులు, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పోలంపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు వీర బాబు, గ్రామ సర్పంచ్ దాట్ల నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ విజయవర్ధన్ రెడ్డి, కాసాని శీను తదితరులు నివాళు లర్పించారు.అనంతరం ఇదే గ్రామానికి చెందిన రామిని భుజంగ్ రెడ్డి ఇటీవల మృతిచెందడంతో వారి చిత్రపటానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తదితరులు సంతాపం తెలిపారు.

## మండల కేంద్రంలో మెగా

# హెల్త్,కంటి శస్త్ర చికిత్స శిబిరం

**నడిగూడెం, ఏప్రియల్ 07 (ప్రజా ప్రతిభ):**



మండల కేంద్రంలో ఈ నెల 11వ తేదీన మెగా హెల్త్ క్యాంపును నిర్వహిస్తున్నామని క్యాంపును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నడిగూడెం సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు.స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ కోదాడ మరియు యశోద హాస్పిటల్ మలక్ పేట ఆధ్వర్యంలో గ్రామపంచా యతీ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న మెగా హెల్త్, కంటి క్యాంపు ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ హెల్త్ క్యాంపులో అన్నీ విభాగాలకు చెందిన వైద్యులు అందు బాటులో ఉంటారని,పరీక్షలు బీపీ,షుగర్, ఈసీజీ,2డి ఏకో,కంటి పరీక్షలు నిర్వహించి,క్యాటరక్ట్ ఉన్నవారికి గుర్తించి సర్జరీ కావాల్సిన వారికి సూర్యాపేట లయన్స్ హాస్పిటల్ కు బస్సు లో అదే రోజూ తీసుకెళ్లి ఆపరేషన్ చేస్తారని తెలిపారు. ఈ క్యాంపులో సుమారు 4వేల రూపాయల విలువ గల పరీక్షలను ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. పరీక్షలు చేయించుకునే వారు తమ పేర్లను ముందుగా గ్రామపంచాయతీలో నమోదు చేసుకోవాలని సర్పంచ్ కోరారు.

# ఎస్సీ హాస్టల్‌కు నూతన భవనం మంజూరు

## సర్పంచ్ దున్నా శ్రీనివాస్



**నడిగూడెం, ఏప్రిల్ 07 (ప్రజా ప్రతిభ):**

మండల కేంద్రంలో ఎస్సీ హాస్టల్ నూతనభవనానికి ప్రభుత్వ నిధులు మంజూరు చేసిందని సర్పంచ్ దున్న శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం రోజు హాస్టల్ నూతన భవన నిర్మాణానికి స్థల పరిశీలన చేశారు. ఎన్నో ఏళ్లుగా అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న ఎస్సీ బాలుర హాస్టల్ కు పక్కా భవనము మంజూరు కావడంతో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హాస్టల్ భవన నిర్మాణం కొరకు స్థలాన్ని కేటాయించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారంతో గ్రామంలోని ప్రభుత్వ కార్యాలయాలకు అవసరమైన చోట పక్కాభవనాలు నిర్మించేందుకు కృషి చేస్తామని తెలిపారు.వారి వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, జిపిఓ కోటయ్య, నాగవరపు రాము తదితరులు ఉన్నారు.

## నిరుపేద కుటుంబాలకు

# నిత్యవసర సరుకుల పంపిణీ

**రాయికల్, ఏప్రిల్ 07 (ప్రజా ప్రతిభ)**



రాయికల్ పట్టణానికి చెందిన కడకుంట్ల జగదీశ్వర్ శ్వేతల వివాహ వార్షికోత్సవం సందర్భంగా చింతలూరు గ్రామంలో గల రెండు నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా జగదీశ్వర్ మాట్లాడుతూ వేడుకల పేరా డబ్బులు వృధా చేసే బదులు అర్హులైన పేదలకి చేతనైనంత సహాయం అందించాలని సూచించారు నాయకులు భానోత్ రామేష్ మాట్లాడుతూ పేదల పట్ల మానవత్వంతో స్పందిస్తూ గత అనేక సంవత్సరాలుగా కడకుంట్ల జగదీశ్వర్ శ్వేత దంపతులు చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయం అని సాటి మనిషికి సహాయం చేయాలనుకునే మంచి గుణం ఉండడం హర్షనీయమన్నారు.ఈ కార్యక్రమంలో మోహన్ రావు, సుధాకర్, కల్లెం శ్రీనివాస్ చింతకుంట సాయికుమార్, వాసరి రవి, ఇమ్మడి విజయ్ కుమార్, యాచమనేని కిరణ్ బాబు, పడాల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన వ్యక్తులే బలమైన సమాజానికి పునాది: డాక్టర్ రాజేష్


## ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ




పెన్ పహాడ్, ఏప్రిల్ 07(ప్రజా ప్రతిభ):

ఆరోగ్యవంతమైన వ్యక్తులే బలమైన సమాజానికి పునాది అని ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ రాజేష్ అన్నారు.మంగళవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల వైద్యాధికారి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ ప్రజలకు వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం ప్రాముఖ్యత, వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నియమిత వైద్య పరీక్షల అవసరం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి తాడూరి వెంకన్న, సూపర్వైజర్లు పూలమ్మ, వెంకయ్య, ఎమ్మెల్ హెచ్ పి లు, ఎం పి హెచ్ ఎ(యం), ఎం పి హెచ్ ఎ (ఎఫ్)లు, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాతృత్వ దినోత్సవం



మెదక్ జిల్లా బ్యూరో ఎప్రిల్ 7(ప్రజా ప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య )

మెదక్ కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఏప్రిల్ 8న రక్షిత మాతృత్వ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు, వర్క్ షాప్ లో సురక్షిత ప్రసవాలపై అవగాహన కల్పించే కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్యాధికారి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ వైద్య నిపుణులు, అంగన్వాడీలూ, ఏఎన్ఎంలు, తల్లులు, పాల్గొంటున్నారని ప్రజలందరూ పాల్గొనాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఘనంగా వరల్డ్ హెల్త్ డే.అంతకుముందు చేగుంట పిహెచ్సి, ధర్మారం పి హెచ్ సి లలో వరల్డ్ హెల్త్ డే సందర్భంగా హెల్త్ క్యాంపు నిర్వహించి గ్రామస్థులతో మాట్లాడారు. పీహెచ్సీ సేవలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం కాపాడుకోవాలని అనర్ధాలకు దారి తీయకుండా జాగ్రత్త పడాలని వివరించారు.

# ప్రశాంతంగా పదవతరగతి పరీక్షలు

## నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలి.

## రోగులకు సరైన వైద్యం అందాలి.

## భూ భారతి,ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్లో ఉండొద్దు.

## జిల్లా అదనపు కలెక్టర్ నగేష్.






మెదక్ జిల్లా బ్యూరో ఎప్రిల్ 5(ప్రజా ప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య )

మెదక్ జిల్లా అదనపు. కలెక్టర్, మెంచు నగేష్ రామాయంపేట మండలంలో,నిజాంపేట మండలంలో విస్తృతంగా పర్యటించారు.రామాయంపేట ప్రభుత్వ పాఠశాలలో, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షలను పరిశీలించారు. పరీక్షలు ప్రశాంతంగా జరగాలని, విద్యార్థులకు ఏలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.రామాయంపేట ఎంఎల్ఎస్ పాయింట్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. నాణ్యమైన బియ్యం పంపిణీ చేయాలన్నారు. స్టాక్ వివరాలను అడిగితెలుసుకున్నారు. నిజాంపేట్ పిహెచ్సి నీ పరిశీలించి రోగులకు మంచి వైద్యం అందాలన్నారు. రోగులకు ఉచితంగా పరీక్షలు అందించాలని వైద్యులకు సూచనలు అందించారు.నిజాంపేట తహసిల్దార్ కార్యాలయన్నీ తనిఖీ చేశారు భూ భారతి దరఖాస్తులను, ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్లో ఉండొద్దు అన్నారు.భూ సర్వే ,ఇసుక సమస్యలను అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పంతంగి గ్రామానికి బస్సును పూన: ప్రారంభించాలి

చౌటుప్పల్,ఏప్రిల్07(ప్రజా ప్రతిభ)

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామానికి చెందిన దిల్సుఖ్నగర్ నుండి 555ను గల బస్సు సర్వీస్ ని కొనసాగించడం జరుగుతుంది.ఇట్టి బస్సు వలన గ్రామంలో ఉన్న ప్రజలు ఉపాధి ఉద్యోగరీత్యా హైదరాబాదుకు వివిధ గ్రామాలకు వెళ్లడం గ్రామంలో ఉన్న విద్య అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు మరియు రైతులకు వ్యాపారస్తులకు ఉపయోగకరంగా ఉన్నది.ఆ కారణంగా ఈ బస్సును నిలిపివేయడం వల్ల గ్రామ ప్రజలకు తన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కావున ప్రజలు బస్సు సౌకర్యం బస్సు ను పున:ప్రారంభించాలి. ఆర్టీసీ రీజినల్ మరియు మేనేజర్ నల్లగొండ జిల్లా ఆర్ఎం వివరణ555బస్సు అది సిటీ బస్సు మన డిపోకు సంబంధించినది కాదు.అయినప్పటికీ ప్రజా రవాణా సౌకర్యం మా యొక్క ముఖ్య లక్ష్యం కాబట్టి సాధ్యాసధ్యాలను పరిశీలించి వారికి బస్సు ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు సుముఖతవ్యక్తపరిచారు.

ఉప సర్పంచ్ సదానందం వార్డు సభ్యులు సప్పిడి లింగారెడ్డి,గుండె పురం ప్రతిభ నరేష్ గాడిదల శ్వేత,ప్రవీణ్ బండ శేఖర్ బొమ్మగాని,రాజశేఖర్,బాతరాజు వెంకటేష్ తదితరులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది....



# సురేష్ రావు సల్లంగుండాలి... మండల కాంగ్రెస్ శ్రేణులు

## ఘనంగా సురేష్ రావు జన్మదిన వేడుకలు

పెన్ పహాడ్, ఏప్రిల్ 07 (ప్రజా ప్రతిభ):

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు జన్మదిన వేడుకలు మంగళవారం మండలంలో అట్టహాసంగా నిర్వహించబడ్డాయి. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ వగ్గు రవి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. అనంతరం బస్టాండ్ సెంటర్లో భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. డీజే బీట్లకు కార్యకర్తలు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ గ్రామంలోని ప్రధాన సురేష్ అన్న జిందాబాద్... సురేష్ అన్న నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలతో మండల కేంద్రం మార్మోగింది. ఈ సందర్భంగా సర్పంచ్ వగ్గు రవి, కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రజలతో మమేకమై సేవలందిస్తున్న సురేష్ రావు నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండి, నిండు నూరేళ్లు ఇలాంటి పుట్టినరోజులు జరుపుకోవాలని, మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని కోరుకుంటున్నాం. ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుంది" అని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు చనగాని రాంబాబు, ఎస్కే సైదులు, ఉప సర్పంచ్ గుండెబోయిన జానయ్య, వార్డ్ సభ్యులు నిమ్మల బోయిన సౌజన్య మల్లేష్, కొండ సైదమ్మ సుధాకర్, మాజీ ఉపసర్పంచ్ వగ్గు సైదులు, ఎస్.కే. నజీర్, ఒగ్గు బిక్షం, మున్నా కొమ్ములయ్య, పేరూరి వెంకటేష్, గుండెబోయిన మల్లేష్, జంజిరాల గోపి తదితరులు పాల్గొన్నారు.





# ప్రతి గర్భిణి స్త్రీ ఆరోగ్యానికి కృషి చేస్తా

## ఆరోగ్య లక్ష్మి కమిటీ ఎన్నిక

## చైర్ పర్సన్ గా మామిడి విజయలక్ష్మి వెంకట్

పెన్ పహాడ్, ఏప్రిల్ 07 (ప్రజా ప్రతిభ):

గ్రామంలోని ప్రతి గర్భిణి స్త్రీల, బాలింతల, చిన్నపిల్లల ఆరోగ్యానికి కృషి చేస్తా అని ఆరోగ్యలక్ష్మి చైర్ పర్సన్ మామిడి విజయలక్ష్మి వెంకట్ అన్నారు.

మండల పరిధిలోని అనంతారం అంగన్వాడి కేంద్రం -3 లో అంగన్వాడి స్థాయి పర్యవేక్షణ సహాయ కమిటీ (ఏ ఎల్ ఎం ఎస్ సి)ని మంగళవారం స్థానిక సర్పంచ్ మామిడి శోభ శ్రీనివాస్, అంగన్వాడి సూపర్వైజర్ స్వప్న ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో కమిటీ చైర్ పర్సన్ గా మామిడి విజయలక్ష్మి వెంకట్ ఏకగ్రీవంగా ఎన్నిక కాగా కమిటీ సభ్యులుగా మామిడి శ్రావణి, గర్నె శిరీష,గార్లపాటి మమత, మామిడి అక్కమ్మ, సబిత, విజయ్ కుమార్, సిరి నందిత ఆరాధ్య, బక్కారెడ్డి రాణి, కమిటి కన్వీనర్ గా అంగన్వాడి టీచర్ బి.వసంత ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంగన్వాడి సేవలను గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం గ్రామ సర్పంచ్ శోభ శ్రీనివాస్, నూతన చైర్ పర్సన్ విజయలక్ష్మి వెంకట్ లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ షేక్ జానిమియా, మామిడి వెంకట్, గ్రామ



పెద్దలు మామిడి శ్రీనివాస్, లబ్ధిదారులు భీంపంగి మంజుల, స్వప్న, పద్మ, నాగమ్మ, తదితరులు పాల్గొన్నారు...

# పక్కగా ముఖ నిర్ధారణ పక్రియ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లా బ్యూరో ఎప్రిల్ 7(ప్రజా ప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య )

జిల్లాలో ప్రభుత్వ పెన్షన్లు పొందుతున్న వారిని పక్కాగా ఫేషియల్ ముఖ నిర్ధారణ ప్రక్రియ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మెదక్ పట్టణం ఫేషియల్ ముఖ నిర్ధారణ ప్రక్రియలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైందని, ఈ పైలెట్ ప్రాజెక్టులో భాగంగా ప్రభుత్వ పెన్షన్లు పొందుతున్న వారి నుండి ఫేషియల్ నిర్ధారణ ప్రక్రియను యాప్ ద్వారా చేస్తామన్నారు. ఈ ప్రక్రియ ఈరోజు ,రేపు మెదక్ పట్టణంలోని 7, 20, 21 ,22 వార్డుల్లో కొనసాగుతుందన్నారు. వార్డ్ ఆఫీసర్లు, మెప్మా సిబ్బంది నాలుగు బృందాలుగా ప్రక్రియలు చేపడుతుందన్నారు. నిర్ధారణ ప్రక్రియ పూర్తయిన అనంతరం ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని తెలిపారు. మరణించిన వారిని పెన్షన్ పథకం నుండి తొలగించడానికి, పెన్షన్ పొందుతున్న వారిని నిర్ధారించడానికి ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ శ్రీనివాసరావు, సర్ప్ డైరెక్టర్ సోషల్ సెక్యూరిటీ గోపాల్, ప్రాజెక్టు మేనేజర్ గోవర్ధన్ టి. జి ఆన్లైన్, కృష్ణంరాజు, మృనాల్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





https://prajaprathibha.com
RNI: APTEL 2013/54721
ప్రజా ప్రతిభ
తెలంగాణ జిల్లాలు
telanganaDistricts



# ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించాలి

**ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకలు.**

**స్వయంగా వైద్య పరీక్షలు చేయించుకున్న కలెక్టర్.**

**-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.**





మెదక్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 7(ప్రజా ప్రతిభ )

మంగళవారం ,ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా హవేలీఘనాపూర్ మండలంలోని సర్దన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పలు ఆరోగ్య పరీక్షలు చేసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. "తొగెథెర్ ఫర్ హెల్త్ -- స్టాండ్విత సైన్స్ అనే థీమ్‌ను ప్రస్తావిస్తూ, ప్రజలు శాస్త్రీయ దృక్పథంతో ఆరోగ్య పరిరక్షణకు కట్టుబడి ఉండాలని సూచించారు. ఆరోగ్యం అనేది కేవలం వ్యాధుల లేమి మాత్రమే కాకుండా శారీరక, మానసిక, సామాజిక సంక్షేమం కలగలిపిన సమగ్ర స్థితి అని తెలిపారు.ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో సమతుల ఆహారం తీసుకోవడం, నియమిత వ్యాయామం చేయడం, పరిశుభ్రత పాటించడం వంటి అలవాట్లను తప్పనిసరిగా అలవరచుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్ వినియోగాన్ని తగ్గించి, మిల్లెట్ ఆహారం, పండ్లు, కూరగాయలు అధికంగా తీసుకోవాలని పేర్కొన్నారు.అలాగే మానసిక ఆరోగ్యాన్ని కూడా సమానంగా పరిగణించాల్సిన అవసరం ఉందని, ఒత్తిడి, ఆందోళనలను తగ్గించుకోవడానికి యోగా, ధ్యానం వంటి పద్ధతులను అనుసరించాలని తెలిపారు.సీజనల్ వ్యాధులు, జీవనశైలి సంబంధిత వ్యాధులు పెరుగుతున్న నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రులను సంప్రదించాలని, ఆరోగ్య పరీక్షలను నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు.ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలు, ఆరోగ్య పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి కుటుంబం ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ,స్థానిక సర్పంచ్ ,పిహెచ్సి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మలను కలిసిన
# జేఏసీ నాయకులు.. మున్సిపల్ పాలకవర్గం

**- వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో మంత్రి తుమ్మలను కలిసి డంప్ యార్డ్ విరమించు కోవాలని వినతి.**

**- డంప్ యార్డ్ తరలింపు నకు కృషి చేయాలని కోరిన నాయకులు.**

**- ఇప్పటికే ప్రణవ్ ద్వారా తన దృష్టికి వచ్చిందని వెల్లడి.**

**- సానుకూలంగాస్పందించిన జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల.**

**- మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని, కౌన్సిలర్లు.**

**- కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు.**





హుజురాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 07, ప్రజా ప్రతిభ:

వెస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ ద్వారా హుజురాబాద్ ప్రాంతం తీవ్రంగా నష్టపోతుందని, ప్రజల ఆరోగ్యమే కాకుండా సారవంతమైన నేల కలిగిన హుజూరాబాద్, సిర్సపల్లి ప్రాంతం కాలుష్య కోరల్లో చిక్కుకుంటదని హుజురాబాద్ డంప్ యార్డ్ జేఏసీ నాయకులు, హుజూరాబాద్ మున్సిపల్ పాలకవర్గం అన్నారు. మంగళవారం రోజు సెక్రటేరియట్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చాంబర్ లో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో జేఏసీనాయకులు, పాలకవర్గం, మున్సిపల్ పరిధిలోని నాయకులతో మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి వినతి పత్రం అందజేశారు. ఈ విషయమై ఇప్పటికేమున్సిపల్ పాలకవర్గం ఈ డంప్ యార్డు ను వ్యతిరేకిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశారని ఆ విషయాన్ని మంత్రికి వివరించారు. వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ వేరే చోటుకు తరలించాలని, ఈ ప్రాంత భవిష్యత్ దృష్టిలో ఉంచుకొని సానుకూల ప్రకటన చేయాలని జేఏసి నాయకులు కోరగా సానుకూలంగా స్పందించిన మంత్రి ఇప్పటికే ఈ విషయం పై ప్రణవ్ నా దృష్టికి తీసుకువచ్చాడని తప్పకుండా ముఖ్యమంత్రితో మాట్లాడి కృషిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని, కౌన్సిలర్లు, జేఏసీ నాయకులు, కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు,మున్సిపల్ పరిధి నాయకులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిబాపూలే 200వ కరపత్రం ఆవిష్కరణ

**మహాత్మ జ్యోతిబాపూలే కమిటీ ఆధ్వర్యంలో పూలే జయంఉత్సవం.**

**పూలే కమిటీ అధ్యక్షులు చల్లూరు రఘుచారి, ప్రధాన కార్యదర్శి చిలుక మారి శ్రీనివాస్.**

**గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, తాళ్లపల్లి రమేష్ గౌడ్, సందేల వెంకన్న.**

హుజురాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 07, ప్రజా ప్రతిభ:




మహాత్మ జ్యోతిబాపూలే కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చల్లూరు రఘు చారి, చిలుక మారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జ్యోతిబాపూలే 200వ జయంతి ఉత్సవ సందర్భంగా హుజరాబాద్ పట్టణంలోని మున్సిపాలిటీ ఆవరణలో కరపత్రాన్ని కమిటీ సభ్యులు ఆవిష్కరించినారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, తాళ్లపల్లి రమేష్ గౌడ్, సందేల వెంకన్న మాట్లాడుతూ మనువాదులైన అగ్రకులానికి చెందిన బ్రాహ్మణులను ఎదుర్కొని మానవతావాదం నిర్మించుట కొరకు తన జీవితాన్ని దార బోసిన గొప్ప వ్యక్తి మహాత్మ జ్యోతిబా పూలే అని కొని యాడినారు. అదే విధంగా సమాజంలోని బలహీనవర్గాల తో పాటు స్త్రీలకు కూడా విద్య అవసరమని వారి అభివృద్ధి కొరకు పాటుపడిన ఆ మహా నీయుని 200 వ జయంతి ఉత్సవాన్ని ఏప్రిల్ 11, 2026 రోజున పూలే కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపు కుంటున్న సందర్భంగా ప్రజా ప్రతినిధులు అధికారులు అన్ని వర్గాల ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని జయంతి ఉత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కమిటీ అధ్యక్షులు ఆడెపు సురేందర్, జగ్జీవన్ రామ్ కమిటీ అధ్యక్షులు మట్టెల ప్రకాష్, పూలే కమిటీ మాజీ అధ్యక్షులు ఇప్పలపల్లి చంద్రశేఖర్, ఆలేటి రవీందర్, ఉప్పు శ్రీనివాస్, ఇప్పకాయల సాగర్, మారేపల్లి శ్రీనివాస్, రుద్రారపు రామచంద్రం, తాళ్లపల్లి అమరేందర్, తునికి సమ్మయ్య, గోస్కుల మధుకర్, తునికి వసంత్, ఎర్ర శ్రీధర్, వడ్లాల ప్రభాకర్, మావునూరి ప్రవీణ్, కొలిపాక క్రాంతి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి
## నివాళులు అర్పించి 24 గంటల దీక్ష

**డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా ప్రజా పోరాటం ఉధృతి.**

**నిరాహార దీక్షలోహుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి.**









హుజురాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 07, ప్రజా ప్రతిభ:

హుజురాబాద్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటుకువ్యతిరేకంగా కొనసాగుతున్న ప్రజా ఉద్యమం మరింత ఉధృతమైంది. మంగళవారం రోజు నిర్వహించిన 24 గంటల నిరాహార దీక్షలో భాగంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అమరవీరులను స్మరించుకుని నిరాహార దీక్షలో కూర్చున్నారు. ప్రజల ఆరోగ్యం, భవిష్యత్తు, పర్యావరణ పరిరక్షణ కోసం చేపట్టిన ఈ నిరసనకు విశేష స్పందన లభించింది. పెద్ద ఎత్తున మహిళలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి దీక్షలో పాల్గొన్నారు. వివిధ గ్రామాల నుంచి భారీగా తరలివచ్చిన ప్రజలు, యువత, మహిళలు దీక్షా స్థలాన్ని నింపివేసిఉద్యమానికి తమ సంపూర్ణ మద్దతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ వినోద్ కుమార్, జేఏసీ కమిటీ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల ప్రజల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం పడటమే కాకుండా భూగర్భ జలాలు కలుషితమయ్యే ప్రమాదం ఉందని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల అభిప్రాయాలను పట్టించుకోకుండా డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం ప్రజలపై అన్యాయం అని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలో పడేసే ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. అవసరమైతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి ప్రజల తరపున చివరి వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రజల ఐక్యతతో ఈ ఉద్యమం విజయవంతం అవుతుందని, ప్రభుత్వం వెంటనే స్పందించి డంపింగ్ యార్డ్ ఏర్పాటు నిర్ణయాన్ని రద్దు చేయాలని జేఏసీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## 54వ డివిజన్‌లో ఇందిరమ్మ ఇంటికి భూమి
## పూజ చేసిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్



రామగుండం ఏప్రిల్ 07 (ప్రజా ప్రతిభ)





గోదావరిఖని జవహర్ నగర్ లోని 54వ డివిజన్‌లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని 54వ డివిజన్ కార్పోరేటర్ ఎండీ ముస్తఫా ఆధ్వర్యంలో నిర్వహించగా, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్, మేయర్ మహంకాళి స్వామి , డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య వాళ్లతో కలిసి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ నిర్వహించి ముగ్గు పోశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను నెరవేర్చేందుకు కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇళ్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఎంతో మంది పేదల జీవితాల్లో వెలుగు నింపుతున్నామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పలువురు కార్పోరేటర్లు, స్థానిక ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.

# పరిగి రైతుల కోసం వెళ్తే అరెస్ట్ చేస్తారా.?

### మహాత్మ జ్యోతిబాపూలే బాలికల రెసిడెన్షియల్

## విద్యాలయంలో ఆకస్మిక తనిఖీ: జిల్లా కలెక్టర్





**వేములవాడ, ప్రతినిధి ఏప్రిల్ 07 (ప్రజా ప్రతిభ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాలయాల్లో ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ గరీమ అగర్వాల్ సూచించారు. వేములవాడ పట్టణంలోని మహాత్మ జ్యోతి బాపూలే బాలికల రెసిడెన్షియల్ విద్యాలయంలో కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాలయ ఆవరణ తరగతి గదులు, కిచెన్ లో ఆహార పదార్థాలను పరిశీలించారు. మేను చార్ట్ పరిశీలించి ఏఏ వంటకాలు సిద్ధం చేస్తున్నారో తనకి చేశారు. ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తమ కుటుంబంలో పిల్లలకు ఆహార పదార్థాలు ఎలా సిద్ధం చేస్తారో, అలాగే ఇక్కడ కూడా విద్యార్థుల కోసం అలా చేయాలని ఆదేశించారు. అనంతరం 9వ తరగతి విద్యార్థులతో కలెక్టర్ గరీమ అగర్వాల్ మాట్లాడారు. అన్ని పరీక్షలకు సంబంధించిన టైం టేబుల్ సిద్ధం చేసుకోవాలని ఏ రోజు ఏ సబ్జెక్టు చదవాలో ముందే రాసుకోవాలని దానికి అనుగుణంగా అన్ని సబ్జెక్టులు చదవడం రాయడం పూర్తి చేయాలని తెలిపారు. రైటింగ్ కూడా సాధన చేయాలని వార్షిక పరీక్షల సమయానికి అనుగుణంగా ఇప్పుడు అదే సమయంలో అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాసే సాధన చేయాలని పేర్కొన్నారు. ఇప్పటి మార్కులు మీరు తర్వాత చదివే ఉన్నత తరగతులకు ఎంతో కీలకమని స్పష్టం చేశారు. విద్యార్థులందరూ రానున్న పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఏ నేపథ్యం నుంచి వచ్చిన ఇప్పుడు ఇష్టపడి సాధన చేయడం అన్ని సబ్జెక్టుల్లో రాణించడంతో వారి భవిష్యత్తు బాగుంటుందని స్పష్టం చేశారు. ప్రతి విద్యార్థి వివిధ ఉద్యోగాలు ,వృత్తుల్లో స్థిరపడాలని ఉన్నత స్థానాల్లో నిలవాలని కలెక్టర్ గారు ఆకాంక్షించారు.

### నిజాయితీ చాటుకున్న సోడా వ్యాపారి:1.18 లక్షల

## బంగారు బ్రెస్ లెట్ యజమానికి అందచేత..





**వేములవాడ, ప్రతినిధి ఏప్రిల్ 07 (ప్రజా ప్రతిభ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ క్షేత్రంలో సోడా వ్యాపారి తన నిజాయితీని చాటుకుని అందరి ప్రశంసలు అందుకున్నారు. వివరాల్లోకి వెళ్తే వరంగల్ జిల్లా నర్సంపేట కు చెందిన రంపిస ప్రణయ్ అనే భక్తుడు మంగళవారం శ్రీ భీమేశ్వర స్వామిని దర్శించుకొని బయటకు వస్తుండగా ఆయన చేతికి ఉన్న బంగారు బ్రేస్ లేట్ ఆలయం ముందు జారీ పడిపోయింది అక్కడ పేలాలు అమ్ముకునే ఇద్దరు వ్యక్తులు ఆ బ్రెష్ లేట్ తమదేనని వాదనకు దిగగా అక్కడే గత 10 సంవత్సరాలుగా సోడా వ్యాపారం నిర్వహిస్తున్న కొంపల్లి రమేష్ అప్రమత్తమయ్యారు .వారి వద్ద నుండి ఆ బ్రేస్ లేట్ ను తీసుకొని వెంటనే ఆలయ భద్రత సిబ్బందికి ఎస్పిఎఫ్ సిబ్బందికి సమాచారం అందించారు. హెడ్ కానిస్టేబుల్ మరియు హోంగార్డులు ఈ విషయాన్ని ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం బాధితుడు నుంచి వివరాలు సేకరించి రసీదులు పరిశీలించిన అధికారులు అతని దేనని నిర్ధారించుకున్నారు. ఆలయ ఈవో ఎస్ అంజన రెడ్డి చేతుల మీదుగా సదరు భక్తుడికి బంగారు ఆభరణాన్ని అందజేశారు .సుమారు 8.130 గ్రాముల బరువున్న ఈ బ్రేస్ లేట్ విలువ సుమారు రూపాయలు 1.18 లక్షలు ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. డబ్బుకు ఆశపడకుండా నిజాయితీగా వ్యవహరించిన వ్యాపారి రమేష్ ను ఈవో ప్రత్యేకంగా అభినందించారు. ఆయనకు స్వామివారి శేష వస్త్రం, లడ్డు, ప్రసాదం అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సమయస్ఫూర్తితో వ్యవహరించిన ఎస్పీఎఫ్ సిబ్బందిని, హోంగార్డులను మరియు ఆలయ సిబ్బందిని ఈవో అభినందించారు.

## రాష్ట్ర స్థాయి ఉత్తమ
## ఈఎన్ టి..ఉత్తమ పైలట్ అవార్డు

**రవీంద్ర భారతిలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అవార్డుల గ్రహీతగా హుజురాబాద్ వాసులు.**

**హైదరాబాద్ కలెక్టర్ చేతుల మీదుగా రాష్ట్ర ఉత్తమ ఈఎన్ టి, పైలట్ అవార్డులు.**

**రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఈఎన్ టిగా రొంటాల సురేష్ కుమార్, ఉత్తమ పైలట్ గా సుంకరి అశోక్ రెడ్డి.**




**హుజురాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 07, ప్రజా ప్రతిభ:**

ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భాన్నిపురస్కరించుకుని మంగళవారం రోజు రవీంద్ర భారతిలో తెలంగాణప్రభుత్వం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ రూరల్ 108 కు గాను రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఈఎన్ టి గా రొంటాల సురేష్ కుమార్, ఉత్తమ పైలట్ గా సుంకరి అశోక్ రెడ్డి లకు తెలంగాణ రాష్ట్ర డిప్యూటి సియంఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహ అలాగే ప్రిన్సిపాల్ సెక్రటరీ క్రిస్టియానో మేడం హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ సంగీత మేడం, హైదరాబాద్ కలెక్టర్ చేతుల మీదుగా రాష్ట్ర ఉత్తమ ఈఎన్ టి అలాగే పైలట్ అవార్డులను అందుకోవడం జరిగినది.

## హరీష్ రావు అరెస్టును తీవ్రంగా ఖండించిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి.






**హుజురాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 07, ప్రజా ప్రతిభ:**

పరిగి రైతుల సమస్యలను తెలుసుకుని వారికి మద్దతు తెలిపేందుకు బయలుదేరిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావుని పోలీసులు అరెస్ట్ చేయడాన్ని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. రైతుల సమస్యలను వినడానికి వెళ్తున్న హరీష్ రావుని బిఆర్ఎస్ పార్టీ నాయకులను అడ్డుకోవడం ప్రజాస్వామ్యాన్ని అవమానపరచడమేనని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అన్నారు. రైతుల పక్షాన నిలబడే నాయకులను అరెస్ట్ చేయడం ప్రభుత్వ అసహానానికి నిదర్శనమని మండిపడ్డారు. రైతులు కష్టాల్లో ఉన్న సమయంలో వారికి అండగా నిలబడాల్సిన ప్రభుత్వం, సమస్యలను లేవనెత్తే నాయకులను అరెస్ట్ చేయడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. ప్రజల సమస్యలను వినిపించే హక్కును కూడాహరించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిగి రైతులకు న్యాయం జరిగే వరకు తమ బిఆర్ఎస్ పార్టీ పోరాటం ఉంటుందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు.

# తిప్పాపూర్ గోశాలలో రైతులకు ఆలయ కోడెల పంపిణీ





**వేములవాడ, ప్రతినిధి ఏప్రిల్ 07 (ప్రజా ప్రతిభ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా లోని వేములవాడ రాజన్న కోడెల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్ తో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, దేవాలయ కోడెలను రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాజన్న కోడెలను రైతులకు ఉచితంగా పంపిణీ చేస్తున్న కార్యక్రమం.. దేశంలో ఎక్కడ లేదని అన్నారు.వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి వారి సన్నిధిలో స్వామివారికి కోడే ముక్కు చెల్లించే సాంస్కృతి ఉన్నందున అనేకమంది భక్తులు తమ కోరిన కోర్కెలు నెరవేరిన తర్వాత స్వామివారికి కోడెలను సమర్పిస్తారు. రైతులు తీసుకొని వారి వ్యవసాయ కార్యకలాపాలలో ఉపయోగిస్తారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రైతులకు ఉచిత కోడలు పంపిణీ చేస్తున్నాం అని తెలిపారు. జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ, పశుసంవర్ధక శాఖ, దేవాదాయ శాఖ, అధికారుల సమన్వయంతో రైతులకు కోడెలను పంపిణీ చేస్తున్నమని అన్నారు. రైతుల నుండి ఆన్లైన్ ద్వారా దరఖాస్తు స్వీకరించి పంపిణీ ప్రక్రియ చేపడుతున్నాం మరియు రాజన్న ప్రసాదంగా స్వీకరించిన కోడెలను రైతులు వ్యవసాయ పనులకు ఉపయోగిస్తూ వాటిని సంరక్షించే బాధ్యత చేపట్టాలి, రైతులు తీసుకున్న కోడలను అధికారులు అప్పుడప్పుడు తనఖి చేసి వాటి ఆరోగ్య వివరాలు తెలుసుకుంటున్నారు అని తెలిపారు. రైతులు ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కోడెల సంరక్షణలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టితో గోశాలలో షెడ్డు నిర్మాణం, సిసి వంటి వసతులను ఏర్పాటు చేస్తున్నాం అని అన్నారు. త్వరలోనే నలభై ఎకరాలలో అధునాతన గోశాల నిర్మాణం చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఆర్డీవో ,ఎంఆర్ఓ మరియు ఇతర శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు, రైతులు పాల్గొన్నారు.

## 100 రోజుల పనుల వద్ద కూలీలను
# స్వయంగా కలిసిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్

**ఉపాధి కూలీలను కలిసిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ దంపతులు**







**రామగుండం ఏప్రిల్ 07 (ప్రజా ప్రతిభ)**

రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సతీమణి మనాలి ఠాగూర్ మరోసారి తమ సామాజిక బాధ్యతను చాటుకున్నారు ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సేవా సమితి ఆధ్వర్యంలో అంతర్గం మండలం పెద్దంపేట గ్రామంలో కొనసాగుతున్న 100 రోజుల పనుల వద్ద కూలీలను స్వయంగా కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఎండాకాలంలో అధిక ఉష్ణోగ్రతల మధ్య కష్టపడి పని చేస్తున్న కూలీలకు ఉపశమనం కలిగించే ఉద్దేశంతో సేవా సమితి తరపున టోపీలు గ్లూకోజ్ నీటిని పంపిణీ చేశారు. కూలీల ఆరోగ్యం, శ్రేయస్సు తమకు ముఖ్యమని, అవసరమైన ప్రతి సహాయాన్ని అందించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని తెలిపారు ఈ సేవా కార్యక్రమంపై కూలీలు ఆనందం వ్యక్తం చేస్తూ, అవసరమైన సమయంలో అండగా నిలిచిన ఎమ్మెల్యే దంపతులు కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

# నేరాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు సీపీ అంబర్ కిషోర్ ఝా

## పెండింగ్ కేసులపై సమగ్ర సమీక్ష - వేగవంతమైన దర్యాప్తుకు ఆదేశాలు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆధ్వర్యంలో

రామగుండం ఏప్రిల్ 07 (ప్రజా ప్రతిభ)

గోదావరిఖని రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ అధికారుల నేర సమీక్షా సమావేశం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సమావేశంలో పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టులు, దర్యాప్తులో ఉన్న కేసులు,వారెంట్ల అమలు,పోలీస్ సిబ్బంది పనితీరును సమగ్రంగా సమీక్షించారు. ఇప్పటివరకు నమోదైన కేసులు, పెండింగ్‌లో ఉన్న పాత కేసులపై సీపీ ప్రత్యేకంగా దృష్టి సారించారు. దర్యాప్తులో జాప్యానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధితులకు న్యాయం త్వరితగతిన అందేలా న్యాయాధికారుల తో సమన్వయం పాటించాలని సూచించారు.దొంగతనాల నివారణ మరియు కేసుల ఛేదనపై సమీక్షిస్తూ, నేరస్తులను పట్టుకోవడంలో ఆధునిక సాంకేతికతను వినియోగించాలని ఆదేశించారు.రికవరీ శాతం పెంచి బాధితులకు వారి సొత్తును తిరిగి అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. చోరీలకు పాల్పడే వ్యక్తులపై హిస్టరీ షీట్లు తెరవాలని తెలిపారు. చోరీలు జరిగే ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని,ప్రజల భాగస్వామ్యంతో గ్రామాలు,కాలనీలు, వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు చేపట్టాలని సూచించారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన కెమెరాల పనితీరును స్టేషన్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించి సంబంధిత శాఖలతో సమన్వయం పాటిస్తూ నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక అరైవ్-అలైవ్ కార్యక్రమం ద్వారా ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో అవగాహన పెంచాలని పేర్కొన్నారు. మహిళలు, చిన్నారులు వృద్ధుల భద్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించి,వారి ఫిర్యాదులపై తక్షణ స్పందన ఇవ్వాలని ఆదేశించారు. పెట్రోలింగ్ బ్లూ కోల్ట్స్ వాహనాలతో పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు,జూదం మరియు ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి, అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్,జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, సీఐలు, ఇన్స్పెక్టర్లు,ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు




# బ్రహ్మోత్సవాలను విజయవంతం

## విజయవంతం చేసిన అన్ని శాఖల అధికారులకు కృతజ్ఞతలు.

## ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు.

హుజురాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 07, ప్రజా ప్రతిభ:

శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాల సందర్భంగా దాదాపు 13 రోజుల కార్యక్రమంలోభాగంగా ప్రజలకు భక్తులకు సహకరించినటువంటి జమ్మికుంట కాటన్ మిల్లర్స్, పారాబోయిల్డ్ రైస్ మిల్లర్స్, రా రైస్ మిల్లర్స్ అన్నదాన కార్యక్రమం, అన్ని శాఖల అధికారులకు జిల్లా యంత్రాంగానికి, పోలీస్ శాఖ, ఆర్ అండ్ బి, ఆరోగ్యశాఖ, ఆర్టీసీ యాజమాన్యం, రెవెన్యూ శాఖ 108, మున్సిపాలిటీ అధికారులు, పారిశుద్ధ కార్మికులు, 18గ్రామాల గ్రామపంచాయతీ సిబ్బంది, దేవస్థానం అధికారులు, అర్చకులు, సిబ్బంది, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులందరికి కృతజ్ఞతలు అలాగే ఎలాంటిఅవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక దృష్టి సారించినపోలీస్ వారికి వారి కుటుంబానికి ఆ సీతారామచంద్ర స్వామిదేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా మా పాలకవర్గం తరఫున కోరుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు, ధర్మకర్తలు గోలి కిరణ్, గోడిశాల పరమేష్, కారింగుల రాజేందర్, సింగిరెడ్డి గోపాల్, కురిమిండ్ల చిరంజీవి, ఎడ్ల కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రోడ్ ప్రమాదంలో ఆటో డ్రైవర్ మృతి

## డిగ్రీ కళాశాల రాజీవ్ రహదారి పై ప్రమాదం.

రామగుండం ఏప్రిల్ 07 (ప్రజా ప్రతిభ)

గోదావరిఖని నగర శివారులోని డిగ్రీ కళాశాల రాజీవ్ రహదారి పై మంగళ వారం తెల్లవారుజామున ఆటో ని కార్ ఢీకొట్టడంతో ఆటో డ్రైవర్ ఎండి ఇస్మాయిల్ (40) రోడ్ పై డివైడర్ ను ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు 1 టౌన్ పోలీస్ ల కథనం ప్రకారం మంగళవారం తెల్లవారు జామున రామగుండం ముబారక్ నగర్ కు చెందిన ఎండి.ఇస్మాయిల్ తన ఆటో లో ఎన్టీపీసీ నుంచి గోదావరిఖని బస్టాండ్ వైపు బిజిలీ రాధ అనే ప్రభుత్వ ఉపాధ్యాయురాలి తో వస్తున్న క్రమంలో కళ్యాణ్ నగర్ కు చెందిన బొంకూరి పవన్ కుమార్ హైదరాబాద్ కు తన మిత్రులైన చిరంజీవి ,రాజేష్ తో స్విఫ్ట్ డిసైర్ కార్ లో వెళ్లి వస్తూ .డిగ్రీ కళాశాల ఎదురుగుండా వెళ్తున్న ఆటో ను వెనకవైపు నుంచి వచ్చి ఢీకొట్టాడు.దీంతో ఆటో,కారు రెండు రహదారి పై బోల్తా పడ్డాయి.దీంతో ఆటో నడుపుతున్న ఇస్మాయిల్ ఎగిరి కిందపడి తన తల రోడ్ పక్కన గల డివైడర్ కు తాకింది.దీంతో తీవ్ర రక్త గాయాలతో ఇస్మాయిల్ అక్కడికక్కడ మృతి చెందగా,ఆటో లో ప్రయాణిస్తున్న బిజిలి రాధ అనే ప్రభుత్వ ఉద్యోగిరాలికి తలకు గాయాలు కాగా మెరుగైన చికిత్స నిమిత్తం కరీంనగర్ కు తరలించారు.కార్ లో ప్రయాణిస్తున్న పవన్ కుమార్ చిరంజీవి రాజేష్ లకు స్వల్ప గాయాల తో బయట పడ్డారు.మృతి చెందిన ఇస్మాయిల్ కు భార్య ,ఇద్దరు కూతుర్లు ఉండగా ..మృతిని సోదరుడు ఎండీ.ఇబ్రహీం ఇచ్చిన పిర్యాదు మేరకు 1 టౌన్ సీఐ ఇంద్రసేన రెడ్డి పవన్ కుమార్ పై కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు



# గ్రామ భద్రతకు సీసీ కెమెరాలే కవచం

## ఎస్పీ డా. శబరీష్ ఐపీఎస్.

## గూడూరు పోలీస్ స్టేషన్‌పై ఆకస్మిక తనిఖీ, పోనుగోడు గ్రామ సందర్శన .

మహబూబాబాద్ ఏప్రిల్ 7 (ప్రజా ప్రతిభ)

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్, మంగళవారం గూడూరు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి సమగ్ర తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలు స్టేషన్ గదులు రికార్డుల నిర్వహణ పని విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు.స్టేషన్‌లో సిబ్బంది సంఖ్య, వారి విధుల నిర్వహణ, కేసుల దర్యాప్తు పురోగతి గురించి గూడూరు గిరిధర్ ను ఎస్సైని అడిగి వివరాలు తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు గ్రామపంచాయతీల వివరాలు అక్కడ అమలు చేస్తున్న భద్రతా చర్యలపై సమగ్రంగా చర్చించారు.అనంతరం ఎస్పీ ఎంపిక చేసిన గ్రామపంచాయతీ అయిన పోనుగోడు గ్రామాన్ని సందర్శించి గ్రామంలో హెల్మెట్ వినియోగం అమలు, సీసీ కెమెరాల ఏర్పాటు మరియు పర్యవేక్షణ విధానాన్ని పరిశీలించారు.గ్రామస్థులు తీసుకున్న నిర్ణయాలతో హెల్మెట్ వినియోగం కచ్చితంగా అమలవుతున్న తీరు, గ్రామమంతా సీసీ కెమెరాల కవరేజీలో ఉండడం చూసి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ గమాట్లాడుతూ, గ్రామ భద్రతలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని, ప్రతి గ్రామం సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్ వినియోగం తప్పనిసరిగా పాటించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ప్రజలు పోలీస్ శాఖ కలిసి పనిచేస్తే గ్రామాలను నేర రహితంగా,సురక్షితంగా మార్చుకోవచ్చని ఎస్పీ తెలిపారు.



# బాలికల భద్రతే దేశానికి బలమైన కవచం

## ఆరోగ్యమే మహాభాగ్యం-అల్లు అర్జున్ ఫాన్స్.

## సర్వైకల్ క్యాన్సర్ నివారణపై అల్లు అర్జున్ అభిమానుల అవగాహన డ్రైవ్.

## అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ రేగుల లితిష్.



మహబూబాబాద్ ఏప్రిల్ 7( ప్రజా ప్రతిభ)

తెలంగాణలో అల్లు అర్జున్ అభిమానులు మరోసారి సామాజిక బాధ్యతను చాటుకున్నారు.మహిళల ఆరోగ్యం, ముఖ్యంగా గర్భాశయ సర్వైకల్ క్యాన్సర్ నివారణపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.బాలికల ఆరోగ్యం -- దేశానికి రక్షణ అనే సందేశంతో తెలంగాణ రాష్ట్ర అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హెచ్ పి వి వ్యాక్సిన్‌పై అవగాహన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా రూపొందించిన పోస్టర్‌ను మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు నివాసం హైదరాబాద్ లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ 9 నుండి 14 సంవత్సరాల లోపు బాలికలకు హెచ్ పి వి వ్యాక్సిన్ వేయించడం ద్వారా భవిష్యత్తులో వచ్చే గర్భాశయ సర్వైకల్ క్యాన్సర్ ను సమర్థవంతంగా నివారించవచ్చని తెలిపారు.సమాజానికి ఉపయోగపడే ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అభినందనీయమని కొనియాడారు.ఇలాంటి మంచి నిర్ణయం తీసుకున్న అల్లు అర్జున్ ని వారి ఫ్యాన్స్ అసోసియేషన్ ను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ రేగుల లితిష్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ పీజే మహబూబాబాద్ టౌన్ అధ్యక్షులు రమేష్ ఉపాధ్యక్షులు హుస్సేన్ జనరల్ సెక్రటరీలు రాంప్రసాద్ భరత్, హేమంత్ లింగ సాయి ప్రేమ్ ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సింగ్ కాలేజ్ విద్యార్థులకు హెచ్ఐవి ఎయిడ్స్ అండ్ డ్రగ్ అబ్యూస్ అనే అంశంపై అవగాహన

## వ్యాసరచన పోటీలు

## ముఖ్య అతిథిగా డాక్టర్ అర్జున్.




మహబూబాబాద్ ఏప్రిల్ 7 (ప్రజా ప్రతిభ)

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మంగళవారం మహబూబాబాద్ నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు లకు హెచ్ఐవి ఎయిడ్స్ అండ్ డ్రగ్ అబ్యూస్ అనే అంశంపై అవగాహన కార్యక్రమం వ్యాసారచన పోటీ నిర్వహించగా. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా డాక్టర్ అర్జున్ మాట్లాడుతూ వైద్య విద్యలో అడుగుపెడుతున్న అందరూ అంకితభావంతో పనిచేయాలని తెలియజేశారు.ప్రిన్సిపాల్ లీలమాట్లాడుతూ వైద్య వృత్తి అతి ఉత్తమమైనదని అని కొనియాడారు. జిల్లా సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డే బోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజాన్ని దేశాన్ని ఉన్నతంగా సేవ చేయడానికి వైద్య వృత్తి మంచి అవకాశము ఉత్తమ మైనది అని తెలియ జేశారు.ఈ సమావేశంలో ఐసిటిసి కౌన్సిలర్ కుసుమ రమేష్ వైస్ ప్రిన్సిపాల్ శైలజ టీచింగ్ స్టాఫ్ శిరీష శిభా రాజిరెడ్డి పాల్గొన్నారుద

# మొక్కజొన్న రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

## ఎంఎల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు డిమాండ్.

మహబూబాబాద్ ఏప్రిల్ 7 (ప్రజా ప్రతిభ)



తెలంగాణ రాష్ట్రంలో మొక్కజొన్న సాగు చేసిన రైతులు కనీస మద్దతు ధర లేక, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనిఎంఎల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించేందుకు వారి సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు ఆయన మంగళవారం మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ ను సందర్శించారు.కలెక్టర్‌తో భేటీ -- తక్షణ చర్యలకు వినతి.మార్కెట్ సందర్శన అనంతరం ఎంఎల్సీ రవీందర్ రావు జిల్లా కలెక్టర్ ను కలిసి రైతుల కష్టాన్ని వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాలి.మద్దతు ధర లభించేలా చూసి, అన్నదాతలను ఆర్థిక సంక్షోభం నుండి గట్టెక్కించాలి.ప్రభుత్వ తీరుపై ధ్వజంఅనంతరం మీడియాతో మాట్లాడుతూ, ప్రస్తుత ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని గాలికి వదిలేసారని విమర్శించారు.తెలంగాణ ప్రజలను ముఖ్యంగా వెన్నెముక లాంటి రైతును ఈ ప్రభుత్వం విస్మరిస్తోంది.ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకోలేక రైతులు మార్కెట్లలో పడిగాపులు కాస్తుంటే ప్రభుత్వానికి పట్టదా? అని ఆయన దుయ్యబట్టారు.

ప్రధాన డిమాండ్..రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా మొండివైఖరి వీడి, తక్షణమే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ప్రతి గింజనూ మద్దతు ధరతో కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని మీడియా సాక్షిగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న , బానోత్ రవి , సీనియర్ బిఆర్ఎస్ లీడర్, జేరిపోతుల వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కామారం సబ్ సెంటర్ రాష్ట్రస్థాయి అవార్డు ప్రధానం

## ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రిన్సిపల్ సెక్రెటరీక్రిస్టినా చొంగ్తే

మహబూబాబాద్ ఏప్రిల్ 7 (ప్రజా ప్రతిభ)

రాష్ట్ర వ్యాప్తంగా ఉత్తమ సేవలందించినందుకు కోమట్ల గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కామారం సబ్ సెంటర్‌కు ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ,ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా చొంగ్తే చేతుల మీదుగా రాష్ట్ర స్థాయి అవార్డు ప్రదానం చేయబడింది.ఈ అవార్డు, గర్భిణీ స్త్రీల ముందస్తు నమోదు నాలుగు తప్పనిసరి ఏ ఎంసీ పరీక్షలు పూర్తి రోగనిరోధక టీకాలు కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంలో కామారం సబ్ సెంటర్ చూపిన విశిష్ట ప్రతిభకు గుర్తింపుగళి లభించింది.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవి రాథోడ్ ,మహబూబాబాద్ కామారం సబ్ సెంటర్ సిబ్బందిని అభినందించి, వారి కృషి ఇతర ఆరోగ్య కేంద్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలలో తల్లి-శిశు ఆరోగ్య సేవలను మెరుగుపరచడంలో సిబ్బంది నిబద్ధత ప్రశంసనీయమని తెలిపారు.ఈ విజయానికి కృషి చేసిన ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు సంబంధిత సిబ్బందికి ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవలను కొనసాగిస్తూ ప్రజల ఆరోగ్యానికి మరింతగా తోడ్పడాలని ఆకాంక్షించారు.



# కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా నియమితులైన మధుకర్ రెడ్డి సన్మానం




బయ్యారం,ప్రజా ప్రతిభ,ఏప్రిల్ 7.

బయ్యారం మండలం లక్ష్మీ నర్సింహపురం గ్రామానికి చెందిన సోసైటీ మాజీ చైర్మన్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు మూల మధుకర్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా ఇటీవల నియమించారు.మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచుల ఆధ్వర్యంలో మధుకర్ రెడ్డినీ శాలువాతో ఘనంగా సన్మానించి మిఠాయిలు తినిపించి శు భాకాంక్షలు తెలియజేశారు.ఇటీవల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు అధ్యక్షతన పీసీసీ పర్యవేక్షణ పూర్తిస్థాయిలో జిల్లా కమిటీని నియమించారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు భూక్య ప్రవీణ్ నాయక్,సరస్వతి రాందాస్ నాయక్,లింగ్యా నాయక్,పార్వతి,పనుగోత్ వెంకన్న, సేవాలాల్,బాలకృష్ణ,రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జలసాధన కమిటీ సభ్యుల అక్రమ అరెస్టులను ఖండించండి

-ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి వెంకటేశ్వర్లు.



బయ్యారం,ప్రజా ప్రతిభ,ఏప్రిల్ 7.

ఏజెన్సీలో అక్రమ భూ అక్రమణాలను. సర్వే పనులను తక్షణమే నిలిపివేయాలి. మున్నేరు జలదోపిడికి వ్యతిరేకంగా జీ.వో నెంబర్ 98 కు వ్యతిరేకంగా పోరాడుతున్న గార్ల మండలం మున్నేరు జలసాధన కమిటీ సభ్యులను మంగళవారం ఉదయం తెల్లవారుజామున నాలుగు గంటలకు ఇళ్ల దగ్గర ఉన్న జలసాధన కమిటీ నాయకులను రైతులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని బయ్యారం మండలానికి చెందిన అఖిలభారత రైతుకూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు తీవ్రంగా ఖండించారు.అరెస్టు చేసిన నాయకులను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.వందల మంది పోలీసులను కాపలా పెట్టి గార్ల ఏజెన్సీ మండలంలో గిరిజనుల గిరిజనేతరుల భూములను అక్రమంగా దురాక్రమణ చేసుకొని ఇక్కడి భూములకు నీళ్లు ఇవ్వకుండా భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయకుండా అన్యాయంగా నీటిని దోపిడీ చేసుకుపోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం శతవిధాల ప్రయత్నాలు కొనసాగిస్తూ అక్రమ అరెస్టులకు పాల్పడుతుందని విమర్శించారు.ఈ ప్రాంత ప్రజలు తమ భూములను కోల్పోవడమే గాక ఈ ప్రాంతంలో భూగర్భ జలాలు అడుగంటిపోయి గార్ల ఏజెన్సీ మండలం ఎడారిలా మార్చేందుకు కష్టపడుతున్నారని విమర్శించారు.ఇప్పటికైనా ప్రభుత్వం వాటికి స్వస్తి పలికి ఈ ప్రాంత భూములకు సాగునీరు అందించే చర్యలు తక్షణమే చేపట్టి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# బాధిత కుటుంబానికి సర్పంచ్ వర్స దీపప్రకాష్ దొర ఆర్థిక చేయూత

బయ్యారం,ప్రజా ప్రతిభ,ఏప్రిల్ 7.



బయ్యారం మండలంలోని నామాలపాడు పంచాయతీ పరిధిలో రావికుంట గ్రామానికి చెందిన సూరబోయిన రాంబాబు తండ్రి ముత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచేందగా వారి కుటుంబాన్ని సర్పంచ్ వర్స దీపప్రకాష్ దొర పరామర్శించి మనోధైర్యం కల్పించి వారి కుటుంబానికి 50కేజీల బియ్యం, రూ.2వేలు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో సూరబోయిన రాంబాబు,వార్డు సభ్యులు గొగ్గల రామకృష్ణ, సమ్మయ్య,తుర్సం యర్రయ్య,పాయం వెంకన్న,బాలకృష్ణ,షేక్ పాషా,బిసు ఉపేందర్,సాయి,దబ్బా అంజి, రియాజ్,వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

## అధ్యక్షులు మచ్చ సురేష్

తొర్రూర్, రూరల్, ఏప్రిల్ 07, (ప్రజా ప్రతిభ):



మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ కమిటీ అధ్యక్షులు చలువాది సత్యనారాయణ మరియు వారి కమిటీ ఆధ్వర్యంలో వేసవికాలం ప్రారంభమైన సందర్భంగా తొర్రూరు ప్రధాన కూడలి బస్టాండు వద్ద చలివేంద్రాన్ని శ్రీ ప్రొద్దుటూరి గౌరీ శంకర్ చేతులమీదుగా మరియు చాంబర్ ఆఫ్ కామర్స్ తొర్రూరు అధ్యక్షులు శ్రీ మచ్చ సురేష్ ప్రారంభించడం జరిగింది తొర్రూర్ చుట్టుపక్కల గ్రామాల నుండి వారి పనుల కొరకు తొర్రూరు మండల కేంద్రానికి వచ్చి వల్లే ప్రజల వేసవి కాల దాహార్తి తీర్చే విధంగా ఏప్రిల్ మే జూన్ నెలలలో ప్రతిరోజు మజ్జిగ మరియు చల్లని మినరల్ వాటర్ అందజేయడం జరుగుతుంది తొర్రూరు మండల ఆర్యవైశ్యులందరి సహకారంతో ఈ కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగుతుంది.

# ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ చేరాలి

## కలెక్టర్ స్నేహ శబరీష్

మహబూబాబాద్ ఏప్రిల్ 7 (ప్రజా ప్రతిభ)


ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేలా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్ సూచించారు.టీ ప్రైడ్, తెలంగాణ ఐపాస్ వంటి పథకాల ద్వారా ఎస్సీ, ఎస్టీ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి, ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చేయాలని తెలిపారు.మహబూబాబాద్ లోమంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా స్థాయి పరిశ్రమల పెట్టుబడుల ప్రమోషన్ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఐపాస్ చట్టం, టీ ప్రైడ్ పథకాల అమలుపై సమీక్ష నిర్వహించారు.కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో టి జి ఐ పి ఏ ఎస్ ఎస్ చట్టం కింద వివిధ శాఖల నుండి అనుమతులు పొందేందుకు 30 యూనిట్లు ?36.90 కోట్ల పెట్టుబడితో దరఖాస్తు చేసుకున్నాయని తెలిపారు. అందులో 64 అనుమతులు ఇప్పటికే మంజూరు చేసినట్లు చెప్పారు.టీ ప్రైడ్ పథకం ద్వారా 2025 నవంబర్ 1 నుండి 2026 ఏప్రిల్ 7 వరకు కాలంలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు వాహనాల మంజూరు చేపట్టినట్లు తెలిపారు.ఇందులో ఎస్టీ వర్గానికి 42 యూనిట్లకు ?1,34,18,564 సబ్సిడీ, ఎస్సీ వర్గానికి 1 యూనిట్‌కు ?1,36,500 సబ్సిడీ మంజూరు చేసినట్లు చెప్పారు.అలాగే మొత్తం 43 పరిశ్రమలకు పెట్టుబడి రాయితీలకు కమిటీ అనుమతి మంజూరు చేసినట్లు తెలిపారు.ప్రభుత్వం నుండి ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనారిటీ అన్ని వర్గాల యువత కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని,అట్టి అవకాశాలను యువతీ యువకులు వినియోగించుకుని ఆర్థికంగా ఎదగాలని ఆమె సూచించారు, అందుకోసం సంబంధిత విభాగాల సిబ్బంది ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని తెలిపారు,ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీమన్నారాయణ రెడ్డి, విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ విజయేందర్ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ అధికారులు దేశీ రామ్ నాయక్, శ్రీనివాస్ రావు, కాలుష్య నియంత్రణ మండలి ఇంజనీర్, ఫ్యాక్టరీస్ శాఖ, కమర్షియల్ టాక్స్ శాఖ, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సాయి చరణ్, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ ప్రతినిధులు, టౌన్ ప్లానింగ్ అధికారి తారక్ సాయి, సిబ్బంది ముకేష్ తదితరులు పాల్గొన్నారు.



# హత్య చేసిన రౌడీ షీటర్‌కు జీవిత ఖైదు

మహబూబాబాద్ ఏప్రిల్ 7 (ప్రజా ప్రతిభ)

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన దారుణ హత్య కేసులో నిందితుడైన రౌడీ షీటర్ అంగోత్ హరీష్‌కు కోర్టు జీవిత ఖైదు విధిస్తూ కీలక తీర్పు వెలువరించింది.2020 సంవత్సరం ఆగస్టు నెల 23వ తేదీ అర్ధరాత్రి సమయంలో, కేసముద్రం మండలం గిర్నీతండాకు చెందిన అంగోత్ హరీష్ (30) అనే వ్యక్తి ప్రజలను భయపెట్టడం ద్వారా రౌడీగా ఎదగాలనే ఉద్దేశంతో,అనంతపురం జిల్లాకు చెందిన అమాయకుడైన బిచ్చగాడు వెంకన్న (40)ను లక్ష్యంగా ఎంచుకున్నాడు.కేసముద్రం రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతంలో పారా తో దాడి చేసి హత్య చేసి,అనంతరం కత్తితో తలను మొండెం నుండి వేరు చేసి ఘోరంగా హత్య చేశాడు. హత్య అనంతరం మొండెంను ఖాళీ స్థలంలో, తలను కూరగాయలు అమ్మే లక్ష్మి ఇంటి పక్కన పడేసి పరారయ్యాడు.ఈ ఘటనపై అప్పటి కేసముద్రం ఎస్సై బి. సతీష్ , వీఆర్ఓ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అప్పటి మహబూబాబాద్ రూరల్ సీఐలుగా పనిచేసిన జే. వెంకటరత్నం మరియు పి. రవికుమార్ ఆధారాలు సేకరించి నిందితుడిని అరెస్ట్ చేసి, చార్జ్‌షీట్‌ను ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి కోర్టులో దాఖలు చేశారు.తదుపరి, ఈ కేసు విచారణ దశలో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్. పి, ఐపీఎస్ ఆదేశాల మేరకు, డీఎస్పీ తిరుపతి రావు పర్యవేక్షణలో కేసముద్రం సీఐ సత్యనారాయణ మరియు ఎస్సైలు క్రాంతి కిరణ్, నరేష్ కేసును ప్రత్యేకంగా పరిగణించి ప్రతి సాక్షిని విచారణకు ముందు సమగ్రంగా బ్రీఫ్ చేశారు. కోర్టు సీడీఓ అశోక్ రెడ్డి సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టి, సాక్ష్యాలను సమర్పించగా, పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొంపెల్లి వెంకటయ్య బలమైన వాదనలు వినిపించారు. కోర్టు సమగ్ర సాక్ష్యాధారాలను పరిశీలించి,నిందితుడు అంగోత్ హరీష్‌ను దోషిగా నిర్ధారించి జీవిత ఖైదు శిక్షతో పాటు రూ.30,000/- జరిమానా విధించింది.ఇది మాత్రమే కాకుండా, నిందితుడైన అంగోత్ హరీష్‌పై అక్రమ వసూళ్లు, హత్యాయత్నం, గాయపరిచిన కేసులు, దొంగతనంమహిళలను వేధించిన కేసులు కలిపి మొత్తం 18 కేసులు నమోదై ఉన్నాయి. కేసముద్రం ప్రాంతంలో తాను రౌడీ అని ప్రజలను బెదిరిస్తూ వ్యాపారుల నుండి డబ్బులు వసూలు చేయడం,ఇవ్వనివారిపై దాడులు చేయడం వంటి చర్యలతో ప్రజల్లో భయాందోళనలకు కారణమయ్యాడు. అతనిపై ఫిర్యాదు చేయడానికి కూడా ప్రజలు భయపడేవారు.కానీ కేసముద్రం సీఐ సత్యనారాయణ , ఎస్సై క్రాంతి కిరణ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఈ కేసును ఛాలెంజ్‌గా తీసుకొని కఠినంగా వ్యవహరించి, రౌడీ షీటర్ నుండి ప్రజలకు, వ్యాపారులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడంతో పాటు, నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష పడేలా కృషి చేశారు.ఈ సందర్భంగా కేసముద్రం ప్రాంత ప్రజలు పోలీసు శాఖ కృషిని అభినందిస్తూ, తమకు భద్రత కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.







# ఒక్కపూట పనికి అనుమతినివ్వండి

తొర్రూర్, రూరల్, ఏప్రిల్ 07, (ప్రజా ప్రతిభ):

గత వారం రోజులుగా పగటిపూట భారీగా పెరిగిన ఎండల కారణంగా మున్సిపల్ కార్మికులకు ఒక పూట పనికి అనుమతినివ్వాలని తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (టి యు సి ఐ అనుబంధం) ఆధ్వర్యంలో నేడు తొర్రూరు మున్సిపల్ కమిషనర్ శ్యామ్సుందర్ కి ఒక వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షులు టి యు సి ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి మాట్లాడుతూ... గత వారం రోజులుగా 35 డిగ్రీల సెల్సియస్ ఎండలు పెరిగినందున మధ్యాహ్నం రెండు గంటలకు డ్యూటీ చేయడానికి వచ్చే కార్మికులపై ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే ప్రమాదం ఉందని అన్నారు. పెరిగిన ఎండలలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు శరీరంలో నీటి నిలువలు తగ్గిపోయి ఎండ దెబ్బ వడదెబ్బ తగిలి అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని అన్నారు. శరీరంలో నీటినిలు తగ్గి ప్రాణాపాయ ప్రమాదం మంచి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పారిశుద్ధ కార్మికుల ఆరోగ్య పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఉదయం 5 గంటల నుండి 12 గంటల వరకు ఒక్క పూట పనికి అనుమతులు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్యామ్సుందర్ మాట్లాడుతూ... ఈ నెల 10 నుండి ఒక పూట పనిని అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు టి యు సి ఐ జిల్లా కోశాధికారి కే సంపత్, యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అరవపల్లి వెంకన్న జిల్లా అధ్యక్షులు వేల్పుల మహేందర్ మాచర్ల మురళి తో పాటు శ్రీరాములు మహేష్,స్వరూప,లక్ష్మి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# మరోసారి మానవత్వం చాటుకున్న 'గోనెల నాని'

## - తెలంగాణకే కాదు... ఆంధ్రలోనూ సేవలో ముందున్న 'యువ సేవకుడు'

## - అనాధ బాలికలకు అండగా నిలిచి ఏలూరు జిల్లా కలెక్టర్, అభినందనలు పొందిన గోనెల నాని

బూర్గంపహాడ్, ఏప్రిల్ 07 (ప్రజా ప్రతిభ):

మానవత్వం ఇంకా బ్రతికే ఉందని మరోసారి నిరూపించారు గోనెల నాని. సమాజంలో ఎవరూ పట్టించుకోని ముగ్గురు అనాధ బాలికలకు అండగా నిలిచి, వారికి కొత్త ఆశను అందించారు.తల్లి మరణం, తండ్రి నిర్లక్ష్యం కారణంగా దిక్కుతోచని పరిస్థితిలో ఉన్న ఆ ముగ్గురు బాలికలను గుర్తించిన నాని, వారి పరిస్థితిని దగ్గరగా పరిశీలించారు. అనంతరం వెంటనే స్పందించి, వారిని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.ఈ ఘటనపై స్పందించిన అధికారులు బాలికలకు తక్షణ భద్రత, ఆశ్రయం కల్పించేలా చర్యలు చేపట్టారు. నాని చేసిన సేవకు కలెక్టర్ ప్రశంసలు కురిపించారు.సేవ భావంతో ముందుకు వచ్చి అనాధల జీవితాల్లో వెలుగునింపిన గోనెల నాని చర్యలు ప్రజల నుండి ప్రశంసలు అందుకుంటున్నాయి. సమాజానికి ఆదర్శంగా నిలిచే ఈ ఘటన, మానవత్వం విలువను మరోసారి గుర్తు చేసింది.



# చిట్టీల పేరుతో మోసం చేసిన వ్యక్తి పై కేసు నమోదు

## మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి

మహబూబాబాద్ ఏప్రిల్ 7 (ప్రజా ప్రతిభ)

చిట్టీల పేరుతో మోసం చేసిన ఓం శ్రీమన్నారయణ చిట్ ఫండ్ మేనేజింగ్ డైరెక్టర్ అజ్మీర మంగిలాల్, అతని భార్య సావిత్రిలపై కేసు నమోదు చేసినట్లు మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తెలిపారు, కేసు వివరాల ప్రకారం నిందుతులు ఓం శ్రీమన్నారయణ చిట్ ఫండ్ పేరుతో కొంతమంది సభ్యులవద్ద నుండి సుమారు 80 లక్షల రూపాయలు కట్టించుకుని వారికీ ఆ డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్న మేనేజింగ్ డైరెక్టర్ అయిన మంగిలాల్, ఛైర్మన్ అయిన అతని భార్య సావిత్రి పై బాధితులు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ ఇన్స్పెక్టర్ తెలిపారు.




# నేను సైతం కార్యక్రమంలో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటు

## మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి

మహబూబాబాద్ ఏప్రిల్ 7 (ప్రజా ప్రతిభ)

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శభరిష్ పి. ఐపీఎస్ ఆదేశాల మేరకు టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో నేను సైతం కార్యక్రమంలో భాగంగా మంగళవారంస్థానిక 14వ వార్డు పరిధిలోని రామచంద్రపురం-2 నివాసం ఉండే కొణతం మధుసూదన్ రెడ్డి ముందుకు వచ్చి ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని 5 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయగా. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టౌన్ సీఐ గట్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ నేరాలను అరికట్టడమే కాకుండా, నేరస్తులను త్వరగా గుర్తించడమనేది సీసీ కెమెరాల ద్వారా సాధ్యమవుతుందని వివరించారు.కాలనీల్లో ఉండే ప్రతి ఒక్కరూ కూడా ముందుకు వచ్చి సీసీ కెమెరాల ఏర్పాటు చేయాలని,అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన మధుసూదన్ రెడ్డి ని టౌన్ సీఐ శాలువాతో సన్మానించారు.



# కబ్జాదారుల చేతుల్లో నుండి నా భూమిని కాపాడండి....మహా ప్రభో

## మద్దూరు తహసీల్దార్ కార్యాలయం ముందు పురుగుల మందు డాబ్బతో వికలాంగ రైతు ధర్నా

మద్దూరు ఏప్రిల్7, ప్రజా ప్రతిభ/జాకబ్,

మండలంలోని మర్మామూల గ్రామానికి చెందిన సుందరగిరి బాల్ రాజ్ గౌడ్ గత రెండు సంవత్సరాలుగా కబ్జా దారుల చేతుల్లో ఉన్న తమ భూమిని కాపాడాలని కార్యాలయం చుట్టు తిరుగుతున్న పోలీసు రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని మంగళవారం బాధితుడు సుందరగిరి బాల్ రాజ్ గౌడ్ తన కుటుంబంతో పాటు పురుగుల మందు డబ్బాతో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నాకు దిగాడు.ఈ సందర్భంగా ధర్నా ఎందుకు చేస్తున్నావు అని ప్రశ్నించిన విలేఖర్లకు తమ వద్ద ఉన్న పేపర్లు చూపిస్తూ నా భూమిని కొంత మంది గ్రామానికి చెందిన నాయకులు కబ్జా చేస్తే తహసీల్దార్ కు పిర్యాదు చేసిన రెండు



సంవత్సరాలుగా వికలాంగుడినైన నన్ను తిప్పుకోవడం తప్ప సమస్య పరిష్కరించడం లేదని ఈరోజు ధర్నా చేయడం జరిగిందని దీంతోనైనా తమకు న్యాయం చేస్తారని అన్నారు.దీంతో స్పందించిన తహసీల్దార్ రహీమ్ పట్టా భూములైతే పోలీసులకు పిర్యాదు చేయాలని ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో బాల్ రాజు ధర్నా విరమించారు.

# రామయ్య, శివయ్య కళ్యానానికి రామకోటి గోటి తలంబ్రాలు

## గోటి తలంబ్రాల్లో నిమగ్నమైన రామకోటి రామరాజు కుటుంభం

## కళ్యానానికి గోటి తలంబ్రాలు చాలా శ్రేష్ఠమైనవి

## భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు

గజ్వేల్ నియోజకవర్గం, ఏప్రిల్ 07 (ప్రజా ప్రతిభ):

గజ్వేల్ లో ఈనెల 11న జరిగే శ్రీ సీతారామ ఉమామహేశ్వరుల కళ్యానానికి గోటి తలంబ్రాలు అందించాలని కంకణ బద్దుడయ్యాడు శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. మంగళవారం నాడు అద్దాల మందిరం వద్ద రామనామ స్మరణ చేస్తూ రామకోటి రామరాజు కుటుంభ సభ్యులు గోటి తలంబ్రాలు ఒలిచి రామభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ రామనామం అమోగమైనదన్నారు.



భద్రాచల రామయ్య కళ్యానానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఒలిపించి 4సార్లు అందించే మహాభాగ్యం కలిగిందన్నారు. అలాగే ప్రతి సంవత్సరం కూడా గజ్వేల్ లో జరిగే కళ్యానానికి కూడా గోటి తలంబ్రాలు మరియు భద్రాచల ముత్యాల తలంబ్రాలు అందిస్తున్నామన్నారు. ఈ గోటి తలంబ్రాల్లో గజ్వేల్ నలుమూలల నుండి భక్తులు ఒలిచి అందిస్తున్నారన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన సర్పంచ్

## -సపవత్ సరస్వతి రాందాస్ నాయక్.





బయ్యారం,ప్రజా ప్రతిభ,ఏప్రిల్ 7.

బయ్యారం మండలం సింగారం గ్రామపంచాయతీలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాలతోసింగారం సర్పంచ్ సపవత్ సరస్వతి రాందాస్ నాయక్ చెక్కులు పంపిణీ చేశారు.చెక్కులు అందుకున్న వారు చాట్ల స్వరూపరాణి 24,500,నునవత్ ఛాన్మిత 18,500 చుంచు విజయలక్ష్మి 15,500 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చుంచు మమతా, సాయికుమార్,వార్డు సభ్యులు చుంచు అనిల్ కుమార్,చెరుకుపల్లి మనిషా,గుగులోత్ అనూష,గుగులోత్ భద్రు నాయక్,సపవత్ అనిత,గ్రామ నాయకులు చాట్ల వెంకన్న,చెరుకుపల్లి రవి,మాజీ ఎంపిటిసి కొత్తపల్లి సీతారాములు,గుగులోత్ మహేష్, గుగులోత్ స్వరూప రాణి,బానోత్ బిక్కు,బాల్య,వీరన్న,గుగులోత్ సీతారాములు,సపవత్ మంగ్య,యువకులు గుగులోత్ హరీష్,సపవత్ సంతోష్,సపవత్ వంశీ,సపవత్ సాయికిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల అభివృద్ధి మన అందరి బాధ్యత : రమేష్



గజ్వేల్ నియోజకవర్గం, ఏప్రిల్ 07 (ప్రజా ప్రతిభ):

జగదేవపూర్ : ఆలయాల అభివృద్ధి బాధ్యత అందరిదీ అని తన్నీరు రమేష్ అన్నారు,మంగళవారం మండలం లోని పలుగుగడ్డ గ్రామం లో నూతనంగా నిర్మిస్తున్న లిశ్రీ పెద్దమ్మ తల్లి పోచమ్మ తల్లి ఆలయ అభివృద్ధికీ తన వంతు సహాయంగా రూ.5000/- విరాళాన్ని గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలకు అందజేశారు.ఆలయ అభివృద్ధికీ సహకారం అందించిన రమేష్ ముదిరాజ్ గారికి పలుగుగడ్డ గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా తన్నీరు రమేష్ మాట్లాడుతూ గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ పెద్దమ్మ తల్లి పోచమ్మ తల్లి అమ్మవారి ఆలయాల అభివృద్ధి మన అందరి బాధ్యత అని చెప్పారు.ఆలయాలు అభివృద్ధి జరిగితే గ్రామం కూడా అభివృద్ధి తో పాటు అమ్మవారి ఆశీస్సులు కూడా అందరి పై ఉంటాయి అని ఆయన అన్నారు,అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో పడి పంటలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు చెప్పారుఈ కార్యక్రమంలో ,గ్రామ పెద్ద మనిషి నర్ర ఇస్తారీ, ఉప పెద్ద మనిషి లింగాల రామచంద్రం గ్రామ సర్పంచ్ కనకయ్య, పలుగుగడ్డ గ్రామ ఉప సర్పంచ్ కళ్యాణి రాజ్ కుమార్, పిట్టల అంజయ్య , ఎల్మ వెంకటేష్ , నర్రా నర్సింలు,పెద్ద కనకయ్య, లింగాల కనకయ్య , గువ్వ రమేష్ , కనకయ్య , జహంగీర్ , కనకయ్య,తదితరులు పాల్గొన్నారు.ం

# మట్టికుండ.. సల్లగుండ.!

## ఫ్రిడ్జు వచ్చినా తగ్గని ఆదరణ

నిజామాబాద్ బ్యూరో ఏప్రిల్ 7(ప్రజా ప్రతిభ)



వేసవిలో మట్టికుండ చల్లని నీరందిస్తూ దాహార్తి తీరుస్తుంది. కాలక్రమంలో దీని వినియోగం నామోషీగా మారి ఫ్రిడ్జు వచ్చినా మట్టికుండ తన ఉనికిని కోల్పోలేదు. ఏటావేసవిలో ఆరోగ్య విషయంలో కుండలు తమ ప్రాధాన్యతను చాటుతున్నాయి. ట్యాబ్లతో కూడిన రాజస్థాన్ కుండలు, మట్టివాటర్ బాటిల్స్ కూజాలు, రంజన్లపై నగర ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. మట్టికుండలో నిల్వ చేయబడ్డ నీళ్లు ఆరోగ్యానికి ఎంతో ప్రయోజన కరమని నిపుణుల అభిప్రాయం.ప్రస్తుతం ఎండలు ముదరడంతో వాటి వినియోగం ఊపందుకుంది. చలివేంద్రాల్లో సైతం కుండలనే వాడుతున్నారు. కుండల ధరలు రూ.100 నుంచి రూ.400 వరకు అందుబాటులో ఉన్నాయి.ఇంకా చిన్నవైతే రూ.50 250 వరకు ఉన్నాయి.గిరాకీ పెరగడంతో కుమ్మరులు వీటి తయారీలో బిజీబిజీ అయ్యారు.

## కస్తూర్బా బాలికల విద్యాలయంను సందర్శించిన కలెక్టర్





నిజామాబాద్ ఏప్రిల్ 7 ( ప్రజా ప్రతిభ )

వర్ని మండలం కోటయ్య క్యాంపులో కొనసాగుతున్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం సందర్శించారు. పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించారు. సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ లను తనిఖీ చేశారు. విద్యార్థులకు సిద్ధం చేసిన మెనూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని నిర్వాహకులను ఆదేశించారు. పాఠశాల పరిసరాలు నిశితంగా పరిశీలించిన కలెక్టర్, పరిశుభ్రత పట్ల ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు. బాలికల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, బయటి వ్యక్తులను లోనికి అనుమతించకూడదని ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిని ఎంతమాత్రం ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. అనంతరం 7వ తరగతి గదిని కలెక్టర్ సందర్శించి, విద్యార్థినులకు పలు ప్రశ్నలు వేస్తూ వారి అభ్యాసన సామర్థ్యాన్ని అంచనా వేశారు. తన వెంట తెచ్చిన డైరీలు, చాక్లెట్లు, బహుమతులను అందించారు. చక్కగా చదువుకోవాలని, అదే సమయంలో వ్యక్తిగత భద్రత విషయంలో ఏమరుపాటుగా ఉండకుండా అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరించాలని జాగ్రత్తలు సూచించారు. ఏవైనా ఇబ్బందులు ఎదురైతే ధైర్యంగా అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. పాఠశాలకు అవసరమైన ఫర్నీచర్ కేటాయిస్తామని అన్నారు. వంటగది పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ విద్యాలయానికి నూతన భవనం మంజూరైనందున వెంటనే పనులు ప్రారంభం అయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా నూతన భవన నిర్మాణం కోసం ఎంపిక చేసిన స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట స్థానిక తహసీల్దార్ సాయిలు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సరస్వతి తదితరులు ఉన్నారు.

## పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్





నిజామాబాద్, బ్యూరో ఏప్రిల్ 7 ( ప్రజా ప్రతిభ )

మోపాల్ మండలం బోర్గాం (పి) గ్రామంలోని సాక్రేడ్ హార్ట్ అకాడమీ పాఠశాలలో కొనసాగుతున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు, సిబ్బంది హాజరు గురించి ఆరా తీశారు. నిబంధనలకు అనుగుణంగానే నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా? స్ట్రాంగ్ రూం నుండి ఎన్ని గంటలకు ప్రశ్న పత్రాలు కేంద్రానికి చేరుకున్నాయి, ఆ సమయంలో పోలీస్ ఎస్కార్ట్ ఉందా? తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి వసతి, ప్రథమ చికిత్స అందుబాటులో ఉందా? లేదా? అని గమనించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని చీఫ్ సూపరింటెండెంట్ రమేష్ కు సూచించారు. ఎక్కడ కూడా కాపీయింగ్ కు ఆస్కారం ఉండకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ సెల్ ఫోన్లను అనుమతించకూడదని, అనవసర తప్పిదాలకు తావిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# చేర్యాల నియోజకవర్గం ఏర్పాటు చేయాలి

### బిజెపి రాష్ట్ర నాయకుడు బూరుగు సురేష్ గౌడ్

చేర్యాల ఏప్రిల్ 7 ప్రజా ప్రతిభ

త్వరలో జరగనున్న నియోజకవర్గ పునర్విభజన డీలిమిటేషన్ లో భాగంగా చేర్యాల పాత నియోజకవర్గాన్ని మళ్లీ చేర్యాల నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని బిజెపి రాష్ట్ర నాయకుడు బూరుగు సురేష్ గౌడ్ అన్నారు మంగళవారం చేర్యాల పట్టణ కేంద్రంలో బిజెపి నాయకులు సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా సురేష్ పాల్గొని మాట్లాడుతూ గతంలో అన్ని అంగులు ఉన్న నియోజకవర్గాన్ని బిఆర్ఎస్ కాంగ్రెస్ నాయకుల నిర్లక్ష్యం కారణంగా ఈ నియోజకవర్గాన్ని పోగొట్టుకోవడం జరిగిందని అన్నారు వారి స్వార్థ రాజకీయాలకు ఈ ప్రాంతాన్ని వాడుకొని ఈ ప్రాంతాన్ని ముక్కలు చక్కగా విభజించి ఈ ప్రాంత ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవరించారని త్వరలో జరగబోయే డీలిమిటేషన్ లో మన నియోజకవర్గాన్ని తిరిగి కాపాడుకోవాల్సిన బాధ్యత ఇక్కడ ప్రజలపై ఉంది కాబట్టి రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చేర్యాల నియోజకవర్గం సాధించుకునేంతవరకు పోరాటం చేస్తామని అన్నారు భారతీయ జనతా పార్టీ కేంద్ర మంత్రులను కలిసి కచ్చితంగా ఈ నియోజకవర్గాన్ని తిరిగి రాబట్టే వరకు పోరాటాన్ని ఉదృతం చేస్తామని చెప్పడం జరిగింది ఇప్పటికైనా కాంగ్రెస్ బిఆర్ఎస్ నాయకులు బుద్ధి తెచ్చుకుని ఇప్పటికైనా ఈ నియోజకవర్గం కావడానికి తమ వంతు సహకారాన్ని అందించాలని లేకపోతే ఇక్కడున్న ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించడం జరిగింది ఈ కార్యక్రమంలో గుర్జకుంట సర్పంచ్ బిజెపి జిల్లా కార్యదర్శి కాశెట్టి పాండు, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కాటం సురేందర్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి తౌట బాలరాజు, బీజేవైఎం రాష్ట్ర



నాయకులు ఉట్లపల్లి సురేష్, సీనియర్ నాయకులు అవుశెర్ల నరసింహులు, గోపాల్ రెడ్డి, గుడ్ల అంజయ్య , ఇప్పకాయల సత్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి కాలకుంట్ల మనీష్, బీజేవైఎం నాయకులు మాచర్ల ప్రవీణ్ గౌడ్, బింగి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# సామాన్యుడి ధైర్యం.. సమాచార హక్కు చట్టం...

### -రాష్ట్రస్థాయి సమాచార హక్కు చట్టం సాధన కమిటీ అవగాహన సదస్సు రవీంద్ర భారతిలో నిర్వాహణ

### -ప్రజల్లో చైతన్యం పెంచేందుకు మీడియా ఎన్జీవోల పాత్ర కీలకం

### సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి సయ్యద్ మాజీద్ అలీ

పటాన్‌చెరు, ఏప్రిల్ 07(ప్రజా ప్రతిభ ):

సమాచార హక్కు చట్టం (ఆర్టిఐ) సామాన్యుడికి కొండంత ధైర్యమని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి సయ్యద్ మాజీద్ అలీ అన్నారు. హైదరాబాదులోని రవీంద్ర భారతి లో సోమవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జాతీయ చైర్మన్ డా. చంటి ముదిరాజ్,రాష్ట్ర అధ్యక్షులు సూర్య ప్రవంతి చేతుల మీదుగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి నియామక పత్రాన్ని అందించారు. అనంతరం మాజీద్ అలీ మాట్లాడుతూ.. పారదర్శకమైన పాలనకు ఆర్టిఐ ఉపయోగపడుతుందన్నారు. ప్రజలకు జవాబుదారీగా ఉండే ప్రభుత్వ పాలనలో ఎలాంటి రహస్యాలు ఉండకూడదని తెలిపారు. సమాచార హక్కు చట్టం మాత్రమే కాదు- పాలనలో పౌరులు భాగస్వామ్యం కావడం అని అభిప్రాయపడ్డారు. ఈ చట్టాన్ని వ్యక్తిగత అవసరాలకు కాకుండా.. సమాజ శ్రేయస్సు కోసం ఉపయోగించాలని అన్నారు.2005లో సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చిందని,దీనితో పాలనలో పారదర్శకత పెరిగిందని చెప్పారు. జవాబుదారీతనం పారదర్శకంగా పనిచేసేందుకు సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలు కోరే సమాచారాన్ని అందించడంలో పీఐవో, ఏపీఐవో ల బాధ్యత కలిగి ఉండాలన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలు కోరిన సమాచారం అందించాలని సూచించారు. సమాచార హక్కు చట్టం 2005 లోని అంశాలు, ఆర్టిఐ దరఖాస్తు విధానం, దరఖాస్తుల స్వీకరణ, దరఖాస్తు ఫీజు, ఇవ్వాల్సిన సమాచారం, పీఐవో, ఏపీఐవో ల బాధ్యతలు తదితర అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో సాధన కమిటీ జాతీయ చైర్మన్ డా. చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షులు సూర్య ప్రవంతి, జాతీయ ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేష్ గౌడ్, రాష్ట్ర కోఆర్డినేటర్ కొంగటి రాజ్ కుమార్, సమాచార హక్కు చట్టం సాధన కమిటీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### గుమ్మడిదల సర్వే నెంబర్

# 109 రైతులకు వంద గజాల స్థలం ఇవ్వాల్సిందే..

### అన్నారం రైతుల భూములు లాక్కుంటే ఉద్యమమే..

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..

పటాన్చెరు, ఏప్రిల్ 07(ప్రజా ప్రతిభ ):

రైతు ప్రభుత్వం అంటూ ప్రగల్బాలు పలుకుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. గుమ్మడిదల, అన్నారం రైతుల విషయంలో పక్షపాత వైఖరిని అవలంబిస్తూ.. వారి పాలిట ఆశనిపాతంగా మారుతోందని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విమర్శించారు.గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలోని సర్వే నంబర్ 109 లో గల 140 మంది రైతులకు సంబంధించిన 160 ఎకరాలను గత సంవత్సరం ౨+××జ కి ప్రభుత్వం కేటాయించింది. ఆ సమయంలో నష్టపరిహారంతో పాటు 100 గజాల ఇళ్ల స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చిన.. నేటి వరకు అమలుకావడం లేదంటూ మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో రైతులు మంగళవారం పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ భూములు సేకరించే సమయంలో అప్పటి కలెక్టర్ ఇచ్చిన హామీ మేరకు భూములు కోల్పోయిన 140 మంది రైతులకు 100 గజాలు చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించాల్సిందేనని అన్నారు. ఇళ్ల స్థలాల కోసం 5 ఎకరాలు సైతం ప్రత్యేకంగా కేటాయించారని రైతులు ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్ తో చర్చించి.. ప్రతి రైతుకి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా అన్నారం పరిధిలోని సర్వేనెంబర్ 261లో 117 మంది పేద రైతులకు సంబంధించిన 117



ఎకరాల అసైన్డ్ భూములను పరిశ్రమలకు కేటాయించే నిర్ణయాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజా ఉద్యమాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, షేక్ హుస్సేన్, రైతులు పాల్గొన్నారు.

# గీతంలో పీహెచ్.డీ. ప్రవేశాలు

### ఆర్కిటెక్చర్, ఇంజనీరింగ్, మేనేజ్ మెంట్, ఫార్మసీ, హ్యుమానిటీస్, లాలో ఫుల్-టైమ్ కోర్సులు

### పరిశ్రమ నిపుణులు, శాస్త్రవేత్తల కోసం ఎక్స్ ట్రామ్యూరల్ పీహెచ్.డీ. ప్రోగ్రామ్

పటాన్చెరు, ఏప్రిల్ 07(ప్రజా ప్రతిభ ):

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాదు, బెంగళూరు, విశాఖపట్నంలో నెలకొని ఉన్న మూడు ప్రాంగణా లలో 2026-27 విద్యా సంవత్సరానికి గాను పీహెచ్.డీ. ప్రోగ్రామ్ లలో ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తోందని పరిశోధన, అభివృద్ధి డైరెక్టర్ ప్రొఫెసర్ రామగోపాల్ మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు.ఆర్కిటెక్చర్, ఇంజనీరింగ్, సైన్స్, మేనేజ్ మెంట్, ఫార్మసీ, హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్, న్యాయశాస్త్రం (లా) వంటి విభిన్న విభాగాలలో ఫుల్-టైమ్ అభ్యర్థులకు ప్రవేశాలు అందుబాటులో ఉన్నాయన్నారు. పరిశ్రమ నిపుణులు, శాస్త్రవేత్తల కోసం రూపొందించిన ఎక్స్ ట్రామ్యూరల్ పీహెచ్.డీ. ప్రోగ్రామ్ -- ఇంజనీరింగ్, సైన్స్, ఫార్మసీ విభాగాలలో అందుబాటులో ఉందని ఆయన తెలియజేశారు.సంబంధిత మాస్టర్స్ డిగ్రీ (కనీసం 55 శాతం మార్కులు), కనీసం 75 శాతం మార్కులతో నాలుగేళ్ల బ్యాచిలర్స్ డిగ్రీ, లేదా ఎం.ఫిల్. అర్హత ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేయడానికి అర్హులని ప్రొఫెసర్ రామగోపాల్ పేర్కొన్నారు. ఫలితాల కోసం ఎదురు చూస్తున్న చివరి ఏడాది పోస్ట్ గ్రాడ్యుయేట్, అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.గీతం రీసెర్చ్ అడ్మిషన్స్ టెస్ట్ దాని తరువాత జరిగే ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక ప్రక్రియ ఉంటుందన్నారు. -చీజు, వంటి చెల్లుబాటయ్యే జాతీయ స్థాయి పరీక్ష స్కోర్లు ఉన్న అభ్యర్థులకు రాత పరీక్ష నుంచి మినహాయింపు ఉంటుందని, వారిని నేరుగా ఇంటర్వ్యూకు పిలుస్తామని ఆయన వివరించారు.ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ మే 11, 2026 అని ప్రొఫెసర్ రామగోపాల్ స్పష్టీకరించారు. ప్రవేశ పరీక్షలు మే 23న (ఆన్ లైన్ లో), మే 30న (ప్రత్యక్షంగా) జరుగుతాయని, ప్రోగ్రామ్ ఆగస్టు 24, 2026న ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. అర్హత కలిగిన ఫుల్-టైమ్ పీహెచ్.డీ. పరిశోధకులకు మూడు సంవత్సరాల వరకు నెలకు రూ.33 వేల ఫెలోషిప్ తో పాటు, అధునాతన పరిశోధనా సౌకర్యాలు, సహకారాలు, అకడమిక్ మద్దతును గీతం అందిస్తుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు గీతం అధికారిక పోర్టల లో దరఖాస్తు చేసుకోవాలని డైరెక్టర్ సూచించారు. ఇతర వివరాల కోసం 0891-2866411 ను సంప్రదించాలని, లేదా కు ఈ-మెయిల్ చేయాలన్నారు.

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవ అవగాహన ర్యాలీ





**నిజామాబాద్ బ్యూరో ఏప్రిల్ 7 (ప్రజా ప్రతిభ)**




జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నిజాంబాద్ నగరంలో గల దుబ్బ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ప్రపంచానికి ఆరోగ్య దినోత్సవ అవగాహన ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీ ని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్గవర్నింగ్ కౌన్సిల్ స్టేట్ చైర్మన్ డాక్టర్ కవితా రెడ్డి మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి రాజశ్రీ మేడం తో కలిసి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా దుబ్బా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల వీధుల గుండ ఆరోగ్య నినాదాలు చేస్తూ ర్యాలీ కొనసాగుతూ చివరికి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేరుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఐఐ హెచ్ఎఫ్ డబ్ల్యూ రాష్ట్ర చైర్మన్ కవిత రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజ ల ఆరోగ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు సంబంధించిన అన్ని రకాల ఆరోగ్య సేవలను అందించడం జరుగుతుందని అన్నారు. తేనెలు ఆశా కార్యకర్తలు ప్రతి గర్భిణీ స్త్రీలకి పోషకాహారము మరియు ఇతర ఆరోగ్య సమస్యలపై వివరిస్తూ రక్తహీనతకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖలోని డిఎంహెచ్ఓ కార్యాల యంలో గల సమావేశ మందిరంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో డిఎంహెచ్ఓ డాక్టర్ బి రాజశ్రీ మేడం మాట్లాడుతూ వ్యాధినిర్ధక టీకాలు పోషకాహారము తీసుకోవడంతోపాటు మాత శిశు మరణాలను తగ్గించడం పరిసరాల పరిశుభ్రతను పాటించడం జీవనశైలి లో మార్పులు తీసుకొని జీవనశైలి వ్యాధులైన గుండెజాబ్బులు ,బిపి, మధుమేహం, క్యాన్సర్ లాంటి వ్యాధులకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా పర్యావ వరణ పరిరక్షణతో పాటు వాతావరణ కాలుష్యం సంభవించకుండా, గాలి నీరు కలుషితం కాకుండా పోషకాహారంలో కల్తీ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, గర్భిణీ స్త్రీలు, బాలింతలు మరియు మహిళలందరూ మూఢనమ్మ కాలకు పోకుండా శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించాలన్నారు. టిబి ముక్తభారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఉద్యోగులకు క్షయ నియంత్రణ నిర్ధారణ పరీక్షల కోసం ఎక్స్రేను తీయడం జరిగింది అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ అశ్విని, వివో ఎన్ సి డి డాక్టర్ వెంకన్న, పి ఓ ఎం సి హెచ్ డాక్టర్ శ్వేత ,డీఎస్ఓ డపిఓ ఆమ్ అధికారి డాక్టర్ వెంకటేష్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సుప్రియ, డాక్టర్ శిఖరా, డాక్టర్ శ్రావ్య, డాక్టర్ అవంతి, ఏవో రాజేశ్వర్, డిహెచ్ఇలు ఘనపూర్ వెంకటేశ్వర్లు, వేణుగోపాల్, సలీం, సూపరిండెంట్ వినయ్, సందీప్, నాగరాజు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలి



**నిజామాబాద్ బ్యూరో ఏప్రిల్ 7(ప్రజా ప్రతిభ)**





ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతమైన జీవితం గడపాలని నిజామాబాద్ నగర మేయర్ ఉమారాణి రమేష్ వెల్లడించారు. నిజామాబాద్ నగరంలో వరల్డ్ మెడికల్ డే సందర్భంగా మంగళవారం ఉదయం నిర్వహించిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని ర్యాలీ, ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. రాజీవ్ గాంధీ ఆడిటోరియం నుండి పరేడ్ గ్రౌండ్ వరకు నిర్వహించిన ర్యాలీలో ముఖ్య అతిథులుగా నిజామాబాద్ మేయర్ ఉమారాణి రమేష్, నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, తెలంగాణ స్టేట్ ఐఎంఏ ప్రెసిడెంట్ వైద్యులు కిషన్ పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. అనంతరం పరేడ్ గ్రౌండ్ లో మున్సిపల్ ఉద్యోగుల కోసం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో పలువురు వైద్యులు సేవలందించి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. మున్సిపల్ కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని ముఖ్య అతిథులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నిర్వాహకులకు, పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# మాతా - శిశు ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ చేసిన జనగామ జిల్లా కలెక్టర్

**జనగామ, ఏప్రిల్ 07**

జనగామ జిల్లా కేంద్రంలోని చంపక్ హిల్స్ పరిధిలో గల మాతా - శిశు ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించి, ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఓపీ విభాగాన్ని తనిఖీ చేసి, ఓపీ సేవలను మరింతగా మెరుగుపరచాలని సూచించారు. ఆసుపత్రిలోని ప్రతి వార్డును సందర్శించి, అక్కడ అందుతున్న వైద్య సేవలు, సదుపాయాలను స్వయంగా పరిశీలించి, గర్భిణీలకు చేయించే వ్యాయామం సరిగా నిర్వహించాలన్నారు. అలాగే గర్భిణీ స్త్రీలతో కలెక్టర్ మాట్లాడి, ఎక్కడ నుంచి వచ్చారు? ఎలా ఉంది? హీమోగ్లోబిన్ ఎంత ఉంది? ఆసుపత్రిలో అందిస్తోన్న ఆహారం బాగుందా? ఏం ఇస్తున్నారు? సమయానికి మందులు అందిస్తున్నారా? అని వారి ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు గర్భిణీలు క్రమం తప్పకుండా అన్ని రకాల పరీక్షలు చేయించుకోవాలని, పోషకాహారం తీసుకోవాలని సూచించారు. అలాగే చిన్న పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, పోషక విలువలతో కూడిన నాణ్యమైన ఆహారాన్ని ఇవ్వాలన్నారు. ఆసుపత్రిలో పరిశుభ్రత, మందుల లభ్యత, వైద్య సిబ్బంది హాజరు, రోగులకు అందుతున్న సేవలపై కలెక్టర్ ఆరా తీశారు. ఈ నేపథ్యంలో గర్భిణీలు, శిశువుల ఆరోగ్యం అత్యంత ప్రాధాన్యంగా తీసుకొని సమగ్ర వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. గర్భిణీ స్త్రీలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకునేలా అవగాహన కల్పించాలని, ప్రసవాల సమయంలో తగిన వైద్య సదుపాయాలు సిద్ధంగా ఉండేలా చూడాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య మరింతగా పెంచాలని, ఆసుపత్రుల్లో పరిశుభ్రతను ఖచ్చితంగా పాటించాలని, అవసరమైన మందులు, పోషకాహారం అందుబాటులో ఉంచాలని, ప్రతి వైద్యులు బాధ్యతగా పని చేయాలని స్పష్టం చేశారు.

రోగులతో సానుకులంగా వ్యవహరిస్తూ, వారికి మెరుగైన సేవలు అందించాలన్నారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులు నిర్వర్తించాలని తెలిపారు. ఆసుపత్రి రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఈ పరిశీలనలో ఎంసీహెచ్ సూపరింటెండెంట్ రాజలింగం, ఇతర సంబంధిత అధికారులు, వైద్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఫీజు బకాయిల పై హైకోర్టు తీర్పు సరికాదు

**- ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు మేడ బోయిన మమత**



**జనగామ, ఏప్రిల్ 07**

జనగామ:- రాష్ట్ర హైకోర్టు ఫీజు బకాయిలపై ఇచ్చిన తీర్పు సరికాదని ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు మేడబోయిన మమత విమర్శించారు మంగళవారం రోజున ప్రజాసంఘాల కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పొదల లవ కుమార్ అధ్యక్షతన జరిగిన ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు ఇవ్వవలసిన ఫీజు రీయింబర్స్మెంట్ విషయంపై విద్యాసంస్థల యాజమాన్యం హైకోర్టును ఆశ్రయించింది విద్యార్థులకు ఇవ్వవలసిన ఎనిమిది వేల కోట్ల బకాయిలను ప్రభుత్వం చెల్లించాలని కోరుతూ వారు కోర్టును ఆశ్రయించినప్పటికీ హైకోర్టు మాత్రం ఆ మొత్తాన్ని విద్యార్థుల నుంచి వసూలు చేసుకోవచ్చని తీర్పు ఇచ్చింది ఈ తీర్పు భారత రాజ్యాంగం కల్పించిన విద్యా హక్కు కు విరుద్ధంగా ఉందని భావించాల్సి వస్తుందని అన్నారు దేశంలో ప్రతి పౌరునికి విద్య అందించడం కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత అయితే విద్యార్థుల సంఖ్య కు సరిపోయే విధంగా విద్యాసంస్థలను ఏర్పాటు చేయకుండా స్కాలర్షిప్లు రియంబర్స్మెంట్ ఇస్తాము మీకు నచ్చిన కాలేజీలో చదువుకోండి అనే విధానాన్ని అమలు చేస్తూ ఫీజులు వేలల్లో పేరుకుపోయిన తర్వాత చెల్లింపు చేయడంలో ప్రభుత్వం విఫలమవుతుంది, ఈ నేపథ్యంలో విద్యార్థులు విద్యార్థి సంఘాలు నాయకులు న్యాయం కోరితే వారిపై అక్రమ కేసులు పెట్టడం జరుగుతుంది విద్యాసంస్థల యాజమాన్యాన్ని కూడా ఒత్తిడి లకు గురి చేస్తున్నారు ప్రభుత్వం అన్యాయం చేస్తుందని కోర్టును ఆశ్రయించినప్పుడు ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని ప్రశ్నించి సరైన మార్గ నిర్దేశం చేయవలసిన కోర్టు విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేసుకోవాలని చెప్పడం పేద విద్యార్థులను ఉన్నత విద్య కు దూరం చేసే చర్యగా మారిందని అన్నారు ప్రభుత్వం విద్యార్థులపై ఎలాంటి ఒత్తిడిలు లేకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని వారి భవిష్యత్తును రక్షించాలని కోరారుఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దాసగాని సుమ ఉపాధ్యక్షులు మామిడాల రమేష్ యాకన్న సహాయ కార్యదర్శి ఆర్య జిల్లా కమిటీ సభ్యులు రమేష్ మానస నజ్రిన్ సాత్విక్ తదితరులు పాల్గొన్నారు

# తైక్వాండో బాక్సింగ్ డ్యాన్స్ నూతన అకాడమీ ప్రారంభించిన

**ప్రముఖ వైద్యులు డాక్టర్ రాజమౌళి**



**జనగామ, ఏప్రిల్ 07**

జనగామ జిల్లా కేంద్రంలో గత 20సం,,లుగా విద్యార్థులకు మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ అందిస్తున్న మాస్టర్ ఎండి. అబ్బాస్ నూతన శిక్షణ అకాడమీ హైదరాబాద్ రోడ్, ఎస్బిఐ బ్యాంక్ బిల్డింగ్ లోకి మార్చిన సందర్భంగా జనగామ ప్రజా వైద్యులు డాక్టర్ రాజమౌళి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంబించారు, కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు టైక్వాండో, బాక్సింగ్, డ్యాన్స్, క్లాసులు నిర్వహిస్తున్న ఈ మాస్టర్ అబ్బాస్, హరీష్ నీ అభినందిస్తూ సమాజంలో ప్రతి ఒక్కరూ ఏదో ఒక వ్యాయామం చేస్తే ఆరోగ్యంగా ఉంటారు ముఖ్యంగా యువత చెడు మార్గంలో నడవడం మానుకో ఉంటారు డ్రగ్స్ కి గంజాయిలకి దూరంగా ఉంటారు జిల్లాలో ఇలాంటి కార్యక్రమాలు చేస్తుంటే విద్యార్థులకు చెడు మార్గాల్లో వెళ్లకుండా ఆపగలుగుతాము వేసవికాలంలో సమయం వృధా చేయకుండా ఏదైనా ఒక ఆర్ట్ నేర్చుకుంటే పిల్లలు బాగుంటుంది ముఖ్యంగా వేసవికాలంలో పిల్లలు బాయిల దగ్గర చెరువుల దగ్గర వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో జె ఏ సి కన్వీనర్ మంగళంపల్లి రాజు, తుంగ కౌశిక్, కుమార్ యాదవ్, ఆసర్ల సుభాష్ , ఇన్స్పెక్టర్ మెరుగు క్రాంతి, సంఘ మణిదీప్, సిహెచ్ అనూష, బానోతు రుద్ర, సిహెచ్ అఖిల, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఏరియా ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమం

**జనగామ, ఏప్రిల్ 07**

మంగళవారం రోజు కీర్తిశేషులు బొట్ల మంజుల పుట్టినరోజు సందర్భంగా కుమారుడు కూతుర్లు అల్లుళ్ళు బోట్ల ప్రవీణ్ కుమార్ సిలువేరు మధుకర్ జనగామ జిల్లా ఏరియా ఆసుపత్రి వద్ద వైద్యం కోసం వచ్చిన ప్రజలకు మహా అన్న సమర్పణ చేసి ఘనంగా తమ తల్లి జన్మదిన వేడుకలు జరిపించారుఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ వైస్ ప్రెసిడెంట్ రవి మాట్లాడుతూ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో ఈరోజు మహా అన్న సమర్పణ కార్యక్రమం నిర్వహించిన బొట్ల మంజుల కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి వారి కుటుంబానికి ధన్యవాదాలు తెలియజేశారు



## ఆర్బీఐ నిర్ణయానికి ముందు మార్కెట్ల దూకుడు...

### చివరి గంటలో కొనుగోళ్ల జోరు




**ముంబై:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా నాలుగో రోజు లాభాల బాటలో పయనించాయి. ట్రేడింగ్ చివరి గంటలో కొనుగోళ్ల మద్దతు లభించడంతో సూచీలు భారీ లాభాలతో ముగిశాయి. మంగళవారం నాటి ట్రేడింగ్‌లో బీఎస్ఈ సెన్సెక్స్ 507.73 పాయింట్లు పెరిగి 74,616.58 వద్ద స్థిరపడింది. అదేవిధంగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 155.40 పాయింట్లు లాభపడి 23,123.65 వద్ద ముగిసింది.

రేపు బుధవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ) సమావేశ నిర్ణయాలు వెలువడనున్న నేపథ్యంలో, ఇవాళ ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. ఆరంభంలో ఆచితూచి సాగినప్పటికీ, చివరి సెషన్‌లో ఐటీ, మెటల్ రంగ షేర్లలో కొనుగోళ్ల జోరు పెరిగింది. దీంతో మార్కెట్లు లాభాలను నిలబెట్టుకున్నాయి. నిఫ్టీలో విప్రో, హిందాల్కో ఇండస్ట్రీస్, టీసీఎస్, హెచ్‌సీఎల్‌టెక్ అత్యధికంగా లాభపడిన వాటిలో ఉన్నాయి. ఈసారి కూడా ఆర్బీఐ రెపో రేటును యథాతథంగా ఉంచుతుందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. అయినప్పటికీ, భవిష్యత్ విధానాలపై ఆర్బీఐ గవర్నర్ చేసే వ్యాఖ్యల కోసం ఇన్వెస్టర్లు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

ఇక రంగాల వారీగా చూస్తే ఐటీ, రియల్టీ, మెటల్ సూచీలు రాణించాయి. అయితే, ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ ఇండెక్స్ అత్యధికంగా నష్టపోయింది. బ్రాడర్ మార్కెట్‌లో మిశ్రమ స్పందన కనిపించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.20 శాతం స్వల్పంగా లాభపడగా, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.06% మేర నష్టపోయింది. నిఫ్టీకి 23,000 వద్ద తక్షణ మద్దతు ఉందని, 23,500-23,600 స్థాయి వద్ద నిరోధం ఎదురుకావొచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## చమురు సంక్షోభం.. విమాన టిక్కెట్ల ఛార్జీలు పెంచనున్న ఎయిరిండియా..




**న్యూఢిల్లీ:** చమురు సంక్షోభం ప్రభావం దేశీయ విమానయాన సంస్థలపై పడుతోంది. అంతర్జాతీయంగా విమాన ఇంధన ధరలు పెరుగుతుండటంతో టిక్కెట్ల ఛార్జీలు పెంచాలని ఎయిర్ ఇండియా నిర్ణయించింది. ఏప్రిల్ 8, బుధవారం నుంచే టిక్కెట్ల ఛార్జీల పెంపు నిర్ణయం అమలులోకి రానుంది. డొమెస్టిక్ ఎయిర్‌లైన్స్‌తోపాటు, ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్ టిక్కెట్ల ఛార్జీలు కూడా పెరుగుతాయి. ప్రస్తుతానికి కొన్ని ఇంటర్నేషనల్ రూట్లలో మాత్రం ఛార్జీల పెంపు ఉండబోతుంది.

ఇరాన్ యుద్ధం కారణంగా చమురు సంక్షోభం తలెత్తిన సంగతి తెలిసిందే. హార్ముజ్ జలసంధి మూసివేయడం, ఇరాన్ సహా గల్ఫ్ దేశాల్లో చమురు కేంద్రాలపై దాడులు జరగడం కారణంగా చమురు లభ్యత తగ్గి, ధరలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో విమాన టిక్కెట్లపై విధించే ఫ్యూయల్ ఛార్జీలు కనిష్టంగా రూ.299 నుంచి గరిష్టంగా రూ.899కి పెంచాలని ఎయిర్ ఇండియా నిర్ణయించింది. ప్రస్తుతం యుద్ధం కారణంగా ముడి చమురు ధర భారీగా పెరిగింది. విమాన ఇంధన ధరలు కూడా రెట్టింపయ్యాయి. బ్యారెల్ విమాన ఇంధన ధర ఫిబ్రవరిలో 99.40 డాలర్లు ఉండగా, గతవారం 195.19 డాలర్లు ఉంది. ఎయిర్ ఇండియా తాజా నిర్ణయం ప్రకారం నేరుగా టిక్కెట్ల ధరలు కాకుండా ఇంధన సర్ ఛార్జీలు మాత్రమే పెరుగుతాయి. గతంలో ఈ విషయంలో ఫ్లాట్ ఛార్జీలు విధించేవారు. ఇప్పుడు దూరాన్ని బట్టి ఛార్జ్ చేస్తున్నారు. 500 కిలోమీటర్లలోపు దూరానికి అదనంగా రూ.299, 501-1000 కిలోమీటర్లలోపు దూరానికి రూ.399, 1,001-1,500 కిలోమీటర్లలోపు దూరానికి రూ.549, 1,501-2,000 కిలోమీటర్లలోపు దూరానికి రూ.749, 2,000 కిలోమీటర్లకు మించిన దూరానికి రూ.899 అదనంగా చెల్లించాలి. ఏప్రిల్ 8, ఉదయం తొమ్మిది గంటల నుంచి ఈ ఛార్జీలు అమలవుతాయి. ఇందులో పర్ సెక్టార్, పర్ ప్యాసింజర్ అనే రెండు విభాగాలుంటాయి. అంటే ఒక చోటు నుంచి మరో చోటుకు నేరుగా వెళ్తే ఒక సెక్టార్ కింద పరిగణిస్తారు. అదే ఒక ప్రయాణికుడు కనెక్ట్ ఫ్లైట్ ద్వారా రెండు వేర్వేరు విమానాల్లో వెళ్తే రెండు సెక్టార్ల కింద దానికి రెండు ఫ్యూయల్ ఛార్జీలు అమలవుతాయి. దీని ద్వారా డైరెక్ట్ ఫ్లైట్ బుక్ చేసుకుంటే తక్కువ ఛార్జీ పడుతుంది. అదే కనెక్టింగ్ ఫ్లైట్ బుక్ చేసుకుంటే, అదనంగా మరికొంత చెల్లించాల్సి ఉంటుంది.

## 5 కిలోల గ్యాస్ సిలిండర్‌పై కేంద్ర ప్రభుత్వం తీపికబురు




**న్యూఢిల్లీ:** వలస కార్మికులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. గ్యాస్ సరఫరాపై పెట్రోలియం మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. వారికి 5 కిలోల ఎఫ్‌టీఎల్ గ్యాస్ సిలిండర్ల సరఫరా రెట్టింపు చేయాలని రాష్ట్రాలను కేంద్రం కోరింది. ఈ మేరకు పెట్రోలియం శాఖ కార్యదర్శి నీరజ్ రాష్ట్రాలకు లేఖ రాశారు. దేశంలోని చమురురంగ సంస్థల సహాయంతో పౌరసరఫరాల శాఖ ద్వారా గ్యాస్ పంపిణీ చేయాలని సూచించారు.

ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో 5 కిలోల బరువుండే 'ఛోటు' సిలిండర్లను కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. పట్టణాలు, నగరాలలో నివసించే వలస కార్మికులను దృష్టిలో ఉంచుకుని ఈ సిలిండర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ గ్యాస్ కనెక్షన్లకు అడ్రస్ ప్రూఫ్, ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా గుర్తింపు కార్డు చూపిస్తే 5 కిలోల సిలిండర్‌ను పొందవచ్చు.

పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో గ్యాస్ కొరత లేకుండా చూడటం, వలస కార్మికులు బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు గ్యాస్ కొనాల్సిన అవసరం లేకుండా చూడటమే ఈ నిర్ణయం ప్రధాన ఉద్దేశమని కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. చమురు రంగ కంపెనీల ద్వారా ఈ అదనపు సరఫరాను రాష్ట్ర ప్రభుత్వాలకు అందజేయాలని కేంద్రం నిర్ణయించింది.

# రాజస్థాన్ హ్యాట్రిక్ విక్టరీ!

### 11 ఓవర్ల మ్యాచ్‌లో చిత్తుగా ఓడిన ముంబై..

**గువాహటి:** ఐపీఎల్ 2026లో రాజస్థాన్ రాయల్స్ జట్టు హ్యాట్రిక్ విక్టరీలునమోదు చేసింది. గువాహటి వేదికగా ముంబై ఇండియన్స్‌తో జరిగిన 11 ఓవర్ల మ్యాచ్‌లో అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్‌లో రాణించి విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ జట్టు 11 ఓవర్లలో 150 పరుగులు చేసింది. యశస్వి జైస్వాల్ 77 పరుగులతో నాటౌట్‌గా నిలవడం విశేషం. భారీ టార్గెట్ ఛేజింగ్‌లో ముంబై ఇండియన్స్ 123/9 పరుగులకే పరిమితమైంది. హై టార్గెట్ మ్యాచ్‌లో ముంబై బ్యాటర్లు తడబడి చిత్తుగా ఓడిపోయారు. 11 ఓవర్లలో 151 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ముంబై ఇండియన్స్ తొలి ఓవర్ నుంచే వికెట్లు కోల్పోవడం మొదలుపెట్టింది. మొదటి మూడు ఓవర్లలోనే ఓపెనర్లు ర్యాన్ రికెల్టన్, రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్ వికెట్లు కోల్పోయారు. దాంతో ముంబై ఓటమి ఖరారయింది. ఈ విజయంతో రాజస్థాన్ రాయల్స్ హ్యాట్రిక్ విక్టరీలతో పాయింట్ల పట్టికలో టాప్ ప్లేస్‌కు దూసుకెళ్లింది. ముంబై ఇండియన్స్ ఆశలపై వర్షం నీళ్లు చల్లింది. గువాహటిలో వర్షం కారణంగా 20 ఓవర్ల మ్యాచ్ కాస్త 11 ఓవర్లకు కుదించారు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ముంబై ఇండియన్స్ బౌలింగ్ ఎంచుకుని, రాజస్థాన్‌ను బ్యాటింగ్‌కి ఆహ్వానించింది. రాజస్థాన్ యువ ఓపెనర్లు వైభవ్ సూర్యవంశీ, యశస్వి జైస్వాల్ ముంబై బౌలర్లను ఊచకోత కోశారు. ఈ ఇద్దరూ తొలి వికెట్‌కు 80 పరుగులు జోడించడం, జైస్వాల్ 77 పరుగులతో నాటౌట్‌గా నిలవడంతో రాజస్థాన్ రాయల్స్ 11 ఓవర్లలో 150/3 పరుగులు చేసింది. రాజస్థాన్ అందించిన 151 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ముంబై ఇండియన్స్ జట్టు మొదటి ఓవర్‌లోనే ర్యాన్ రికెల్టన్ వికెట్ కోల్పోయింది. రెండో ఓవర్‌లో సూర్యకుమార్ యాదవ్, మూడో ఓవర్‌లో రోహిత్ శర్మ అవుటయ్యారు. ర్యాన్ రికెల్టన్ 4 బంతుల్లో 8 పరుగులు, రోహిత్ శర్మ 6 బంతుల్లో 5, సూర్యకుమార్ యాదవ్ 3 బంతుల్లో 6 పరుగులు చేశాడు. దాంతో 2.3 ఓవర్లలోనే ముంబై ఇండియన్స్ 22 పరుగులకు మూడు వికెట్లు కోల్పోయింది.

కెప్టెన్ హార్దిక్ పాండ్యా హిట్టింగ్ చేస్తాడని అనుకున్నా 6 బంతుల్లో 9 పరుగులు మాత్రమే చేసి అవుటయ్యాడు. రూధర్‌ఫోర్డ్ హిట్టింగ్ చేస్తున్నాడు అన్న సమయంలో దేశ్‌పాండే ట్రాప్‌లో చిక్కుకుని వికెట్ కోల్పోయాడు. 8 బంతులు ఆడిన రూధర్‌ఫోర్డ్ 2 ఫోర్లు, రెండు సిక్సర్లతో 25 పరుగులు చేసి అవుటయ్యాడు. నమన్ ధీర్ 13 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్సర్‌తో 25 పరుగులు చేశాడు. శార్దూల్ ఠాకూర్ 7 బంతుల్లో 8 పరుగులు చేశాడు. ఆఖరి ఓవర్‌లో 35 పరుగులు కావాల్సి ఉండగా ముంబై 7 పరుగులు మాత్రమే చేసింది. 11 ఓవర్లలో ముంబై ఇండియన్స్ 123/9 పరుగులు చేయడంతో రాజస్థాన్ 27 పరుగుల తేడాతో గెలిచింది. రాజస్థాన్ రాయల్స్ బౌలర్లలో అందరూ అద్భుతంగా బౌలింగ్ చేయడం విశేషం. జోఫ్రా ఆర్చర్, తుషార్ దేశ్‌పాండే చెరో వికెట్ తీయగా.. రవి బిష్ణోయ్, బర్గర్, సందీప్ శర్మ తలో రెండు వికెట్లు పడగొట్టారు.






## బంగ్లాదేశ్ బోర్డు అధ్యక్షుడిగా భారత మద్దతుదారుడు..

### అత్యంత పిన్నవయస్కుడిగా రికార్డు..!




**ఢాకా:** బంగ్లాదేశ్ మాజీ క్రికెటర్ తమీమ్ ఇక్బాల్ ఆ దేశ క్రికెట్ బోర్డు అధ్యక్షుడిగా ఎంపికయ్యాడు. అవినీతి ఆరోపణలతో నిత్యం వార్తల్లో నిలుస్తున్న బీసీబీకి కొత్త చీఫ్‌గా తమీమ్‌ను నియమించింది ప్రభుత్వం. అమినుల్ ఇస్లాం నేతృత్వంలోని బోర్డును రద్దు చేసిన ప్రభుత్వం మంగళవారం ఈ మాజీ ఓపెనర్‌కు పగ్గాలు అప్పగించింది. ఇటీవల భారత్‌లో టీ20 ప్రపంచకప్‌ను బాయ్‌కాట్ చేయాలనే నిర్ణయాన్ని వ్యతిరేకించిన తమీమ్ బీసీబీ అధ్యక్షుడు కావడంతో బీసీసీఐతో సంబంధాలు మరింత మెరుగయ్యే అవకాశముంది.

నిరుడు అక్టోబర్‌లో జరిగిన బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు ఎన్నికల్లో అవకతవకల నేపథ్యంలో కొత్త అధ్యక్షుడి ఎంపిక అనివార్యమైంది. ఎన్నికల్లో అవినీతిపై నిజాలు నిగ్గు తేల్చేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐదుగురు సభ్యుల కమిటీ తదుపరి బోర్డు అధ్యక్షుడిగా మాజీ కెప్టెన్ తమీమ్ ఇక్బాల్ పేరును ప్రతిపాదించింది. దాంతో, అమినుల్ ఇస్లాం బృందాన్ని తొలగించిన ప్రభుత్వం తమీమ్‌కు అధికారాలు కట్టబెట్టింది.

ప్రస్తుతం 37 ఏళ్లున్న తమీమ్ ఆ పదవికి ఎంపికైన అత్యంత చిన్న వయస్కుడిగా గుర్తింపు సాధించాడు. 11 మంది సభ్యుల అడ్‌హక్ కమిటీతో కలిసి బంగ్లాదేశ్ క్రికెట్ పురోగతికి తమీమ్ చర్యలు చేపట్టనున్నాడు. మాజీ కెప్టెన్ మిన్హాజుల్ అబెదిన్, మాజీ ఆటగాడు అతర్ అలీ ఖాన్, రష్నా ఇమాన్, మిర్జా యాసిర్ అబ్బాస్, సయ్యద్ ఇబ్రహీం, ఇస్రాఫిల్ తంజిల్ చౌదురి, సల్మాన్ ఇస్పహని, రఫికుల్ ఇస్లాం, ఫహీం సిన్హాలు సభ్యులు.

## సిడ్నీలో డేవిడ్ వార్నర్ అరెస్ట్..




**సిడ్నీ:** ఆస్ట్రేలియా క్రికెటర్ డేవిడ్ వార్న్‌ను సిడ్నీ పోలీసులు అరెస్టు చేశారు. మద్యం తాగి వాహనం నడిపిన కేసులో పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు ఆస్ట్రేలియా మీడియాలో కథనాలు వచ్చాయి. మారుబ్రాలో పోలీసులు రోడ్డుపై బ్రీత్ టెస్టింగ్‌ను నిర్వహిస్తుండటం చూసిన వార్నర్ తన కారును రోడ్డు పక్కన పార్కు చేశాడు. అనుమానం వచ్చిన పోలీసులు అతడికి బ్రీత్ అనలైజర్‌తో పరీక్షలు చేయగా పరిమితికి మించి మద్యం సేవించినట్లు తేలింది. అతని రక్తంలో అల్కాహాల్ స్థాయి 0.104గా నమోదైంది. ఆస్ట్రేలియాలోని నిబంధనల ప్రకారం అతను పరిమితి కంటే రెట్టింపు మద్యం సేవించాడు. దీనితో మారుబ్రా పోలీసు అధికారులు వార్నర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు స్థానిక మీడియా పేర్కొంది. అతడిని పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లి, అనంతరం బెయిల్‌పై విడుదల చేశారు. ఈ కేసుకు సంబంధించి వార్నర్ వచ్చే నెలలో కోర్టు ఎదుట హాజరు కావాల్సి ఉంటుంది.

# అంత కోపం అవసరం లేదు..

### నువ్వు ఆడాల్సింది క్రికెట్: రహానెకు సెహ్వాగ్ హితవు

**ముంబై:** ఈ ఐపీఎల్‌లో తన స్ట్రైక్‌రేట్‌పై విమర్శలు చేస్తున్న వారిపై కోల్‌కతా నైట్‌రైడర్స్ కెప్టెన్ అజింక్య రహానె మండిపడిన సంగతి తెలిసిందే. అతడు స్పందించిన విధానం చాలామందిని ఆశ్చర్యపర్చింది. రహానె తీరుపై భారత మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ అసహనం వ్యక్తం చేశారు. సచిన్ తెందూల్కర్, అమితాబ్‌బచ్చన్ లాంటి వాళ్లు తమపై వచ్చిన విమర్శలకు పనితీరుతో సమాధానమిచ్చిన తీరును గుర్తుచేశాడు.

ఈ ఐపీఎల్ సీజన్‌లో కేకేఆర్ తన తొలి మ్యాచ్‌లో సన్‌రైజర్స్ చేతిలో 65 పరుగుల తేడాతో ఓడిపోయిన సంగతి తెలిసిందే. కేకేఆర్ మొత్తంగా మూడు మ్యాచ్‌లు ఆడగా.. రెండింటిలో ఓడింది. సోమవారం కోల్‌కతా నైట్‌రైడర్స్-పంజాబ్ కింగ్స్ పోరు వర్షం కారణంగా రద్దుకావడంతో చెరో పాయింట్ లభించింది. ఈ వరుస ఓటముల కారణంగా రహానె ఫామ్‌పై ప్రశ్నలు వస్తున్నాయి. "ఏదో ఎజెండాతో నాకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు" అంటూ రహానె విమర్శకులకు బదులిచ్చిన సంగతి తెలిసిందే. అలాగే ఆస్ట్రేలియా క్రికెటర్, ఆల్‌రౌండర్ కామెరూన్ గ్రీన్‌ను ఆడించకపోవడంపై అడిగిన ప్రశ్నకు అతడు ఇచ్చిన సమాధానం ఆశ్చర్యపర్చింది. ఈ ప్రశ్న క్రికెట్ ఆస్ట్రేలియాను అడగండంటూ సమాధానం ఇచ్చాడు. ఈ వ్యాఖ్యలపై సెహ్వాగ్ స్పందించాడు.

"ఆటగాళ్లు ఇవన్నీ మాట్లాడాల్సిన అవసరం లేదనుకుంటా. రహానె కెప్టెన్ కాబట్టి..గ్రీన్ గురించి అడిగారు. అతడి దగ్గర సమాధానం లేకపోవడంతో క్రికెట్ ఆస్ట్రేలియాను అడగమని చెప్పాడు. ఆటవిషయంలో విమర్శలు, పొగడ్తలు రెండూ






రావొచ్చు. అన్నింటికి తటస్థంగా ఉండాలి. ఇలాంటి వ్యాఖ్యలు చేయాల్సిన అవసరం లేదు. సచిన్ తెందూల్కర్, అమితాబ్ బచ్చన్ వంటి వారు తమపై వచ్చిన విమర్శలను హుందాగా ఎదుర్కొన్నారు. చాలా సందర్భాల్లో వారు మౌనంగా ఉండిపోయేవారు. ఇక తెందూల్కర్ ఈ విషయంలో గొప్ప ఉదాహరణగా నిలుస్తారు. ఒకానొక సమయంలో తెందూల్కర్ ఫామ్ లేకుండా ఇబ్బంది పడ్డాడు. ఒక వార్తాపత్రిక 'ఎండూల్కర్' అని రాసింది. కానీ అతడు తన ఆటతోనే సమాధానం ఇచ్చాడు. కాబట్టి.. మౌనంగా ముందుకు వెళ్లడమే మంచిదని నా అభిప్రాయం. ఒక సెంచరీ చేస్తే.. అందరి నోర్లు మూతపడతాయి. అన్నింటికి సమాధానం ఇవ్వాల్సిన అవసరం లేదనుకుంటున్నాను" అని సెహ్వాగ్ సూచించాడు.


# అట్లీ, అల్లు అర్జున్ మూవీ పోస్టర్ విడుదల



**టాకీస్:** అల్లు అర్జున్ హీరోగా అట్లీ దర్శకత్వంలో ఓ పాన్ ఇండియా సినిమా రూపొందుతోన్న విషయం తెలిసిందే. 'ఎఎ22ఎక్స్ 6'గా ఇది ప్రచారంలో ఉంది. తాజాగా దీనికి సంబంధించిన అప్‌డేట్‌ను చిత్రబృందం పంచుకుంది. అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం దీని టైటిల్‌ను ప్రకటించనున్నట్లు వెల్లడించింది. ఈ విషయాన్ని తెలుపుతూ టీమ్ పంచుకున్న పోస్టర్ అందరిలో ఆసక్తి కలిగించింది. సాధారణంగా టైటిల్ ప్రకటన అంటే హీరో లుక్‌కు సంబంధించిన పోస్టర్‌ను పంచుకుంటారు. కానీ టీమ్ మాత్రం జంతువు పంజా ఉన్న పోస్టర్‌ను షేర్ చేసింది. దీంతో ఈ సినిమా థీమ్‌పై సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. అట్లీ ఏం ప్లాన్ చేస్తున్నారంటూ కామెంట్స్ చేస్తున్నారు. పునర్జన్మల కాన్సెప్ట్‌తో ముడిపడి ఉండే సైన్స్‌ఫిక్షన్ మూవీగా ఇది ముస్తాబవుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇందులో అల్లు అర్జున్ పాత్ర మూడు కోణాల్లో సాగుతుందని సమాచారం. మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ వినియోగంతో పాటు... విజువల్ ఎఫెక్ట్స్‌కి పెద్దపీట వేస్తూ ఈ సినిమాని భారీస్థాయిలో తెరకెక్కిస్తున్నారు. ఇందులో ముగ్గురు కథానాయికలు ఉన్నట్లు తెలుస్తోంది.

# పెద్ది విడుదల జూన్‌కు మారినట్లేనా?


**టాకీస్:** మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రం పెద్ది విడుదల తేదీపై గందరగోళం నెలకొంది. మొదట ఈ సినిమాను ఏప్రిల్ 30న విడుదల చేస్తామని ప్రకటించినప్పటికీ, తాజా పరిణామాలు చూస్తుంటే ఆ తేదీకి రావడం కష్టమేనని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ఇటీవల 'చెన్నై లవ్ స్టోరీ' ఈవెంట్‌లో నిర్మాత ఎస్‌కేఎన్ సినిమా వాయిదా పడే అవకాశాలపై వ్యాఖ్యలు చేయడంతో మెగా అభిమానులు తీవ్రంగా స్పందించారు. ఈ వ్యాఖ్యలపై వివాదం రేగడంతో ఆయన తర్వాత వివరణ ఇచ్చారు. మరోవైపు, 'రాకాస' టీంతో మాట్లాడిన సమయంలో 'సినిమా లేట్ అవ్వదు' అని



రామ్ చరణ్ స్వయంగా చెప్పడంతో ఫ్యాన్స్ కాస్త కూల్ అయ్యారు. అయినప్పటికీ, ప్రస్తుత పరిస్థితులు చూస్తే వాయిదా అనివార్యంగా కనిపిస్తోంది. తాజా సమాచారం ప్రకారం, 'పెద్ది' సినిమా జూన్ నెలలో విడుదలయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం చిత్ర యూనిట్ రెండు తేదీలను పరిశీలిస్తోంది. జూన్ 4 లేదా జూన్ 24. ఈ తేదీల్లో ఏదో ఒకదానిని ఫైనల్ చేయాలని భావిస్తున్నారు. త్వరలో అధికారిక ప్రకటన వచ్చే అవకాశముంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో షూటింగ్ వేగంగా కొనసాగుతోంది. కీలక సన్నివేశాల్లో రామ్ చరణ్ పాల్గొంటూ బిజీగా ఉన్నారు. సినిమాను అత్యుత్తమంగా తీర్చిదిద్దేందుకు టీమ్ కష్టపడుతోంది. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ముఖ్య పాత్రల్లో శివరాజ్ కుమార్, జగపతిబాబు , అలాగే 'మిర్జాపూర్' ఫేమ్ దివ్యేందు శర్మ కనిపించనున్నారు. సంగీతాన్ని ఏఆర్ రెహమాన్ అందిస్తుండగా, ఇప్పటికే విడుదలైన పాటలు మంచి స్పందన పొందాయి. మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ సినిమా మీద అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. రిలీజ్ డేట్‌పై క్లారిటీ రాగానే ప్రమోషన్స్‌ను మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లేలా యూనిట్ ప్లాన్ చేస్తోంది.

## అనన్య పాండే మూవీ

# చాంద్ మేరా దిల్




టాకీస్: బాలీవుడ్ యువ నటి అనన్యా పాండే, 'కిల్' సినిమాతో మెప్పించిన లక్ష్య జంటగా నటిస్తున్న కొత్త సినిమా 'చాంద్ మేరా దిల్'. ఈ సినిమా మే 22న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా తాజాగా టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. హైదరాబాద్ నేపథ్యంలో రాబోతున్న ఈ టీజర్ చూస్తుంటే.. ఇదొక స్వచ్ఛమైన క్యాంపస్ లవ్ స్టోరీ అని అర్థమవుతోంది. ముఖ్యంగా ఇంజనీరింగ్ కాలేజీలో ఆరవ్, చాందిని అనే ఇద్దరు విద్యార్థుల మధ్య మొదలైన ప్రేమ, ఆ తర్వాత వారి జీవితాల్లో ఎదురైన మలుపులు, బాధాకరమైన సంఘటనలను ఈ సినిమాలో చాలా ఎమోషనల్‌గా చూపించబోతున్నారు. మరో విశేషమేమిటంటే, ఈ సినిమా షూటింగ్ ఎక్కువ భాగం హైదరాబాద్‌లోనే జరిగింది, ఇది తెలుగు ప్రేక్షకులకు సినిమాపై మరింత ఆసక్తిని కలిగిస్తోంది. సచిన్-జిగర్ అందించిన మ్యూజిక్ సినిమాకు పెద్ద ప్లస్ కానుంది. నిజానికి ఈ సినిమా ఏప్రిల్‌లోనే రిలీజ్ కావాల్సి ఉంది, కానీ కొన్ని కారణాల వల్ల వాయిదా వేసి, ఇప్పుడు మే 22న థియేటర్లలోకి తీసుకురాబోతున్నారు.



# 'బోగి'పై ఆశలు పెట్టుకున్న డింపుల్

టాకీస్: డింపుల్ హయాతి.. ఈ గ్లామర్ బ్యూటీ తన వయ్యారంతో ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకుంది. ఇక తెలుగు, తమిళ్, హిందీ భాషల్లోనూ సినిమాలు చేసింది. కానీ అంతగా సక్సెస్ అందుకోలేక పోయింది. హీరోయిన్ గానే కాదు.. గెస్ట్ రోల్స్ చేసింది. అలాగే స్పెషల్ సాంగ్ కూడా చేసింది.. అయినా స్టార్ డమ్ అందుకోలేకపోయింది. హాట్ బ్యూటీ డింపుల్ హయాతి 2017లో 'గల్ఫ్' సినిమాతో సినీరంగంలోకి వచ్చింది. ఆతర్వాత 2019లో యురేక సినిమాలో నటించింది. అయినా కూడా గుర్తింపు రాలేదు. అదే సమయంలో వరుణ్ తేజ్ నటించిన 'గద్దలకొండ గణేష్' సినిమాలో 'జర్ర జర్ర ' పాటలో నటించింది. ఈ పాటలో హాట్ లుక్ లో మెరిసి ఆకట్టుకుంది. ఆతర్వాత రవితేజ నటించిన ఖిలాడీ సినిమాలో మరోసారి తన గ్లామర్‌తో ఆకట్టుకుంది. చివరిగా రామబాణం అనే సినిమాలో కనిపించింది. కానీ ఈ సినిమా కూడా హిట్ అవ్వలేదు. రవితేజ సరసన ఈ చిన్నది భర్త మహాశయులకు విజ్ఞప్తి అనే సినిమా చేసింది. కానీ ఈ సినిమా కూడా ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. ఇక ఇప్పుడు యంగ్ హీరో శర్వానంద్ తో కలిసి నటిస్తుంది డింపుల్. బోగి అనే టైటిల్ తో తెరకెక్కుతున్న సినిమాలో డింపుల్ హీరోయిన్ గా ఎంపికైంది. మొన్నామధ్య ఈ సినిమా నుంచి గ్లింప్స్ విడుదల చేశారు. ఈ సినిమా పై డింపుల్ ఆశలు పెట్టుకుంది. ఈ సినిమాతో ఈ ముద్దుగుమ్మ మంచి విజయాన్ని అందుకోవాలని అభిమానులు ఆశిస్తున్నారు.

# ప్రభాస్‌తో ఆదిత్య ధర్ మూవీ



**టాకీస్:** 'ధురంధర్ 2' ఘన విజయం తర్వాత దర్శకుడు ఆదిత్య ధర్ పేరు ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధించి, రికార్డుల సునామీ సృష్టించడంతో ఆయన తదుపరి ప్రాజెక్ట్‌పై ఆసక్తి మరింత పెరిగింది. తాజా సమాచారం ప్రకారం, ఆదిత్య ధర్ ఇప్పుడు మరో భారీ ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుడుతున్నారని తెలుస్తోంది. టాలీవుడ్, కోలీవుడ్ ఇండస్ట్రీలను కలిపి పాన్ ఇండియా స్థాయిలో ఇండియన్ సినిమాను షేక్ చేసేలా ఓ మల్టీస్టారర్‌ను తెరకెక్కించాలనే ఆలోచనలో ఉన్నారట. ఆ చిత్రంలో ప్రభాస్,సూర్య కలిసి నటించబోతున్నారని బాలీవుడ్ సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ ప్రాజెక్ట్ హై వోల్టేజ్ మాస్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఉండబోతోందని టాక్. ఇద్దరు స్టార్ హీరోలు కావడంతో వారి పాత్రలకు సమాన ప్రాధాన్యం ఉండేలా పవర్‌ఫుల్ క్యారెక్టర్స్‌ను రూపొందిస్తున్నారని సమాచారం. కథ కూడా పాన్ ఇండియా రేంజ్‌లో ఉండి, దేశ విదేశాల్లోని పలు ఇంటర్నేషనల్ లొకేషన్స్‌లో షూటింగ్ ప్లాన్ చేస్తున్నారట.ప్రభాస్‌కు ఉన్న పాన్ ఇండియా మార్కెట్, సూర్యకు ఉన్న నటనా ప్రతిభ ఈ రెండు కలిస్తే బాక్సాఫీస్ వద్ద భారీ సంచలనం ఖాయం అని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. ముఖ్యంగా యాక్షన్ సీక్వెన్స్‌లు, ఎమోషనల్ డ్రామా మధ్య మంచి బ్యాలెన్స్ ఉండేలా స్క్రిప్ట్ సిద్ధం చేస్తున్నారట. అయితే ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. అయినప్పటికీ ఈ వార్తలు సోషల్ మీడియా, సినీ వర్గాల్లో వైరల్ అవుతూ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతున్నాయి. ప్రభాస్, సూర్య కాంబినేషన్ నిజమైతే ఇది ఇండియన్ సినిమా చరిత్రలోనే ఒక క్రేజీ ప్రాజెక్ట్‌గా నిలుస్తుందని ఫ్యాన్స్ ఇప్పటికే అంచనాలు పెంచుకుంటున్నారు. ఇక అధికారిక ప్రకటన ఎప్పుడు వస్తుందో చూడాలి.

## భక్తి, యాక్షన్ కలబోతగా అల్లరి నరేష్ 'కనకదుర్గ'.. గ్రాండ్‌గా లాంచ్ అయిన మూవీ!




**టాకీస్:** అల్లరి నరేష్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'కనకదుర్గ' శనివారం హైదరాబాద్‌లో పూజా కార్యక్రమాలతో వైభవంగా ప్రారంభమైంది. అప్లాజ్ ఎంటర్‌టైన్‌మెంట్ మరియు టెంపుల్ టౌన్ పిక్చర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి ప్రదీప్ మద్దాలి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ ప్రారంభోత్సవ వేడుకకు టాలీవుడ్ నుంచి ప్రముఖులు విచ్చేశారు. మెగాస్టార్ చిరంజీవి భార్య సురేఖ కొణిదెల కెమెరా స్విచ్ ఆన్ చేయగా, ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ చిత్ర యూనిట్‌కు క్లాప్ కొట్టారు. దిల్ రాజు కుటుంబ సభ్యులు తేజస్విని, హన్షిత రెడ్డితో పాటు నిర్మాత స్వప్న దత్ కూడా ఈ వేడుకలో సందడి చేశారు.


ఈ సినిమాతో అల్లరి నరేష్ తన కెరీర్‌లో సరికొత్త ప్రయోగానికి సిద్ధమయ్యినట్లు తెలుస్తుంది. ఒకప్పుడు కామెడీ చిత్రాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన నరేష్, 'నాంది', 'ఉగ్రం' వంటి చిత్రాలతో తనలోని నటుడిని మరో కోణంలో ఆవిష్కరించారు. ఇప్పుడు 'కనకదుర్గ'తో ఒక హై-ఇంటెన్సిటీ డివోషనల్ యాక్షన్ డ్రామాను మన ముందుకు తీసుకురాబోతున్నట్లు సమాచారం. జీవితంలో తీవ్రమైన ఒడిదొడుకులు ఎదుర్కొన్న ఒక వ్యక్తి, దైవ శక్తిని కలిసినప్పుడు అతని జీవితం ఎలాంటి మలుపు తిరిగింది అనే ఆసక్తికరమైన అంశంతో ఈ కథ సాగుతుంది. బి.వి.ఎస్. రవి ఈ చిత్రానికి కథను అందించడంతో పాటు నిర్మాతగా కూడా వ్యవహరిస్తున్నారు. కాజల్ చౌదరి కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో సుబ్బరాజు ఒక కీలక పాత్రలో కనిపించబోతున్నారు. తెలుగు సంస్కృతి, ఆధ్యాత్మికత మేళవింపుతో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్ నరేష్ కెరీర్‌లో మరో మైలురాయిగా నిలుస్తుందని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేస్తోంది.

## అవును పెళ్లయ్యింది....

# నలుగురు పిల్లలు

### విమర్శకులకు నటి త్రిష ఘాటు రిప్లై

**టాకీస్:** కొన్ని రోజులుగా నటి త్రిష పేరు సోషల్ మీడియాలో వైరలవుతోన్న విషయం తెలిసిందే. నటుడు, టీవీకే అధినేత విజయ్‌తో ఆమె రిలేషన్‌లో ఉన్నట్లు వార్తలు వచ్చాయి. తాజాగా త్రిష సినిమాలు మానేస్తున్నారని నటుడు చిత్రా లక్ష్మణన్ ఓ యూట్యూబ్ ఇంటర్వ్యూలో చెప్పడం తీవ్ర చర్చకు దారితీసింది. దీనిపై ఆమె తనదైన స్టైల్‌లో కౌంటర్ ఇచ్చారు. ఇన్‌స్టా స్టోరీలో ఈ వ్యాఖ్యలపై పరోక్షంగా స్పందించారు. అవును సినిమాలు మానేశాను. ఒక పెద్ద వ్యాపారవేత్తను పెళ్లి చేసుకొని నలుగురు పిల్లల్ని కన్నాను. మీ ఊహాగానాలకు ఇది సరిపోతుందా?. ఈరోజు మీరు వార్తలు రాసుకోవడానికి ఇది చాలా.. మరేదైనా జోడించమంటారా' అంటూ వ్యంగ్యంగా రాసుకొచ్చారు.. దీంతో ఆమె సినిమాలు మానేయనున్నారంటూ వస్తోన్న వార్తలకు చెక్ పడినట్లైంది. అసలేం జరిగిందంటే.. యూట్యూబ్ వేదికగా ఓ నెటిజన్ అడిగిన ప్రశ్నకు చిత్రా లక్ష్మణన్ బదులిచ్చారు. ఇకపై సినిమాల్లో కొనసాగాలని త్రిష అనుకోవడం లేదని.. అవకాశాలనూ అందిపుచ్చుకోవడం లేదన్నారు. దీంతో ఎన్నో ఊహాగానాలు మొదలయ్యాయి. ఆమె పాలిటిక్స్‌పై ఫోకస్ పెట్టనున్నారని వార్తలు వచ్చాయి. తాజా పోస్ట్‌తో వీటికి తనదైన స్టైల్‌లో త్రిష బదులిచ్చారు. ప్రస్తుతం ఆమె సూర్య 'కరుప్పు'(తెలుగులో 'వీరభద్రుడు'), 'విశ్వంభర'లో నటిస్తున్నారు.



Printed published and own by him Dr. kongarapu Ganapathi, Phone number: 9494451230, D.No 1/164 Balanki street, paalakonda-532440.
Officeaddress D-NO: 8-33-13, Near Kalabarathi opp com office, pithapuram colony, Maddilapalem visakhapatnam-530003. RNI:APTEL 2013/54721.
Editor in Chief: Danuri Srinivas - 9441500341